# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - బుధవారం 11 ఫిబ్రవరి 2026 | సంపుటి: 10 | సంచిక: 38 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## కొడంగల్‌లో ఓటేయనున్న సీఎం రేవంత్ రెడ్డి

సీఎం బుధవారం తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పర్యటించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా రేవంత్ కొడంగల్‌లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.



2

## కోర్టుల్లో రాజకీయ కొట్లాటలొద్దు

సీజేఐ హెచ్చరిక



2

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతూనే ఉంది

## బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు



ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నం

మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం..

80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకుంటం

**ఖమ్మం, ఫిబ్రవరి 10 (మనం బ్యూరో):** రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం బీఆర్ఎస్ ఆదేశాల మేరకు ఎక్కడెక్కడ ఎక్విప్మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం**

'ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది' అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం పైగా సీట్లు మాకే..**

బుధవారం జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. 'గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా

...మిగతా 2లో

## బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య

మక్తల్ ఆరో వార్డు ఎన్నిక రద్దు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం బ్యూరో):** రాష్ట్రంలో మున్సిపలిటీ, కార్పొరేషన్లకు బుధవారం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో బీజేపీ అభ్యర్థి ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది. పట్టణంలోని 6వ వార్డు పరిధి చందాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ అభ్యర్థిగా

...మిగతా 2లో



3

## డీజీపీ కార్యాలయ ముట్టడికి యత్నం

ఆందోళన కారులకు పోలీసులకు వాగ్వాదం

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

## ఓటర్ల ప్రసన్నం కోసం ఆఖరి నిమిషం వరకూ అభ్యర్థుల పాట్లు

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్‌లోనూ ఇదే సీన్
- పోల్ చిట్టీలతో పాటు మద్యం, మాంసం టోకెన్లు
- వలస ఓటర్లపై ప్రత్యేక దృష్టి.. వారికి మరిన్ని ప్రత్యేక సదుపాయాలు
- పార్టీ అభ్యర్థులకు దీటుగానే సమర్పించుకున్న రెబెల్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం బ్యూరో):** రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. మొత్తం 2 వేల 996 వార్డులకు గాను 8 వేల 203 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొత్తం 12, 883 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఐదు గంటల వరకు పోలింగ్ బూత్‌లో ఉన్న ఓటర్లకు కూడా ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల

...మిగతా 2లో

## పకడ్బందీ బందోబస్తు



- నిర్భయంగా ఓటెయ్యండి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా
- పోలింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్‌కాస్టింగ్
- సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల్లో తనిఖీలు

2

అవిశ్వాసంపై చర్చ పూర్తయ్యేదాకా

# సభకు రాను

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం



**ఢిల్లీ, ఫిబ్రవరి 10:** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. తనపై విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యే వరకు సభకు దూరంగా ఉండాలని నిశ్చయించుకున్నారు. స్పీకర్ ను పదవి నుంచి తొలగించేలా తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్ సభ సెక్రటరీ జనరల్ కు కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీంతోపాటు ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీపైనా చర్యలు చేపట్టలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని తెరపైకి తెచ్చాయి.

## ఆలోచించి.. ఓటెయ్యండి

ప్రజలకు ఏం చేస్తారో...
ఎవ్వరూ చెప్పట్లేదు
సమస్యలు గాలికి వదిలేశారు

3



9

## అద్నాన్ సమీతో భోంచేయడం దేశ వ్యతిరేక చర్యే

ఆర్ఎస్ఎస్ చీఫ్ భాగవత్‌పై కాంగ్రెస్ ఆగ్రహం

## 12న దేశవ్యాప్త సమ్మె

దేశవ్యాప్త సమ్మె నిర్వహించి తీరుతామని 10 కేంద్ర కార్మిక సంఘాలు సోమవారం ఉమ్మడి ప్రకటన వెలువరించాయి.

9

# ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ

సాంకేతిక నిపుణులతో డేటా రికవరీకి యత్నాలు

ఫోన్ ట్యాపింగ్ కేసులో నివేదికలు ఇచ్చేసినం

ఫోరెన్సిక్ ల్యాబ్ సర్వర్లకు బ్యాకప్ లేదు

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 10(మనం,ప్రత్యేక ప్రతినిధి):** రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో సంభవించిన అగ్నిప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ సాగుతోందని డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. ఈ ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం, కేసుల విచారణ ఏ దశలో ఉందనే విషయాలపై డీజీపీ స్పష్టతనిచ్చారు. ఇటీవల ఎఫ్ఎస్ఎల్ జరిగిన ప్రమాదంలో సర్వర్ రూమ్‌లు పూర్తిగా కాలిపోయాయని, ఆయా సర్వర్లకు ఎటువంటి బ్యాకప్ వ్యవస్థ అందుబాటులో లేదన్నారు. డేటా బ్యాకప్ లేకపోవడం వల్ల కొంత సమాచారం కోల్పోయే

...మిగతా 2లో

## హెచ్-1బీ వీసా రద్దుకు బిల్లు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 10:** అమెరికాలో నివసిస్తూ ఉద్యోగాలు చేస్తున్న వేలాది మంది భారతీయ ఐటీ నిపుణులకు షాకిచ్చేలా అక్కడి చట్టసభలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ ఫ్లోరిడాకు చెందిన రిపబ్లికన్ ప్రతినిధి గ్రెగ్ స్టూబ్ ప్రతినిధుల సభలో బిల్లును ప్రవేశపెట్టారు. 'ఎండింగ్ ఎక్స్‌ప్లాయిటేటివ్ ఇంపోర్టెడ్ లేబర్ ఎగ్జెంప్షన్స్ యాక్ట్' పేరుతో ఈ బిల్లును ప్రతిపాదించారు. అమెరికా

...మిగతా 2లో




# పకడ్బందీ... బందోబస్తు

- డీజీపీ బి. శివధర్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 10, (మనం ప్రత్యేక ప్రతినిధి): రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరగనున్న పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి వెల్లడించారు. డీజీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర డీజీపీ మున్సిపల్ ఎన్నికల బందోబస్తు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,203 పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ భద్రత కల్పించామని, ఇందులో 1,302 కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా, 1,926 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించాన్నారు. ఆయా కేంద్రాలలో అదనపు బలగాలను మోహరించినట్లు తెలిపారు. పారదర్శకత కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ 100 శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్రం వెలుపల కూడా నిఘా కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.

**సమన్వయం:**

ఎన్నికలలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం సుమారు 3 వేల మంది అదనపు బలగాలను రంగంలోకి దించామని, ఇందులో టీజీఎస్పీతో పాటు అటవీ, ఎక్సైజ్, సీఐడీ, లీగల్ మెట్రాలజీ విభాగాల సిబ్బంది కూడా ఉన్నారని వివరించారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచే ప్రచార పర్వం ముగియడంతో సైలెంట్ పీరియడ్ అమల్లోకి వచ్చిందని, ప్రస్తుతం విజిబుల్ పోలీసింగ్‌ను పెంచి గస్తీని ముమ్మరం చేసినట్లు డిజిపి తెలిపారు.

**రూ. 3కోట్ల విలువైన:**

మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన గత నెల 27 నుంచి ఇప్పటి వరకు పోలీసులు రికార్డు స్థాయిలో తనిఖీలు చేపట్టి మొత్తం రూ. 3.09 కోట్ల విలువైన నగదు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు డిజిపి వెల్లడించారు. ఇందులో రూ. 1.29 కోట్ల నగదు, రూ. 1.21 కోట్ల విలువైన మద్యం, రూ. 15.7 లక్షల విలువైన మాదకద్రవ్యాలు, రూ. 28.69 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు ఉన్నాయని తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్ పోస్టులను, జిల్లాల సరిహద్దుల్లో 55 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతున్నామన్నారు.

**పోలీసులకు శిక్షణ:**

ఎన్నికల నిర్వహణపై క్షేత్రస్థాయి అధికారులకు ఇప్పటికే పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామని డీజీపీ తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లో ప్రత్యేక తనిఖీలు సాగుతున్నాయని, ఇందుకోసం 181 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 167 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

ఎన్నికలలో ముందస్తు జాగ్రత్తలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,183 లైసెన్స్డ్ ఆయుధాలను డిపాజిట్ చేయించామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న 4,318 మందిని బైండోవర్ చేసినట్లు డిజిపి వివరించారు. వివిధ కేసుల్లో పెండింగ్‌లో ఉన్న 398 నాన్ బెయిలబుల్ వారెంట్లను అమలు చేశామని, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటివరకు 142 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సంఘం కల్పించింది. ఒకవేళ ఏదైనా కారణం చేత బుధవారం పోలింగ్ జరగని పక్షంలో అక్కడ తిరిగి గురువారం రీపోలింగ్ 13న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఇదిలా ఉండగా, ప్రచార పర్వం ముగిసిన వెంటనే అభ్యర్థులు ఓటర్లకు తాయిలాల పంపిణీపై దృష్టి సారించారు. ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో ఒకరికి మించి మరొకరు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా పాట్లు పడ్డారు. సోమ, మంగళవారాలు రెండు రోజులూ మనీ, మద్యం, మాంసంతో పాటు కొన్ని చోట్ల వెండి వంటి ఖరీదైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ వస్తువుల పంపిణీ కోసం రహస్య ప్రదేశాలను రహస్యంగా ఏర్పాటు చేసుకున్నారు. అభ్యర్థులు తమ అనుచరులతో ఓటర్ స్లిప్పులతో పాటు మద్యం, మాంసం టోకెన్లను సైతం పంపిణీ చేయించారు. ప్రతీ ఇంటికీ కిలో చికెన్, ఫుల్ బాటిల్ మద్యం సరఫరా చేశారు. మహిళలను ఆకట్టుకోవడం కోసం రూ.500 నుంచి 3000 వరకు ఖరీదైన చీరలను సైతం పంపిణీ చేయడం విశేషం. ఇక వలస ఓటర్లపై అభ్యర్థులు ప్రత్యేక దృష్టి సారించారు. ఉద్యోగాలు, ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో స్థిరపడ్డ ఓటర్లకు ప్రయాణ ఖర్చులకు దూరాన్ని బట్టి డబ్బును రెండు రోజుల ముందే ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా ట్రాన్స్‌ఫర్ చేశారు. ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారిన రెబెల్స్ కూడా ఎన్నికలలో తమ సత్తా చాటేందుకు సర్వ శక్తులు ఒడ్డారు. ఐదారుగురు రెబెల్స్ అభ్యర్థులు బరిలో ఉన్న చోట తమ ఆర్థిక స్తోమత మేరకు ఓటర్లకు యథాశక్తి డబ్బులు, వస్తు రూపేణా సమర్పించుకున్నారు. ఇక తమను గెలిపిస్తే ఇది చేస్తాం.. అది చేస్తాం అంటూ ఇచ్చిన హామీలు కోకొల్లలు.

## కార్పొరేట్ ఉద్యోగాలు వదిలేసి ఆటో డ్రైవర్‌గా

బెంగళూరు, ఫిబ్రవరి 9: బెంగళూరుకు చెందిన రాకేశ్ విపరీతమైన ఒత్తిడితో జాబ్ మానేసి.. వేరే ఉద్యోగంలో చేరినప్పటికీ అక్కడా కార్పొరేట్ ఒత్తిడులు, అవే పరిస్థితులు ఎదురయ్యాయి. దీంతో కార్పొరేట్ ప్రపంచానికి దూరమైన రాకేశ్.. అనంతరం స్వల్పకాలం పాటు పలు ఇతర ఉద్యోగాలు చేశాడు. దానితో శాలరీ సరిపోక తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాడు. చివరికి ఒక ఆటో రిక్షా కొనుగోలు చేసి డ్రైవర్ గా మారాడు. ఈ పనిలో ఆశించిన స్థాయిలో సంపాదన లేకపోయినా.. మనశ్శాంతితో బతుకుతున్నట్లు రాకేశ్ చెబుతున్నాడు.

# ‘ఎస్’ఐ అడ్డంగా దొరికాడు

- కేసులో సహకరిస్తానని రూ. 50వేల డిమాండ్
- లంచం మొత్తంలో వాటాలపై ఏసీబీ దర్యాప్తు




హైదరాబాద్,ఫిబ్రవరి 10(మనం,ప్రత్యేక ప్రతినిధి): సైబరాబాద్‌లోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అవినీతికి పాల్పడుతూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. మాదాపూర్ పీఎస్‌లో (2014)బ్యాచ్ ఎస్ఐ వినయ్ రూ. 50వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే. మాదాపూర్ ఎస్ఐ వినయ్ ఓ కేసు విషయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన వ్యక్తికి సహకారం అందిస్తానని, అయితే తనకు, తనపై అధికారులకు రూ.1లక్ష వరకు లంచం ఇవ్వాలని తేల్చిచెప్పాడు. దీంతో సదరు ఫిర్యాదు దారుడు అంత పెద్దమొత్తం ఇవ్వలేనని తేల్చిచెప్పడంతో ఎస్ఐ వినయ్ రూ.50 వేలు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాడు. ఈ క్రమంలో ఫిర్యాదుదారుడిని తాను అడిగిన లంచం మొత్తాలు త్వరగా ఇవ్వాలని, లేకుండా కేసును తారుమారు చేస్తానని హెచ్చరించాడు.

**లంచం కోసం వేధింపులు:**

మాదాపూర్ ఎస్ఐ వినయ్ లంచం మొత్తాల కోసం ఫిర్యాదు దారుడిని దారుణంగా వేధింపులకు గురిచేసినట్లు తేలింది. ఎస్ఐ వినయ్ వేధింపులు తాళలేక బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. తనకు న్యాయం చేయాల్సిన ఎస్ఐ అన్యాయంగా లంచం డిమాండ్ చేశాడని ఫిర్యాదు దారుడు ఏసీబీ అధికారుల వద్ద వాపోయాడు. ఈ నేపథ్యంలో ఎస్ఐ వినయ్ రూ. 50వేల లంచం తీసుకుంటుడగా ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. కాగా గతంలో ఎస్ఐ వినయ్ కేపీహెచ్‌బీలో పనిచేసిన కాలంలోనూ భారీ ఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఏసీబీ విచారణలో తేలడంతో అతని స్థిరచరాస్థులపై దర్యాప్తు సాగిస్తున్నారు. తాజాగా రూ.50వేలతో పెట్టుబడిన ఎస్ఐ వినయ్ లంచం మొత్తాలలో ఎవరి వాట ఎంత అన్న కోణంలోనూ విచారణ సాగుతోంది. ఎస్ఐ వసూళ్లకు సంబంధించి ఉన్నతాధికారుల లింక్ కూడా ఉన్నట్టు ఏసీబీ అధికారులు అనుమానించడతో పాటు విచారణ సాగిస్తున్నారు.

## ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం ఉందన్నారు. అయితే పూణేకు చెందిన సాంకేతిక నిపుణుల బృందంతో డేటా రికవరీకి చేసేందుకు యత్నిస్తున్నామన్నారు. సదరు సాంకేతిక నిపుణులు కాలిపోయిన సర్వర్ల నుండి డేటాను తిరిగి వెలికితీసేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అలాగే ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కొన్ని కీలక కేసుల ఆధారాలు మాయమయ్యాయనే ప్రచారం తగదన్నారు. ముఖ్యంగా 2015 నాటి ఏసీబీ కేసుల (ఓటుకు నోటు వంటివి) గురించి ప్రస్తావిస్తూ, ఆ కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను 2021లోనే కోర్టుకు సమర్పించామని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన నివేదికలను ఉన్నతాధికారులకు అందజేశామని తెలిపారు.

# కొడంగల్‌లో ఓటేయనున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (మనం బ్యూరో): సీఎం రేవంత్ రెడ్డి బుధవారం తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పర్యటించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్‌లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం కొడంగల్ పట్టణానికి చేరుకోనున్న సీఎం ఉదయం 11-30 గంటలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓటు వినియోగించుకోనుని తిరిగి మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు కొడంగల్‌లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. తన నియోజకవర్గ ప్రజలతో కలిసి ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడమే కాకుండా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

**కీసరగుట్ట శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం**

కీసరగుట్టలో జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందింది. ఈమేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆ శాఖ కమిషనర్ హరీష్, ఈవో సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్ ఆలయ అర్చకులు మహా శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించారు.

# టెట్ ఫలితాలు వచ్చేసినై

హైదరాబాద్, ఫిబ్రవరి 10: తెలంగాణ టెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జనవరి 3 నుంచి 20 వరకు ఈ పరీక్షలు జరగ్గా.. ఇటీవల ప్రాథమిక ‘కీ’ విడుదల చేశారు.
ఫిబ్రవరి 1 వరకు అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరించిన పాఠశాల విద్యాశాఖ అధికారులు తాజాగా ఫలితాలను ప్రకటించారు. టెట్ పేపర్ 1, పేపర్ 2కు కలిపి దాదాపు 2.37లక్షలకు పైగా దరఖాస్తులు రాగా.. వీటిలో 71,670మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఉన్న విషయం తెలిసిందే.
అభ్యర్థులు తమ జర్నల్ నంబర్/హాల్టికెట్ నంబర్, పేపర్ని సెలక్ట్ చేసుకొని, పుట్టిన తేదీని ఎంటర్ చేసి రిజలట్స్ పొందొచ్చు.

## కోర్టులో రాజకీయ కొట్లాటలొద్దు

- సీజేఐ హెచ్చరిక

ఢిల్లీ, ఫిబ్రవరి 10: న్యాయవ్యవస్థను ఉపయోగించుకొని పార్టీలు రాజకీయ విభేదాలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించవద్దని సుప్రీంకోర్టు హెచ్చరించింది. అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ ‘గన్ వీడియో’ పోస్టుపై అత్యున్నత న్యాయస్థానంలో విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కమ్యూనిస్ట్ పార్టీలు కోర్టులో రాజకీయ పోరాటాలు చేయొద్దని పేర్కొన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ కొంత భాగం పోరాటాలు కోర్టుల్లోనే జరుగుతున్నాయని సీజేఐ అన్నారు.

## బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేస్తున్న మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో అక్కడ ఆరో వార్డు ఎన్నిక రద్దు చేసినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. బీజేపీ అభ్యర్థి మహాదేవప్ప మృతి నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మరోవైపు, మహాదేవప్ప గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ఇతర పార్టీ నాయకులు బెదిరింపులకు గురి చేయడంతో భయభ్రాంతులకు గురై ఉరి వేసుకుని మృతి చెందినట్లు స్థానికంగా ప్రచారం జరిగింది. కాగా, మహాదేవప్ప ఆత్మహత్య రాజకీయ రంగు పులుముకుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులు, వేధింపులే మహదేవప్ప ఆత్మహత్యకు కారణమనీ, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతూనే ఉంది

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుంది‘ అని అన్నారు.

**అభివృద్ధికి పెద్ద పీట..**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. ‘కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు.

నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు.

గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.

’వరి వేస్తే ఉరి’ అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం.

దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం‘ అని వివరించారు.

మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, లింగాల రవి కుమార్ పాల్గొన్నారు.

# హెచ్-1బీ వీసా రద్దుకు బిల్లు!




(మొదటి పేజీ తరువాయి)

ఇమ్మిగ్రేషన్ చట్టాలను సవరించి హెచ్-1బీ వీసా విధానానికి పూర్తిగా స్వస్తి పలకడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం. అమెరికా పౌరుల సంక్షేమం కంటే విదేశీ కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వడం అమెరికా జాతి ప్రయోజనాలకు విరుద్ధమని గ్రెగ్ వాదిస్తున్నారు. కార్పొరేట్ సంస్థలు తక్కువ వేతనాలకే విదేశీయులను తెచ్చుకుంటూ అమెరికా యువతకు దక్కాల్సిన ఉద్యోగాలను హరిస్తున్నాయని, అమెరికా పిల్లల కోసం ‘అమెరికన్ డ్రీమ్’ను కాపాడాలంటే ఈ దోపిడీని అరికట్టాలని చెబుతున్నారు. అందుకే ఈ బిల్లును ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ ఈ బిల్లు చట్టంగా మారితే అమెరికాలో స్థిరపడాలనుకునే లక్షలాది మంది భారత టెకీల ఆశలపై నీళ్లు చల్లినట్లే. హెచ్-1బీ వీసా పొందుతున్న వారిలో 80 శాతానికి పైగా భారతీయులు, చైనీయులే ఉంటున్నారు. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం కొత్త హెచ్-1బీ వీసా నిబంధనలను కఠినతరం చేసింది. కొత్త వీసాలపై 1,00,000 డాలర్ల భారీ రుసుమును విధించి షాక్ ఇచ్చింది. పైగా లాటరీ విధానానికి బదులు ఎక్కువ జీతం ఇచ్చే ఉద్యోగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. తక్కువ జీతం లేదా ఎంట్రీ లెవల్ ఉద్యోగులకు వీసా ఎంపిక ప్రక్రియలో తక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఫిబ్రవరి 27 నుంచి ఈ విధానం అమల్లోకి రానుంది. ట్రంప్ ప్రభుత్వ కఠిన విధానాలకు తోడు ఈ కొత్త బిల్లు అమెరికా వెళ్లాలనుకునే భారతీయుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# పని జరిగింది.. ఫలితం మాత్రం దక్కలేదు

## అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందం వల్ల బంగ్లాదేశ్‌కు 1 శాతం మాత్రమే సుంకాలు తగ్గినయ్



ఢాకా, ఫిబ్రవరి 10: ఎన్నో రోజులుగా చర్చల్లో నలుగుతున్న అమెరికా-బంగ్లాదేశ్ మధ్య ట్రేడ్ అగ్రిమెంట్ పై ఎట్టకేలకు సోమవారంసంతకాలు జరిగాయి. అయితే, దీని వల్ల బంగ్లాదేశ్‌కు ఫలితం మాత్రం 1 శాతమేనని వార్తలు వెలువడుతున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం బంగ్లాదేశ్‌పై అమెరికా విధించిన టారిఫ్ లు 20 శాతం నుంచి 19 శాతానికి తగ్గనున్నాయి. ఈ విషయాన్ని శ్వేతసౌధం ఓ ప్రకటనలో ధ్రువీకరించింది. ఈ ఒప్పందం ప్రకారం బంగ్లాదేశ్ టెక్స్‌టైల్స్, అప్పెరల్స్ సరకులపై మినహాయింపులు పొందేందుకు వాషింగ్టన్ ప్రయత్నిస్తుంది. అయితే అమెరికాలో తయారైన కాటన్ ఉపయోగించేందుకు బంగ్లాదేశ్ అంగీకరించినట్లు ఆ దేశ సలహాదారు మహమ్మద్ యూనస్ స్వయంగా సోషల్ మీడియాలో వెల్లడించారు. గతంలో బంగ్లాదేశ్పై ట్రంప్ 37శాతం టారిఫ్లు విధించగా.. ఆ తర్వాత దానిని 20 శాతానికి తగ్గించారు. అయితే, తాజా ఒప్పందం ప్రకారం మరొక శాతం తగ్గించి 19 శాతం వద్ద స్థిరీకరించారు. భారత్-అమెరికా వాణిజ్యఒప్పందం 18 శాతం టారిఫ్ల వద్ద కుదరడంతో.. వస్త్ర పరిశ్రమ ఆధారిత ఆర్థికవ్యవస్థ అయిన బంగ్లాదేశ్లో కంగారు మొదలైంది. దీంతో దేశంలో ఎన్నికల వేళ భారత్ కంటే తక్కువ టారిఫ్లతో ఒప్పందం కుదుర్చుకొనేందుకు యత్నించింది. ఈ క్రమంలో అమెరికా పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులు, రసాయనాలు, మెడికల్ పరికరాలు, ఆటోపార్టులు, ఇంధన ఉత్పత్తులకు బంగ్లాదేశ్ మార్కెట్ నుతెరిచేందుకు అంగీకరించింది.



## డీకేకు సీఎం పదవి ఇవ్వాల్సిందే!

### కాంగ్రెస్ హైకమాండ్‌కు 80 మంది కర్ణాటక ఎమ్మెల్యేల అభ్యర్థన

బెంగళూరు, ఫిబ్రవరి 10: కర్ణాటకలో సీఎం పోస్టుపై ‘ఇష్యూ’ కొనసాగుతూనే ఉంది. ఇప్పుడేమో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను సీఎం చేయమని 80 మంది ఎమ్మెల్యేలు హైకమాండ్ ను అభ్యర్థించారు. తాజాగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ వెల్లడించడం చర్చనీయాంశంగా మారింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం..‘సీఎం పదవి విషయంలో డీకేకు ఒక ఛాన్స్ ఇవ్వాలని 80-90 మంది ఎమ్మెల్యేలు హైకమాండ్ను అభ్యర్థించారు. ఇప్పుడు ఈ నిర్ణయం అధిష్ఠానం చేతుల్లోనే ఉంది. మాది క్రమశిక్షణ కలిగిన పార్టీ. దానికి తగ్గట్టే మేం ప్రవర్తించాలి. ఆయన (యతీంద్ర సిద్ధరామయ్య) తండ్రికి అనుకూలంగా పదేపదే మాట్లాడటం ఇబ్బందిగా ఉంది. కానీ రాజకీయాల విషయానికి వస్తే.. క్రమశిక్షణే ముఖ్యం. తమ వ్యాఖ్యలతో ఇతరులను రెచ్చగొట్టాలని చూడటం సరికాదు. డీకేకు ఒక అవకాశం ఇవ్వాలని మా అందరి కోరిక. కానీ దానిగురించి బహిరంగంగా ప్రకటనలు చేసి, గందరగోళం సృష్టించకూడదు’’ అని ఇక్బాల్ మీడియాతో అన్నారు.

మరోవైపు, డీకే ఢిల్లీకి వెళ్తున్నారు. ‘కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశం కానున్నాను. అయితే ఎవరిని కలుస్తాననే విషయం మాత్రం చెప్పలేను. మీరెందుకు అంత ఆసక్తి చూపిస్తున్నారు. నేను డిప్యూటీ సీఎం పదవితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగానూ ఉన్నాను. దాంతో ఈ సమావేశాలు సర్వసాధారణమే. అలాగే కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తో భేటీ కానున్నాను’’ అని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు డీకే బదులిచ్చారు. ఎమ్మెల్యే ఇక్బాల్ వ్యాఖ్యల వేళ.. ఈ పర్యటన జరుగుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

**బంగ్లాదేశ్‌లో ఎన్నికలకు ముందు..**

# మరో హిందూ వ్యాపారి హత్య

## మైనారిటీలపై పెరుగుతోన్న హింసాత్మక దాడులు



ఢాకా, ఫిబ్రవరి 10: బంగ్లాదేశ్ లో మైనార్టీ వర్గంపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఫిబ్రవరి 12న ఆ దేశంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మరో హిందువు హత్యకు గురవడం చర్చనీయాంశంగా మారింది. మిమెన్సింగ్ జిల్లాలో సోమవారం సుసేన్ చంద్రశేఖర్ (62) అనే హిందూ వ్యాపారిని గుర్తు తెలియని దుండగులు తన దుకాణంలోనే కత్తితో పొడిచి హత్య చేసినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. వివరాలిలా ఉన్నాయి.. సోమవారం రాత్రి చంద్రశేఖర్ తన బియ్యం దుకాణంలో ఉండగా లోపలికి చొరబడిన దుండగులు ఆయనపై కత్తితో దాడి చేశారు. దీంతో ఆయన అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం నిందితులు తాపీగా దుకాణం షట్టర్ను మూసేసి పరారయ్యారు. అనంతరం దుకాణానికి వచ్చిన చంద్రశేఖర్ కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరో రెండు రోజుల్లో బంగ్లాదేశ్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో హిందూ వ్యాపారి హత్యకు గురవడం గమనార్హం. ఆ దేశంలో హిందువుల భద్రత పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఎన్నికల వేళ...భారీగా నగదు పట్టివేత

## హవాలా సొమ్ము కోణంలో విచారణ



హైదరాబాద్,ఫిబ్రవరి 10(మనం,ప్రత్యేక ప్రతినిధి): హైదరాబాద్ నగరంలోని గోషామహల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు భారీ మొత్తంలో నగదు పట్టుకున్నారు. గోషామహల్ గ్యాన్‌బాగ్ కాలనీలోని గోకుల్ గోల్ ఎలక్ట్రిక్ ఐటమ్స్ షాప్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా నగదు సంచులతో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నగరం నుంచి ఆయా ప్రాంతాలకు నగదు తరలించే అవకాశాలున్నాయన్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా అనుమానస్పదంగా నగదు సంచులతో వెళుతున్న వారిని సోదాలు చేయగా భారీగా డబ్బు ఉన్నట్లు బయటపడింది.తనిఖీలో మూడు సంచులలో రూ.76,87,650 తరలిస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. నగదు తరలిస్తున్న అనుమానితులను జ్యోతిరామ్, గణపతి రామ్, మహేందర్లుగా పోలీసులు గుర్తించారు. ఈ ముగ్గురినీ గోషామహల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి నగదుపై విచారణ చేపట్టారు. విచారణ సమయంలో అనుమానితులు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పాటు నగదుకు సంబంధించిన ఎలాంటి ధ్రువీకరణ పత్రాలను చూపకపోవడంతో సీజ్ చేశారు. ఈ ఘటనపై గోషామహల్ ఇన్స్పెక్టర్ స్పందిస్తూ.. స్వాధీనం చేసుకున్న నగదును ఇన్‌కం ట్యాక్స్ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. నగదు తరలింపులపై దర్యాప్తు సాగుతోందని, వీరికి భారీ ఎత్తున నగదు ఎక్కడి నుంచి వచ్చిందన్న కోణంలో విచారణ చేపడుతున్నామన్నారు. అయితే హవాలా కోణంలోనూ దర్యాప్తు సాగుతోందని పోలీసులు స్పష్టం చేశారు.

# డీజీపీ కార్యాలయ ముట్టడికి యత్నం

## ఆందోళన కారులకు పోలీసులకు మధ్య వాగ్వాదం

హైదరాబాద్,ఫిబ్రవరి 10(మనం,ప్రత్యేక ప్రతినిధి): నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికలలో బరిలో నిలిచిన బీజేపీ అభ్యర్థి మృతికి కారకులను వెంటనే శిక్షించాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం డీజీపీ కార్యాలయం ముట్టడికి యత్నించారు. దీంతో డీజీపీ కార్యాలయం ఎదుట తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే..నారాయణపేట జిల్లా మక్తల్ 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతిపై ఆ పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. మహదేవప్పది ఆత్మహత్య కాదని, కాంగ్రెస్ నాయకులు చేసిన హత్యేనంటూ ఆరోపిస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించే యత్నం చేశారు. మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీజేపీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల బెదిరింపులు, వేధింపుల కారణంగానే తమ అభ్యర్థి మహదేవప్ప బలవన్మరణానికి పాల్పడ్డారని వారు ఆరోపించారు. మహదేవప్ప మృతికి కారకులైన వారిని తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



**వాగ్వాదం :**

బీజేపీ నాయకులు, కార్యకర్తలు డీజీపీ కార్యాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు, ఆందోళనకారుల మధ్య జరిగిన పెనుగులాటలో ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి ఒక్కసారిగా కిందపడిపోయారు. ఈ ఘటనతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఆందోళనకారులను నిలువరించేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. కాగా బీజేపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



# ఆలోచించి...ఓటెయ్యండి

## ప్రజలకు ఏం చేస్తారో...ఎవ్వరూ చెప్పలేదు

## సమస్యలు గాలికి వదిలేశారు

## తెలంగాణ జాగృతి చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి 10(మనం,ప్రత్యేక ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ఓటెయ్యాలని తెలంగాణ జాగృతి చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో మంగళవారం కవిత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిన్న మొన్నటి వరకు ప్రచారంలో బూతు పురాణానికి ఎండ్ కార్డ్ పడి చెవులకు ప్రశాంతంగా ఉందన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలు అసలు సమస్యలను గాలికి వదిలి.. ప్రజలకు ఏం చేస్తామో చెప్పకుండా పరస్పర ఆరోపణలు చేసుకున్నాయని కామెంట్ చేశారు. ఈ ప్రచార సరళి చూశాక మున్సిపల్ ఎన్నికలు కూడా సర్పంచ్ ఎన్నికల లాగే పార్టీ గుర్తు లేకుండా జరిగితే బాగుండు అని అనిపించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి చూస్తే చాలా బాధాకరంగా ఉందని, ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నా.. ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్నారన్నారు. బస్తీ దవాఖానాలపై రివ్యూ చేయలేదని, అన్నింటికన్నా మేజర్ ఇష్యూ డ్రైనేజీ నిర్వహణ సరిగ్గా లేదన్నారు. పట్టణాల్లో చెత్త కుప్పలుకుప్పలుగా పేరుకుపోయి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు.

**ఆలోచించి ఓటెయ్యండి :**

రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, కరీంనగర్‌లో ఓ రిటైర్డ్ ఉద్యోగి తన ఇంటి గేటుకు తనకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాలేదని ఫ్లెక్సీ వేసి నిరసన తెలిపారని కవిత గుర్తు చేశారు. ఇప్పటికైనా బుద్ధిజీవులు ఆలోచించి సరైన వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉంటే.. ఒకే ఒక్క మున్సిపాలిటీకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిధులు మంజూరయ్యాయన్నారు. అది కూడా సీఎంతో గుంటనక్కకు ఉన్న సంబంధంతో సిద్దిపేటకు మాత్రమే నిధులు మంజూరు కావడం విశేషం అంటూ సెటైర్లు వేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా.. హరీశ్ రావుకు పనులు అవుతున్నాయని కామెంట్ చేశారు.

**వాగ్దానాలు నెరవేర్చండి :**

ఫిబ్రవరి 26న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయని, ఈ బడ్జెట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే అవకాశం ఉన్న చివరి బడ్జెట్ అంటూ కవిత అన్నారు. పట్టణ ప్రాంత పేద ప్రజలకు 8 లక్షల ఇళ్లకు గాను రూ. 25 వేల కోట్లు కేటాయించాలని కోరారు. ఆటో డ్రైవర్లకు రూ. 12 వేల ఆర్థిక సాయం అంశాన్ని బడ్జెట్లో పెట్టాలన్నారు. కవులు, కళాకారులకు కేంద్రం ఇచ్చే సాయానికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లోనూ నిధులు కేటాయించాలని కవిత డిమాండ్ చేశారు.



# అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు ప్రశంస పత్రం

రంగారెడ్డి ఫిబ్రవరి 10 (మనం న్యూస్) సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అత్యుత్తమ పనితీరు కనిపించినందుకు గాను హైదరాబాద్ సిపి సజ్జనార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సిపి చేతుల మీదుగా అవార్డు ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, పని పట్ల మరింత బాధ్యత పెంచిందని అన్నారు.



ఎల్బీనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేసిన అనంతరం ఐటీ శాఖ మంత్రి దూదిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ క్యాంపెనింగ్ కమిటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దాము మహేందర్ యాదవ్. (రంగారెడ్డి మనం న్యూస్)




# పుర పోరులో గెలుపు ఎవరిదో...

- అధికార పీఠం దక్కేదెవరికో!

షాద్ నగర్, ఫిబ్రవరి 10(మనం న్యూస్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీపోరులో ఎవరు గెలుస్తారు అధికార పీఠం దక్కేది ఎవరికో... ఓటరు గెలుపు ఎవరి వైపు నిర్ణయిస్తాడో ఈరోజుతో తేలనుంది. ఎన్నికలు ప్రారంభమైనప్పటి నుంచి గత వారం రోజుల నుండి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, టిఆర్ఎస్ ,బిజెపి పార్టీలతో పాటుసీట్లు దక్కని ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా కొన్ని వార్డులలో గట్టి పోటీని ఇస్తున్నారు. ఈ ఉత్కంఠ పోరులో ప్రజలు గెలుపు గుర్రంపై ఎవరిని ఎక్కిస్తారు.అధికార పీఠం ఎవరికి దక్కుతుందని ఈనెల 13వ తారీఖున తేలనుంది. నామినేషన్ దాఖలైన నాటినుండి అభ్యర్థులు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అహర్నిశలు కృషి చేసిన ఫలితం ఈరోజుతో ముగియనుంది. పోలింగ్ ముగిసిన తర్వాత ఒకరోజు విరామంతో ఓట్ లెక్కింపు కార్యక్రమం కొనసాగడంతో మరో ఉత్కంఠ తెరపైకి రానుంది. 28 వార్డులలో గెలుపొందిన అభ్యర్థుల నుండి అధికార పీఠం ఏ పార్టీ కైవసం చేసుకుంటుందనిఅని ప్రజలలో ఉత్కంఠ నెలకొంది.



శ్రీ భవానీ రామలింగేశ్వర సహిత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి , అభయ అయ్యప్ప, వరసిద్ధి వినాయక స్వామి వార్ల దేవాలయ , ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆహ్వాన పత్రిక ను ను ఫేజ్ -1, సౌత్ పార్ట్, టీచర్స్ కాలనీ, బి.ఎన్. రెడ్డి నగర్ కాలనీ వాసులు అందజేశారు. (రంగారెడ్డి మనం న్యూస్)

# సృజనా సాధు విశిష్ట విజయాలు రాష్ట్రానికే గర్వకారణం

## ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



రంగారెడ్డి ఫిబ్రవరి 10 (మనం న్యూస్): నాగోలు డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటరమణ కాలనీ నందు నివాసం ఉండే నాగరాజ్ , గౌరి దంపతుల కుమార్తె సృజనా 2026 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మక ఎన్సిసి రిపబ్లిక్ డే క్యాంప్ ను విజయవంతంగా పూర్తి చేశారు.ఆమె ప్రస్తుతం కేఎల్ యూనివర్సిటీలో బీ.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతూ,వన్ తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి.నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించారు.ఈ క్యాంప్ సందర్భంగా ఆమెకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన డైరెక్టరేట్ జనరల్ కమండేషన్ అవార్డు లభించింది.ఈ అవార్డు ఏ.పీ., తెలంగాణ డైరెక్టరేట్ మొత్తంలో కేవలం ముగ్గురు సభ్యులకే అందించబడటం విశేషం. ఆమె సాధించిన అత్యున్నత గౌరవానికి నిదర్శనం.

అదనంగా ఆమెకు మాస్టర్ ఆఫ్ సెరిమనీస్ మెడల్ లభించగా, ఆమె ఆల్ ఇండియా మాస్టర్ ఆఫ్ సెరిమనీస్గా ఎంపికై,జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటారు.అలాగే రిపబ్లిక్ డే క్యాంప్లో భాగంగా ఆమె రాష్ట్రపతి భవన్ ను సందర్శించి,భారత రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి,ప్రధాన మంత్రి,రక్షణ మంత్రి,వాయుసేన అధిపతి,సేనాధిపతి,నౌకాదళ అధిపతి,అలాగే ఢిల్లీ ముఖ్యమంత్రిలను కలుసుకోవడం ఆమెకు గర్వకారణంగా నిలిచింది.క్యాంప్ ముగింపు సందర్భంగా ఆమెకు లభించిన అవార్డులను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ స్వయంగా ప్రదానం చేశారు.దానిలో బాగంగా వారు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.సుధీర్ రెడ్డి వారిని శాలువతో సన్మానించారు.అనంతరం సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ సృజనా సాధు సాధించిన ఈ విశిష్ట విజయాలు కుటుంబ సభ్యులకు,విద్యాసంస్థకు మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచాయి.రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భారస పార్టీ సీనియర్ నాయకులు చెరుకు ప్రశాంత్ గౌడ్,సతీశ్ యాదవ్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన జిల్లెలగూడ రెడ్డి సంఘం నూతన కమిటీ



రంగారెడ్డి ఫిబ్రవరి 10 (మనం న్యూస్): ఇటీవల నూతనంగా ఏర్పడ్డ జిల్లెలగూడ రెడ్డి సంఘం కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని శ్రీనగర్ కాలనీలోనీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కొత్త జనార్దన్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు మరింత చేరువగా తమ సేవలు ప్రజలకు అందించేందుకు రెడ్డి సంఘ భవనం ఏర్పాటు అవసరమని తమకు స్థలం కేటాయించాలని వారు కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తక్షణమే తహసీల్దార్ కి చరవాణి సంప్రదించి పలు ప్రదేశాలను పరిశీలించి తమకు దృష్టికి తీసుకురావాలని ఆదేశించింది. అనంతరం రెడ్డి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, నూతన కమిటీ అధ్యక్షులు కొత్త జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొక్క రాజేందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి,ప్రధానకార్యదర్శి పోరెడ్డి జంగారెడ్డి, ట్రెజరీ సురసాని సుధాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శి రామోల శేఖర్ రెడ్డి,మల్లెల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సభ్యులు అర్కల కామేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శివ స్వాములపై లాఠీచార్జి హేయం

- పగుడాకుల బాలస్వామి

రంగారెడ్డి, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): శ్రీశైలం వంటి మహా శైవ క్షేత్రంలో దర్శనానికి వచ్చిన సాధూ సంతులు, భక్తులపై లాఠీచార్జి జరగడం చరిత్రలోనే అత్యంత సిగ్గుచేటైన ఘటన అని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా ఓం నమః శివాయ అంటూ దర్శనం కోరిన భక్తులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చగా నిలుస్తోందని పేర్కొన్నారు. సోమవారం శ్రీశైలం మలన్న సన్నిధానంలో సాధూ సంతులు, శివ స్వాములపై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం బాలస్వామి పత్రిక ప్రకటన విడుదల చేశారు.భక్తుల భద్రత, క్రమబద్ధమైన దర్శన ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమైన అధికారులు - తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి లాఠీలతో భక్తులను కొట్టడం అమానుషం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం పరిపాలనా తప్పిదం కాదు; హిందూ ధర్మాన్ని, భక్తుల ఆస్తిక భావాలను అణచివేసే దౌర్జన్య చర్య అని పోలీసుల తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.లాఠీచార్జికి బాధ్యులైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలనీ..గాయపడిన భక్తులకు పూర్తి వైద్యసాయం, న్యాయమైన పరిహారం ఇవ్వాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందన్నారు. లాఠీ ఛార్జీ ఘటన విషయంలో శ్రీశైలం దేవస్థాన నిర్వహణపై స్వతంత్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# ఎన్నికలతో సంబంధం లేకుండా.. అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నాం

- ఎల్బీనగర్ నియోజకవర్గం లో రెండేళ్లలోనే వందల కోట్ల అభివృద్ధి: మంత్రి శ్రీధర్ బాబు.
- రూ. 45 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.



రంగారెడ్డి ఫిబ్రవరి 10 (మనం న్యూస్): ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ మా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మేము జవాబుదారితనంతో పనిచేస్తున్నాం.. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో బాధ్యతతో పనిచేస్తున్నాం అని ' ఐటీ, ఇండస్ట్రియల్ శాఖ మరియు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం లో సుమారు రూ. 45 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు మంత్రి శ్రీధర్ బాబు ,టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి , బొగ్గారపు దయానంద్ గుప్తా లతో కలిసి పలు పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ నగరంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సదుపాయాలను మెరుగుపరుచుతున్నామని పేర్కొన్నారు. బ్రిడ్జిల నిర్మాణం, ఫ్లైఓవర్ల నిర్మాణం, నాలాల విస్తరణ చేపడుతున్నట్లు వివరించారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు అవసరమైన చోట్ల బ్రిడ్జిలను నిర్మిస్తున్న తీరును వివరించారు.గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ప్రతి నెల రూ. 6700 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని, ఆ డబ్బులను ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తే ప్రజలకు ఎంతో మేలు జరిగేది అన్నారు. బీఆర్ఎస్ లో మాదిరిగా కాకుండా ప్రతి నెలా మొదటి రోజునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో మధుయాష్కీ నేతృత్వంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అభినందించారు. ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో రూ. 760 కోట్ల నిధులతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. వారు అడిగిన ప్రతి అభివృద్ధి పనిని చేసి పెట్టినట్లు వివరించారు. గతంలోనూ ఇళ్ల నిర్మాణం చేపట్టి వనస్థలిపురం లాంటి టౌన్షిప్ లను నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ఇప్పుడు కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదలకు ఇంటి వసతి కల్పిస్తున్నట్లు వివరించారు. వనస్థలిపురంలో మినీ ఆడిటోరియం నిర్మాణం చేపడతామని త్వరలో సీఎంతో శంకుస్థాపన చేయిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనస్థలిపురం డివిజన్లో 5 కాలనీలలో కమ్యూనిటీ హాల్ లో నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

మధుయాష్కి మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ 5 ఏళ్ల పాలనలో ఎల్బీనగర్ నియోజకవర్గం లో కేవలం ఉప్పల్, ఎల్బీనగర్లో రూ. 400 కోట్ల నిధులతో మాత్రమే అభివృద్ధి చేపట్టగా.. కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనలో రూ. 760 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసిన ఘనత తమదన్నారు. స్థానిక ఎమ్మెల్యే తాను రౌడీయిజం చేస్తే ఎవరూ ఉండరని చెప్పుకుంటున్నట్లు తెలిసిందని.. కానీ ఆయనకు చెడ్డీ లేని రోజుల్లో తాను, పట్నం మహేందర్ రెడ్డి కాలేజీ రోజుల్లోనే అవన్నీ చేసామని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే బట్టలూడదీసి కొడతామని హెచ్చరించారు. తాము ఎవరిపైనా రాజకీయ కక్ష సాధింపులకు, అక్రమ కేసులను ప్రోత్సహించడం లేదని గుర్తు చేసుకోవాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , సుజాత నాయక్ , పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ముద్దగోని రామ్మోహన్ గౌడ్, వజీర్ ప్రకాష్ , లక్ష్మీ ప్రసన్న పృధ్వీ చోదరి , పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , వేణుగోపాల్ యాదవ్ , శ్రీపాల్ రెడ్డి , కిషోర్ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ష్.... ష్...!

నిన్న రాత్రి నుండి
మా పురవీధులన్నీ
మౌన ముద్రధారులైనాయి
నగర సేవకు నడుము కట్టిన నేతలకు
కంటికి నిద్ర కరువైంది!
ఎవరో ఒకరు అర్ధరాత్రి
తలుపు తట్టకపోరని
ద్వారా బంధాలన్నీ నిద్ర నటిస్తున్నాయి
తమ ఓటు బంగారానికి ఎవరో
విలువ కడతారని ఎదురు చూస్తున్నాయి
స్థానిక ఎన్నికల్లో
ప్రజాస్వామ్యం ఎప్పటికీ ఓ వేలం పాటనే!
ఇంతమంది ప్రజాసేవకులున్న దేశంలో
ప్రజల ప్రశాంత జీవనాన్ని
ఎవరు ఎత్తుకెళ్లారో!

అందరిదీ ఇప్పుడు ఎలుగుబంటి నిద్రనే!
ఎంత నిలదీసినా కారణాలెవరూ చెప్పరు
కొంపలు కూల్చేసి నింపాదిగా
కిందొక చెరువుండేదని సినిమా చూపిస్తారు!
జీవితమంతా ఎగబాకి ఎగబాకి
చీమలు పెట్టుకున్న చిన్న చిన్న పుట్టలు
ఒక్కసారిగా చిధ్రమైయిపోతాయి
దిక్కుతోచని దుఃఖ తీరాలను
బహుళ అంతస్తుల మేడలు వెక్కిరిస్తాయి
వాటి జోలికి ఎవ్వరూ పోరు
నిన్న ఓట్లు అడిగిన చేతులే
పగబట్టిన శత్రు కూటాలైతవి
ప్రతి పనికి రుసుము నిర్ణయించి
టోల్ గేట్ ఫీజుల్లా ఐదేళ్లు వసూలు చేస్తాయి
అలవాటు పడిన మనుషులు
వంతెన కింది ప్రవాహాలుగా మారిపోతారు!
మనం ఎంతో మొత్తుకున్నా
ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి చావు లేదు
ప్రశ్నలకెన్నటికి తావు లేదు!!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి
94402 33261

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు
**manamlekhalu@gmail.com**
మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.
- ఎడిటర్

# పోలింగ్ రోజు వ్యూహాల యుద్ధం

నేడు మున్సిపల్ పోలింగ్ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు మరొకసారి ఉత్కంఠ భరిత దశలోకి ప్రవేశించాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా పట్టణ పాలనకు సంబంధించినవిగా కనిపించినా, వాస్తవానికి ఇవి రాష్ట్ర స్థాయి రాజకీయాలపై ప్రభావం చూపే కీలక సమరాలుగా మారాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రజల దైనందిన జీవితాలకు అత్యంత సమీపంగా ఉండే పరిపాలనా వ్యవస్థకు ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియ కావడంతో, ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ పోరును ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో పోలింగ్ రోజున పోల్ మేనేజ్‌మెంట్, వనరుల వినియోగం, ఓటర్ల మొగ్గును ప్రభావితం చేసే వ్యూహాలు అన్నీ ఒకేసారి కేంద్రీకృతమై కనిపిస్తాయి.

మున్సిపల్ ఎన్నికల పూర్వాపరాలను పరిశీలిస్తే, పట్టణీకరణ వేగవంతమైన కొద్దీ స్థానిక సంస్థల ప్రాధాన్యం గణనీయంగా పెరిగింది. జనాభా పెరుగుదల, పట్టణ సేవలపై ఒత్తిడి, మౌలిక వసతుల విస్తరణ అవసరం వంటి అంశాలు మున్సిపల్ పాలనను రాజకీయంగా కీలకంగా మార్చాయి. గత రెండు దశాబ్దాల్లో పట్టణ జనాభా శాతం నిరంతరం పెరుగుతూ రావడం వల్ల, మున్సిపల్ సంస్థలు కేవలం చెత్త సేకరణ లేదా రహదారుల మరమ్మతులకే పరిమితం కాకుండా, పట్టణాభివృద్ధి, పన్నుల సేకరణ, పౌర సేవల డిజిటలైజేషన్ వంటి విస్తృత బాధ్యతలను చేపట్టాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు పట్టణ ఓటర్ల రాజకీయ దృక్పథాన్ని ప్రతిబింబించే సూచికలుగా మారాయి.

పోలింగ్ రోజున ప్రధానంగా చర్చకు వచ్చే అంశం పోల్ మేనేజ్‌మెంట్. ఇది కేవలం ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకు రావడమే కాదు. బూత్ స్థాయి వ్యూహాల సమన్వయం, కార్యకర్తల నియోజకవర్గ వారీ చురుకుదనం, ఓటర్ల జాబితాల పరిశీలన, చివరి నిమిషం సంప్రదింపులు వంటి అనేక అంశాల సమ్మిళితం. ప్రతి ప్రధాన పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, ఓటర్ల సామాజిక, ఆర్థిక నేపథ్యాలను విశ్లేషిస్తూ మైక్రో స్థాయిలో ప్రణాళికలు రూపొందిస్తుంది. పోలింగ్ రోజున ఉదయం నుంచే ఓటింగ్ శాతం ఎలా పెరుగుతోంది, ఏ వార్డుల్లో ఓటింగ్ మందగిస్తోంది వంటి వివరాలను సమయానుకూలంగా విశ్లేషిస్తూ వ్యూహాలను మార్చడం ఆధునిక పోల్‌మేనేజ్‌మెంట్‌లో కీలకంగా మారింది.

ప్రధాన పార్టీల పోరు ఈ ఎన్నికల్లో బహుముఖంగా కనిపిస్తుంది. అధికార పార్టీ తన పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాన అజెండాగా ప్రస్తావిస్తూ పట్టణ ఓటర్ల విశ్వాసాన్ని నిలబెట్టు కునేందుకు ప్రయత్నిస్తుంది. ప్రతిపక్షాలు మాత్రం స్థానిక సమస్యలు, పన్నుల భారం, మౌలిక వసతుల లోపాలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ వ్యతిరేకతను సమీకరించేందుకు కృషి చేస్తాయి. మున్సిపల్ ఎన్నికల ప్రత్యేకత




ఏమిటంటే, ఇక్కడ అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక పరిచయాలు, సామాజిక వలయాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల పార్టీ చిహ్నం ఎంత ముఖ్యమో, అభ్యర్థి స్థానిక ప్రాతినిధ్యం కూడా అంతే ప్రాముఖ్యతను సంతరించు కుంటుంది.

ఓట్లను అనుకూలంగా మలచు కోవడానికి ఎత్తుకు పై ఎత్తులు వేయడం ఎన్నికల రాజకీయాల్లో కొత్త విషయం కాదు. అయితే ఇటీవలి కాలంలో ఈ వ్యూహాలు మరింత వ్యవస్థీకృత రూపం దాల్చాయి. డేటా ఆధారిత ప్రచారం, ఓటర్ల విభజన, లక్ష్యిత కమ్యూనికేషన్ వంటి పద్ధతులు పట్టణ ఎన్నికల్లో విస్తృతంగా వినియోగంలోకి వచ్చాయి. సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపులు, స్థానిక ప్రభావశీలుల ద్వారా సందేశాల వ్యాప్తి వంటి మార్గాలు పోలింగ్ రోజుకూడా చురుకుగా కొనసాగుతాయి. చివరి నిమిషం వరకు ఓటర్లను ప్రభావితం చేయాలనే ప్రయత్నం ప్రతి పార్టీలోనూ స్పష్టంగా కనిపిస్తుంది.

వనరుల వినియోగం కూడా మున్సిపల్ ఎన్నికల్లో కీలక అంశం. మానవ వనరులు, ప్రచార సామగ్రి, రవాణా సౌకర్యాలు, డిజిటల్ కమ్యూనికేషన్-కలిసి ఒక సమగ్ర ఎన్నికల యంత్రాంగాన్ని నిర్మిస్తాయి. బూత్ స్థాయిలో కార్యకర్తల మోహరింపు, ఓటర్ల రాకపోకలకు సహకారం, ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించే సమన్వయం- ఇవి పోల్ మేనేజ్‌మెంట్‌లో భాగం. ఎన్నికల సంఘం కఠిన నిబంధనలు అమలు చేస్తున్న నేపథ్యంలో, ప్రతి పార్టీ తన వ్యూహాలను చట్టబద్ధ పరిధిలోనే అమలు చేయాల్సిన అవసరం పెరిగింది.

గణాంకాల పరంగా చూస్తే, మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం సాధారణంగా రాష్ట్ర లేదా జాతీయ ఎన్నికలతో పోలిస్తే కొద్దిగా తక్కువగా ఉండే ధోరణి కనిపించినా, పట్టణాల్లో స్థానిక సమస్యలు ముదిరినప్పుడు ఓటర్ల చురుకుదనం పెరుగుతుంది. మహిళలు, యువత, మధ్యతరగతి ఓటర్ల భాగస్వామ్యం పెరగడం పట్టణ ఎన్నికలలో ఒక ముఖ్య లక్షణంగా మారింది. స్వయం సహాయక సంఘాలు, కాలనీ సంఘాలు, వృత్తి వర్గాల సమీకరణ కూడా ఓటింగ్ సరళిపై ప్రభావం చూపుతుంది. ప్రధాన పార్టీల అవకాశాలను విశ్లేషించినప్పుడు స్థానిక రాజకీయ సమీకరణలు కీలకంగా మారతాయి. అధికార పార్టీకి పాలనా ప్రయోజనం, అమలు చేసిన సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం కొంత మేర అనుకూల వాతావరణాన్ని కల్పించవచ్చు. అయితే స్థానిక అసంతృప్తి, అభ్యర్థుల ఎంపికపై అసమ్మతి, వర్గపోరు వంటి అంశాలు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ప్రతిపక్షాలకు ప్రజా అసంతృప్తిని సమీకరించే అవకాశం ఉన్నప్పటికీ, బలమైన స్థానిక నాయకత్వం లేకపోతే అది ఓట్లుగా మారడం సవాలుగా మారుతుంది. చిన్న పార్టీలూ, స్వతంత్ర అభ్యర్థులూ కొన్ని వార్డుల్లో కింగ్‌మేకర్ పాత్ర పోషించే పరిస్థితులు కూడా ఉత్పన్నమవుతాయి.

పోలింగ్ రోజున పరిపాలనా యంత్రాంగం పాత్ర అత్యంత కీలకం. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ కోసం భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ, మైక్రో అబ్జర్వర్లు వంటి చర్యలు అమల్లో ఉంటాయి. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలింగ్ ప్రక్రియ పారదర్శకత పెరిగింది. ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు, సౌకర్యాల కల్పన వంటివాటిని పెంచేందుకు దోహద పడుతున్నాయి.

మున్సిపల్ ఎన్నికల విస్తృత ప్రభావాన్ని పరిశీలిస్తే, ఇవి భవిష్యత్తు రాజకీయ ధోరణులకు సూచికలుగా నిలుస్తాయి. పట్టణ ఓటర్ల అభిరుచులు రాష్ట్ర రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. పార్టీలకు ఇది తమ బలాబలాలను అంచనా వేసుకునే అవకాశం కాగా, ప్రజలకు స్థానిక పాలనపై తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచే వేదిక. పోలింగ్ శాతం, వార్డు వారీ ఫలితాలు, ఓట్ల మార్జిన్లు- ఇవి భవిష్యత్తు వ్యూహాల రూపకల్పనకు ఆధారాలుగా మారతాయి.

నేటి మున్సిపల్ పోలింగ్ పట్టణ ప్రజాస్వామ్యానికి ఒక పరీక్ష. ప్రధాన పార్టీల వ్యూహాలు, పోల్ మేనేజ్‌మెంట్ సామర్థ్యం, ఓటర్ల చైతన్యం-కలిసి ఈ ఎన్నికల ఫలితాలను నిర్ణయిస్తాయి. స్థానిక సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలు ముందుకు రావడం ద్వారా మున్సిపల్ వ్యవస్థ బలోపేతం అవుతుంది.

మున్సిపల్ ఎన్నికలు స్థానిక సమస్యలు, అభివృద్ధి పనితీరు, అభ్యర్థుల వ్యక్తిత్వం, పార్టీ వ్యూహాలు, సామాజిక సమీకరణాలు- ఈ అన్నింటి సమ్మేళనం. ప్రధాన పార్టీల అవకాశాలు ఈ అంశాలను ఎంత సమర్థంగా సమన్వయం చేసుకుంటాయన్నదానిపై ఆధారపడి ఉంటాయి. ఫలితాలు ఏవైనా కావొచ్చు. ప్రజల తీర్పు స్థానిక పాలనకు దిశానిర్దేశం చేస్తూ, భవిష్యత్ అభివృద్ధి ప్రాధాన్యతలను నిర్ధారిస్తుంది. ఇదే మున్సిపల్ ఎన్నికల అసలైన ప్రజాస్వామ్య సారాంశం.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# ఏకాత్మతావాద సిద్ధాంత కర్త దీన్ దయాళ్



కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ.

పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్‌ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ చదువుతున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరి చయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎడిగ్రీ, ఉపా ధ్యాయ శిక్షణ పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు పై చదువులకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖింపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తర ప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా 'రాష్ట్ర ధర్మ', అనే ఒక మాస పత్రిక, 'పాంచజన్య' అనే వార పత్రిక, 'స్వదేశ్' అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జనసంఘ్‌లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జనసంఘ్ అధ్యక్ష పదవి చేపట్టే వరకు ఆ పదవిలో కొనసాగారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయపథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాద కులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్తమౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా.హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివ రించే క్రమంలో 'ఏకాత్మతా మానవతా వాదం' అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదిం చారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహికసుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదిం చారు. గాంధీజీని కాల్చిచంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధిం చారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా 'హిమాలయ'అనే మరో వారపత్రికను ప్రారం భించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దీన దయాళ్ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీకరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక మేరకు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి, జగన్నాథరావు, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠపరచిన ఘనత దీనదయాళ్‌కే ఆయన సహచరులకు దక్కుతుంది. మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని వాదించాడు.

భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్జీ కార్యకర్తల హృద యాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూర గొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవి చూస్తూ దేశసేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్ లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జన సంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృత కృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్య క్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహా సభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతి రేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్త శుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

**ఫిబ్రవరి 11... దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి**

- ఆర్‌కేఎస్

# ఇరవై ఏండ్ల 'ఉపాధి' పురోగతి ఎటు?



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGN-REGA)ప్రస్తుతం వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్‌అజీవిక మిషన్ (గ్రామీణ)చట్టం ఫిబ్రవరి 2,2026 నాటికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ చట్టం యొక్క పురోగతిని మనం చూసినప్పుడు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం (MGN-REGA) 2005లో అమలులోకి వచ్చినా ఫిబ్రవరి 2, 2006 నుండి హక్కుల ఆధారిత సామాజిక భద్రతా కార్యక్రమంగా అమలు చేయబడింది. నైపుణ్యం లేని చేతి పని చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు సాగే వయోజన సభ్యులందరికీ ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధిని హామీ ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి భద్రతను పెంచడానికి ఇది ఏర్పడింది. దీని ప్రధాన లక్ష్యాలు గ్రామీణ పేదరికాన్ని తగ్గించడం, ఉపాధిని సృష్టించడం, కష్టాల వలసలను అరికట్టడం, సమాజ ఆస్తులను సృష్టించడం, పంచాయతీ రాజ్ సంస్థల ద్వారా వికేంద్రీకృత ప్రణాళికను బలోపేతం చేయడంతోపాటు, మహిళలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమ్మిళితవృద్ధి కి కృషిచేయడం. ఈ కార్యక్రమ పనులు నీటి సంరక్షణ, కరువు నివారణ, భూ అభివృద్ధి, వరద నియంత్రణ, గ్రామీణ అనుసంధానంపై దృష్టి సారించాయి. 2006లో 200 వెనుకబడిన జిల్లాల్లో అమలు ప్రారంభమై, 2007లో 330 జిల్లాలకు విస్తరించి, 2008 నాటికి భారతదేశంలోని అన్ని గ్రామీణ జిల్లాలలో అమలు చేయబడింది. నేడు, ఇది పట్టణ ప్రాంతాలు మినహా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో అమలు చేయబడింది. ఈ కార్యక్రమం డిమాండ్- ఆధారితమైనది. పని అందించకపోతే నిరుద్యోగ భృతికి చట్టపరమైన నిబంధనలు ఉన్నాయి. సామాజిక తనిఖీలు, బహిరంగ బహిర్గతం ద్వారా పారదర్శకత నిర్ధారించబడుతుంది.

ఈ కార్యక్రమం భారతదేశంలో గ్రామీణాభివృద్ధి, సామాజిక భద్రతను ప్రోత్సహించడంలో అనేక ప్రయోజనాలను అందిస్తుంది. హామీ ఇవ్వబడిన వేతన ఉపాధితోపాటు, గ్రామీణ పేదరికం, నిరుద్యోగాన్ని, గ్రామాల నుండి నగరాలకు వలసలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ పథకం పేద గ్రామీణ కుటుంబాల ఆదాయ భద్రత, కొనుగోలు శక్తిని మెరుగుపరిచింది. కనీసం మూడింట ఒక వంతు భాగస్వామ్యం సమాన వేతనాలను నిర్ధారించడం ద్వారా మహిళలకు సాధికారత కల్పించింది. పంచాయతీ రాజ్ సంస్థల ప్రమేయం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసింది. చెరువులు, రోడ్లు, నీటిపారుదల సౌకర్యాలు వంటి మన్నికైన ఆస్తుల సృష్టి దీర్ఘకాలిక గ్రామీణాభివృద్ధికి తోడ్పడుతుంది. అయితే ఈ కార్యక్రమం గణనీయమైన సవాళ్లను చూస్తే వేతన చెల్లింపుల్లో జాప్యం, తగినంత నిధులు లేకపోవడం, అవినీతి, నకిలీ జాబ్ కార్డులు, లీకేజీల సమస్యలు, సాంకేతిక ప్రణాళిక, లబ్ధిదారులలో అవగాహన లేకపోవడం మొదలైనవి ఉన్నాయి.ఈ కార్యక్రమం పనితీరు మిశ్రమంగా ఉంది. పూర్తి విజయం లేదా పూర్తి వైఫల్యం అని నిర్ణయించ లేము.

కేంద్రం గత ఎనిమిది సంవత్సరాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై సుమారు 5 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు నివేదించింది. ఇటీవలి సంవత్సరాలలో, వార్షిక కేంద్ర కేటాయింపులు దాదాపు85,000-86,000 కోట్లుగా ఉన్నాయి. రాష్ట్రాలుఈ నిధులను ఉపాధి కోసం ఉపయోగిస్తున్నందున ఆర్థిక సంవత్సరంలో మొత్తం వ్యయం పదివేల కోట్లకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, కేరళ, రాజస్థాన్, తమిళనాడు ఉత్తరప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలు మెరుగైన పనితీరు, సకాలంలో వేతన చెల్లింపుల



నిధులను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడంలో ముందున్నాయి. దీనికి కారణం బలమైన ప్రణాళిక, పరిపాలనా సామర్థ్యాలు. బీహార్, ఒడిశా, గుజరాత్, మహారాష్ట్ర, కొన్ని ఈశాన్య రాష్ట్రాలు బలహీన మైన అమలుతో ఉన్నాయి. తెలంగాణ ఇటీవల ప్రతి ఇంటికి అత్యల్పసగటు పనిదినాలలో ఒకటిగా నమోదు చేసింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఖర్చు పెద్దది లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్నప్పటికీ, అమలు నాణ్యత ఇప్పటికీ భారత రాష్ట్రాలలో గణనీయంగా మారుతూ ఉంటుంది.

వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామీణ)VB&GRAMGచట్టం. జనవరి 29, 2026న ప్రవేశపెట్టబడిన ఆర్థిక సర్వే 2025-26, 20 ఏళ్ల జాతీయగ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామీణ) 2025(VB&GRAMG) ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. నిర్మాణాత్మక లోపాలను పరిష్కరించాల్సిన అవసరం, బలమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పేర్కొంటూ శ్రమతో కూడిన నమూనా నుండి మౌలిక సదుపాయాలు, ఆస్తి సృష్టి సామ ర్థ్యంపై కూడా దృష్టి సారించే నమూనాకు మారడం లక్ష్యంగా పెట్టుకుంది. మహాత్మాజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సాంప్రదాయ పనులకు డిమాండ్ తగ్గడానికి దారితీసిం దని, దీని వలన 'శాసనబద్ధమైన పునఃస్థాపన' అవసరమని ప్రభుత్వం వాదిస్తుంది. ఈ చర్యను ప్రతిపక్ష పార్టీలు 'పనిచేసేహక్కు'ను నీరుగార్చడం మరియు సామాజిక రక్షణలో తగ్గింపు అని విమర్శించారు.2025-26 కేంద్ర బడ్జెట్ గ్రామీణ ఉపాధి కార్యక్రమానికి86,000 కోట్లు (860 బిలియన్ రూపాయలు) కేటాయించింది. నవంబర్26, 2025 నాటికి, కేంద్రం ఈ పథకం కోసం రాష్ట్రాలకు 68,393 కోట్లకు పైగావిడుదల చేసింది. 2023-24తో పోలిస్తే 2025-26లో25.6%తగ్గుదల కనిపించింది. లిబ్టెక్ ఇండియా (నవంబర్ 2025 నాటికి) నిర్వహించిన ద్వివార్షిక ట్రాకర్ ప్రకారం, సర్వే చేయబడిన 20 రాష్ట్రాలలో, ఉత్తరాఖండ్ తెలంగాణతో సహా 11 రాష్ట్రాలు ఉపాధిలో తగ్గుదలని నివేదించాయి. జనవరి 2026 చివరి నాటికి, అధికారిక వెబ్‌సైట్ 2025-26కి 12.18కోట్ల యాక్టివ్ వర్కర్లను నమోదు చేసింది. 2025-26 సంవత్సరానికి ఉపాధి కార్య క్రమానికి వేతన రేట్లలో 2.33% నుండి 7.48% వరకు పెంపును ప్రభుత్వం ప్రకటించింది. 2025 చివరి నుండి ఆధార్ ఆధారిత ఈ-కెవైసి తప్పనిసరి అమలు ఒక ప్రధాన అవరోధంగా గుర్తించబడింది. సాంకేతిక సమస్యలు మరియు డేటా అసమతుల్యత కారణంగా అక్టోబర్ -నవంబర్ 2025 మధ్య 27 లక్షలకు పైగా కార్మికులను తొలగించారు. ఈ-కెవైసి కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే 21 లక్షలకు పైగా క్రియాశీల కార్మికులు పనిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కేంద్రం 2025-26 ఆర్థికసంవత్సరానికి జమ్మూ కాశ్మీర్‌కు పని పరిమితిని 150 రోజులకు పెంచింది. ఇటీవలి చట్టం (VB&GRAMG చట్టం, 2025) 125 రోజులకు పెంచాలని ప్రతిపాదిస్తున్నది. 2026-27 కేంద్ర బడ్జెట్‌లో, గ్రామీణ ఉపాధి కార్యక్రమాలలో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడిన రోజ్‌గార్ అజీవిక మిషన్-గ్రామీణ్ (VB&GRAMG) కు రూ.95,692 కోట్లు కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్లో ఇది ఏకైక అతిపెద్ద కేటాయింపుగా నిలిచింది. విస్తృత వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా స్వావలంబన గ్రామాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది. దీని కింద కేంద్రం పథకం ఖర్చులో 60% నిధులు సమ కూరుస్తుంది, రాష్ట్రాలు మిగిలిన 40% (ఈశాన్య మరియు హిమాలయ రాష్ట్రాలకు ప్రత్యేక నిబంధనలతో) పంచుకుంటాయి. 2026 బడ్జెట్‌లో GRAMG యొక్క ప్రాధాన్యత గ్రామీణ ఉపాధి, పేదరిక నిర్మూలన, సమాజ ఆస్తుల సృష్టిపై విధాన ప్రాధాన్యతను తెలియజేస్తున్నది. గత 20 సంవత్సరాలుగా, భారతదేశంలో గ్రామీణ స్థితి స్థాపకతపై మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రభావం కాదనలేనిది. వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామీణ) యొక్క ఔచిత్యాన్ని కొనసాగించడానికి పారదర్శకత, సకాలంలో చెల్లింపులు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో ఏకీభవించడం చాలా కీలకం.

- డాక్టర్. పి.ఎస్. చారి
8309082823

# మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- **జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల, ఫిబ్రవరి 10(మనం ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.మంగళవారం రోజున మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల పట్టణాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన బాధ్యతల పంపిణీ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన లాజిస్టిక్స్, బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని మరియు ఎన్నికల సిబ్బంది కి ఏర్పాటు చేసిన భోజనాలను స్వయంగా పరిశీలించారు. వంట మరియు భోజనాల ప్రదేశంలో పరిశుభ్రత పాటించాలని, రుచికరమైన వంటలు ఎన్నికల సిబ్బందికి అందించాలని ఆదేశించారు. భోజనాల అనంతరం ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్ లకు ఎన్నికల సామాగ్రి తో ఏర్పాటు చేసిన బస్సుల్లో సమయానికి చేరుకోవాలని, అధికారులు ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 5 మున్సిపాలిటీలైన జగిత్యాల, ధర్మపురి, రాయికల్, కోరుట్ల మరియు మెట్ పెల్లి లలో మొత్తం 136 వార్డులుండగా, 2,31,627 మంది ఓటర్లు కలరు. ఇందుకోసం మొత్తం 379 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 455 మంది పోలింగ్ అధికారులు, 455 మంది సహాయ అధికారులు, 1637 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి విధులు కేటాయించామని తెలిపారు. అన్ని కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ ఉంటుందని పోలింగ్ సరళిని కలెక్టరేట్ నుంచి నేరుగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. 24 గంటలపాటు టోల్ ఫ్రీ 96662 34383 ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి, కోరుట్ల, జగిత్యాల మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- **ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి**
- **మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**గోదావరిఖని, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండంలోని సరస్వతి శిశు మందిర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అర్బన్ లోకల్ బాడీస్ కు రెండవ సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరుగుతున్నాయని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సామాగ్రిని ప్రశాంతంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహాయించామని మిగిలిన 59 డివిజన్లకు ఎన్నికలు జరుగునున్నాయని, దాదాపు 315 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 277 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్,సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి



**జగిత్యాల ఫిబ్రవరి 10(మనం ప్రతినిధి):** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ధర్మపురి కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఎన్నికల సామాగ్రిని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలింగ్ సామాగ్రి సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల వ్యయ నియంత్రణ, నియమ నిబంధనల కచ్చితమైన అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో స్పెషల్ ఆఫీసర్ మధు సూదన్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి):** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ , మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రామగుండం లోని సరస్వతి శిశు మందిర్, లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్బన్ లోకల్ బాడీస్ కు రెండవ సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరుగుతున్నాయని, మన జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సంబంధిత మున్సిపాలిటీలలో ఏర్పాటు చేశామని, ప్రతిచోట పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సామాగ్రిని ప్రశాంతంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహాయించి జిల్లాలోని మిగిలిన 123 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయని, దాదాపు 470 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం నందు వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, సురేష్,మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్,సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి):** రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫిబ్రవరి 8న వేములవాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్థాయి కరాటే 2026 పోటీలలో పెద్దపల్లి జిల్లా విద్యార్థి,విద్యార్థినులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. కరాటే పోటీలలో జూలపల్లి మండలం పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు.
ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సంకెండ్ల లక్ష్మణ్ ను అభినందించారు. కరాటే కట్టాస్ విభాగంలో గోల్ మెడల్ విజేత సహస్ర, సిల్వర్ మెడల్ విజేతలు టి.అహ్మద్, హర్షవర్ధన్ సాహితి, శివ వర్ధిని లు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

- **ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు**



**జగిత్యాల ఫిబ్రవరి 10(మనం ప్రతినిధి):** బుధవారం జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల మరియు రాయికల్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ తో కలిసి పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియతో పాటు అక్కడే ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు.పోలింగ్ సామాగ్రి తీసుకువెళుతున్న అధికారులతో, ఉద్యోగులతో మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలని, ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు.పోలింగ్ కేంద్రంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా, అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు పోలింగ్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో స్పెషల్ ఆఫీసర్లు గౌతమ్ రెడ్డి, మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివో మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- **బ్యాలెట్ బాక్స్ లు స్ట్రాంగ్ రూమ్స్‌కు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలి**
- **పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి**





**గోదావరిఖని, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి. ఈ మేరకు గోదావరిఖనిలోని రెడ్డి భవన్ లో ఎన్నికల విధులకు హాజరైన అధికారులకు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ కు లోబడి పని చేయాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లు స్ట్రాంగ్ రూమ్స్ కు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం పాటించి సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్, ఇతర వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు. ఏదైనా సంఘటన జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు చేరుకుని సమస్యను పరిష్కరించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సమావేశంలో గోదావరిఖని ఏసిపి రమేష్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, లింగ మూర్తి, గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు



- **శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం**
- **రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** రామగుండం కమిషనరేట్ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృత పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్లో 60 డివిజన్లకు 277 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, పెద్దపల్లి జోన్ పరిధిలో 5 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్పోస్టుల వద్ద 24/7 నిఘా కొనసాగిస్తూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలు, బెదిరింపులు, దాడులు, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిపి పేర్కొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- **అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు**
- **ఉదయం 07.00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు పోలింగ్**
- **అన్ని ఏర్పాట్లు పూర్తి**
- **ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**



**వేములవాడ/సిరిసిల్ల, ఫిబ్రవరి 10(మనం ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 11వ తేదీన బుధవారం సిరిసిల్ల, వేములవాడలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిసిల్ల గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి తీసుకున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ఈసీ నిబంధనలకు మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 100 మీటర్ల వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యం కల్పించామని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు అందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పీఓ డైరీ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించాలని వివరించారు. ఈ నెల 13 వ తేదీన సిరిసిల్ల, వేములవాడ సినారే కళామందిర్ లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారని వెల్లడించారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు, మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిజర్వ్ స్టాఫ్ తో కలిపి రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మంది, రెండు మున్సిపాలిటీల్లో ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేశామని వెల్లడించారు. ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలని వివరించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, అధికారులు జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి, భారతి, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



## అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి10(మనం ప్రతినిధి):** జిల్లాలోని 108 అత్యవసర అంబులెన్స్ బేసిక్ లైఫ్ సపోర్ట్ నుంచి పలు పరికరాలతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ గా తీర్చిదిద్దగా.. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆ వాహనంలోని ట్రాన్స్పోర్ట్ వెంటిలేటర్ విత్ డీఫిబ్రిలేటర్, మానిటర్ తదితర అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాల పనితీరును ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అత్యవసర సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి తొందరగా చేరుకోని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేర్చాలని సిబ్బంది కి తెలియజేశారు.
అనంతరం వాహనంలోని రికార్డులను పరిశీలించి ఇబ్బంది యొక్క పనితీరును ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నయీమ్ జహ, 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్, సిబ్బంది పెద్ది శ్రీనివాస్, వడ్నాల అనిల్ కుమార్, పోచంపల్లి పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికల నిర్వాహనే లక్ష్యం

- **11 వందల మంది సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాట్లు**
- **ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
- **ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**
- **మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేయడం జరుగుతుంది.**
- **కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

సంగారెడ్డి, ఫిబ్రవరి 10 మనం ప్రతినిధిః ఈ నెల 11వ తేదీన సంగారెడ్డి జిల్లాలోని 8-మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట భద్రత చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛయుత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదనపు.ఎస్పీ, డిస్పీల ఆధ్వర్యంలో ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు అప్రమత్తంగా పని చేస్తుయన్నారు. జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, ఆయా మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుంది అన్నారు. 8 మున్సిపాలిటీలలో 199-వార్డులకు గానూ 153-కేంద్రాలు, 453-పోలింగ్ స్టేషన్స్ లలో ఎన్నికలు జరుగనున్నాయని అన్నారు. ఇందులో 59-సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ గుర్తించడం జరిగిందన్నారు. పోలింగ్ రోజు ఎన్నికల సరళి కై జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎలక్షన్ సెల్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. బందోబస్తు నిర్వహణ మొదలుకుని ఎన్నికల సామాగ్రికి,




ఎన్నికల సిబ్బందికి భద్రత కల్పించే వరకు ప్రతి అంశాన్ని ప్రణాళికబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం జరిగిందని ఈ సీసీ కెమెరాలను జిల్లా పోలీస్ కార్యాలయం నుండి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ పూర్తి సిసి కెమెరాల నిఘాలో ఉన్నదన్నారు. 9వ తేది సోమవారం సా.5 గంటలకు ఎన్నికల ప్రచార సమయం ముగిస్తుంది ఎన్నికల ప్రచార సమయం ముగిశాక అభ్యర్థులు ఎవరు కూడా ప్రచారం నిర్వహించకూడదని, నిబంధనలు ఉల్లంఘించి ప్రచారం నిర్వహిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కేసులు నమోదైతే అభ్యర్థిత్వం కోల్పోతారని తెలిపారు. సోమవారం సా.5 గంటల నుండి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు సైలెన్స్ డే గా పరిగణించడం జరుగుతుందని ఈ సమయంలో ఓటర్లు కాని వారు అనగా స్థానికేతరులు కాలనీలు వార్డులో సంచరించరాదని హెచ్చరించారు. ఓటర్ల మనసు గెలిచి ఎన్నికల బరిలో గెలవాలి అన్నారు అంతేకానీ ఉచితాలు, బహుమతులు, డబ్బు మద్యం లాంటి వాటితో ఓటర్లను ప్రలోభాలకు గురిచెయొద్దని, అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడినా, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, 123 కేసులు నమోదు చేసి, 208- మందిని సత్ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం అక్రమ రావాణాపై 30 కేసుల్లో రూ.1.57 లక్షల విలువైన 249 లీటర్ల మద్యం సీజ్ చేశాం అన్నారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

- **నేడు జిల్లాలోని 11 మున్సిపాలిటీల్లో పోలింగ్**

సంగారెడ్డి, ఫిబ్రవరి 10 మనం ప్రతినిధిః జిల్లాలోని 11 మున్సిపాలిటీల్లో ఈ నెల 11న (బుధవారం) నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకునేలా అన్ని స్థాయిల్లో ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఎన్నికలు సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్-జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలలో జరగనున్నాయి. జిల్లాలోని 11 మున్సిపాలిటీల్లో మొత్తం 256 వార్డులు ఉండగా, వాటికి గాను 541 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్కాస్టింగ్ ఏర్పాటు చేసారు. మొత్తం 3,41,808 మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొననున్నారు. వారిలో పురుషులు - 1,71,151, మహిళలు - 1,70,638, ఇతరులు - 19, మున్సిపాలిటీ వారీగా ఓటర్ల వివరాలుః ఆందోల్-జోగిపేట్ : 20 వార్డులు, 32 పోలింగ్ కేంద్రాలు 16,450 మంది ఓటర్లు, గడ్డపోతారం : 18 వార్డులు 18 పోలింగ్ కేంద్రాలు 11,983 ఓటర్లు గుమ్మడిదల : 22 వార్డులు 44 పోలింగ్ కేంద్రాలు 23,926 ఓటర్లు,ఇంద్రేశం : 18 వార్డులు 19 పోలింగ్ కేంద్రాలు 13,086 ఓటర్లు ఇస్నాపూర్ : 26 వార్డులు 60 పోలింగ్ కేంద్రాలు 35,912



ఓటర్లు,జిన్నారం : 20 వార్డులు 22 పోలింగ్ కేంద్రాలు 12,473 ఓటర్లు కోహిర్ : 16 వార్డులు 16 పోలింగ్ కేంద్రాలు 10,832 ఓటర్లు, నారాయణఖేడ్ : 15 వార్డులు, 30 పోలింగ్ కేంద్రాలు 17,675 ఓటర్లు, సదాశివపేట : 26 వార్డులు, 58 పోలింగ్ కేంద్రాలు 36,982 ఓటర్లు, సంగారెడ్డి : 38 వార్డులు, 121 పోలింగ్ కేంద్రాలు 83,668 ఓటర్లు, జహీరాబాద్ : 37 వార్డులు 121 పోలింగ్ కేంద్రాలు 78,819 ఓటర్లు, పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో 103 మంది రిటర్నింగ్ అధికారులు,103 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు,649 మంది ప్రిసైడింగ్ అధికారులు,649 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు,1,948 మంది ఇతర పోలింగ్ అధికారులు,73 మంది మైక్రో అబ్జర్వర్లు , 49 మంది జోనల్ ఆఫీసర్లను నియమించారు. ప్రశాంతంగా, సురక్షితంగా పోలింగ్ జరిగేలా శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించి, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## గ్రామాన్ని దశల వారీగా అభివృద్ధి చేస్తా



- **రేగడిఘణాపూర్ గ్రామంలో సీసీ రోడ్లు, అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం.**
- **సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి**

చేవెళ్ల, ఫిబ్రవరి 10 (మనం న్యూస్) : రేగడిఘణాపూర్ గ్రామాన్ని దశల వారీగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి అన్నారు. మంగళవారం రేగడిఘణాపూర్ రూ.10లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక పాలకవర్గం, గ్రామస్తులతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యమన్నారు. సిమెంట్ కాంక్రీట్ రోడ్లు వేసి రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తామని చెప్పారు. భవిష్యత్తులో రోడ్లు మళ్లీ తవ్వాల్సిన అవసరం లేకుండా ప్రణాళికాబద్ధంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.దశలవారీగా గ్రామమంతా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే సమస్య తొలగి, గ్రామ ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

- **పోలింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**
- **స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి**
- **ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్ అమలు)**
- **జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. ఐపీఎస్**

రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి10(మనం న్యూస్)ః సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునెల,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈరోజు సిరిసిల్ల,వేములవాడ పట్టణ పోలీస్



స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు , సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో రూట్ మొబైల్స్: 17 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), రిసర్వ్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు.ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 ఆాఖిఖి (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.

ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచాలరి, ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## స్వేఛ్ఛాయుతంగా ఎన్నికలవిధులు నిర్వర్తించాలి

- **రాష్ట్ర మునిసిపల్ కమిషనర్ టికె శ్రీదేవి**
- **పారదర్శక ఎన్నికల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు**
- **జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

సంగారెడ్డి, ఫిబ్రవరి 10(మనం ప్రతినిధి)ః మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి ,ఇస్నాపూర్ మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను మంగళవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ టి.కె. శ్రీదేవి పరిశీలించారు . ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు . ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు సమన్వయంతో, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ ... ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని పోలింగ్



ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. వారు నిర్వహించాల్సిన విధులు,చేయాల్సిన ఏర్పాట్ల వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన కమిషనర్ టి.కె. శ్రీదేవిని, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లాలో నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ కోసం చేబట్టిన సమగ్ర ఏర్పాట్లపై కలెక్టర్ ,కమిషనర్కు వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన సింహాచలం ఈవో





విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధిఫిబ్రవరి 10, సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన జె. వెంకటరావు మంగళవారం విశాఖపట్నం పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.మొదటగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖా బ్రతా బాగ్చి ని వారి కార్యాలయంలో దేవస్థానం ఈఓ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు కమిషనర్ కి సంప్రదాయబద్ధంగా మంత్రపుష్పాలతో వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఈఓ వారికి స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, ప్రసాదాలను స్వామివారి జ్ఞాపికను (చిత్రపటాన్ని) బహుకరించారు.అనంతరం జి.వి.ఎం.సి కమిషనర్ కేతన్ గార్గ్, ని ఈఓ కలసి ఆలయ వేద పండితులు కమిషనర్ కి ఆశీర్వచనాలు అందజేయగా, ఈఓ స్వామివారి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి జ్ఞాపికను ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా నగర ఆలయ అభివృద్ధి పనుల సమన్వయంపై చర్చించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరావు, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, వేద పండితులు సురేష్ శర్మ ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్టులకు బెదిరింపులు తప్పడం లేదు?

- **ఓయూ జర్నలిజం విశ్రాంత అధ్యాపకురాలు ప్రొ.పద్మజా షా**
- **అంబేద్కర్ వర్సిటీలో ప్రొ. బషీరుద్దీన్ స్మారకోపన్యాసం**



హైదరాబాద్, మనం ప్రతినిధి : భారతదేశంలో నేడు మహిళా జర్నలిస్టులు చట్టపరమైన బెదిరింపులు, వృత్తిపరమైన ఒంటరితనం, నిరంతర ఆన్‌లైన్ ట్రోలింగ్ రూపంలో వేధింపులను తప్పడం లేదని ప్రొ.పద్మజా షా ఆవేదన వ్యక్త పర్చారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రఖ్యాత పాత్రికేయులు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొ. యస్. బషీరుద్దీన్ 90వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో స్మారకోపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయ జర్నలిజం విభాగ రిటైర్డ్ అధ్యాపకురాలు ప్రొ.పద్మజా షా హాజరయ్యారు. ఈ సందర్భంగా బషీరుద్దీన్ చిత్ర పటానికి నివాళి అర్పించి జర్నలిజంపై మహిళల ప్రభావం అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రొ.బషీరుద్దీన్ జర్నలిజం విభాగ భవిష్యత్తును ముందు చూపుతో అభివృద్ధిబాటలో నడిపించారని, ఈ ప్రక్రియలో ఆయన మహిళలను అద్భుతమైన మార్గాల్లో నిపుణులుగా తీర్చిదిద్దారని ప్రొఫెసర్ పద్మజా కొనియాడారు. ప్రపంచదేశవ్యాప్తంగా, మహిళలు చట్టపరమైన,



సామాజిక, మేధోపరమైన అడ్డంకులను అధిగమించి జర్నలిజాన్ని పునర్నిర్మించారన్నారు. మహిళా పాత్రికేయులు, లింగ, హక్కులు, న్యాయం కోసం ఉద్యమించారని, తద్వారా దేశంలో మహిళలు నేడు ఆచరిస్తున్న పరిశోధనాత్మక జర్నలిజంకు పునాది వేసిందని వివరించారు. మహిళా జర్నలిస్టులకు, అడ్డంకులు నిత్యం ఎదురవుతున్నాయని, వారి వారి స్వేచ్ఛా, స్వతంత్ర అభిప్రాయాలకు అంతగా విలువ లేకుండా పాలకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. దేశంలో మహిళలకు ఆస్తి హక్కు లేకుండా, వారికి ఆర్థిక స్వాతంత్ర్యం రాకుండా ఇప్పటికీ అడ్డు పడుతున్నారని ఇది చాలా ప్రమాదకరమని వివరించారు. మహిళలు జర్నలిజం నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా, ధైర్యాన్ని కూడా కోరుకుంటున్నారని కానీ, ఇప్పటికీ దేశంలో ఇది సాధ్య పడట్లేదన్నారు.. జాతీయ ఉద్యమ సమయంలో మహిళా జర్నలిస్టులు పత్రికలలో మహిళల హక్కులను స్వయం పాలన ఆవశ్యకతను ప్రస్తావిస్తూ సమాజాన్ని జాగృత పర్చారన్నారు. ప్రాంతాల వారిగా మహిళా జర్నలిస్టులు 'వార్తలు'గా పరిగణించబడే వాటిని ఎప్పుడూ విస్మరించలేదన్నారు. గృహ శ్రమను ఆర్థిక పనిగా, వివాహ చట్టాలను చట్టపరమైన అసమానతగా, విద్యను పౌరసత్వంగా, మహిళలపై హింసను ప్రైవేట్ విషయంగా కాకుండా ప్రజా నేరంగా ఉద్ఘాటిస్తూ తమ తమ కళాలకు పదును పెట్టారన్నారు. అలాంటి వారి కోవలో ప్రఖ్యాత మహిళా పాత్రికేయులుగా గుర్తింపు పొందిన వారిలో స్వర్ణకుమారి దేవి, పండితా రామాభాయి, మాలిని సుబ్రహ్మణ్యం, నేహా దీక్షిత్, రేవతి, స్వాతి చతుర్వేది, రీతు సైరిన్ లాంటి వాళ్ళు ఉన్నారని పేర్కొంటూ వారి ప్రస్థానం గురించి ప్రొ. పద్మజా షా వివరించారు. మహిళా జర్నలిస్టులు స్వతంత్రంగా పనిచేయడానికి ఇష్టపడతారని, కానీ, యాజమాన్యాలు వార్తకు విలువ ఇవ్వనప్పుడు వారు స్వతంత్ర జర్నలిస్టులుగా మారి తమ గళం సమాజానికి ఉపయోగపడేలా నిలిచారని ఆమె వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీ.సీ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ... అంబేద్కర్ విశ్వవిద్యాలయ అభివృద్ధి, మౌళిక వసతుల ఏర్పాటులో ప్రొ. బషీరుద్దీన్ చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. దేశ వ్యాప్తంగా ప్రొ. బషీరుద్దీన్‌కి ఉన్న గుర్తింపు, తన పలుకుబడిని ఉపయోగించి విశ్వవిద్యాలయ నిర్మాణానికి, వ్యాప్తికి కృషి చేశారని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజాన్ని జాగృతం చేయడంలో మీడియా ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని ప్రొ. ఘంటా చక్రపాణి ఆందోళన వ్యక్తం చేశారు. పాత్రికేయులు, మీడియా సంస్థలు సామాన్యులకు అండగా నిలువడంలో, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడంలో అటు పాత్రికేయులు, ఇటు మీడియా సంస్థలు తమ పాత్రను పోషించాలని సూచించారు. అంతకుముందు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్. విజయ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిని సభకు పరిచయం చేశారు. ఈ సెమినార్‌లో మీడియా అకాడమీ మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్ పాల్గొని భారతీయ పాత్రికేయ రంగానికి బషీరుద్దీన్ చేసిన సేవలను గుర్తు చేశారు. జర్నలిజం విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సునీల్ కుమార్ పోతన వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన



- **కాంగ్రెస్ నేతలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు**

హైదరాబాద్, మనం ప్రతినిధి : తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కుతోందని భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిని కలిసి, అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించింది. ప్రచారం ముగిసినా.. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సుర్వి యాదయ్య గౌడ్, పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

- **ప్రలోభాలకు లోను కావద్దు**
- **డాక్టర్ ఏ చైతన్యానంద్**

గజ్వేల్, ఫిబ్రవరి 10(మనం న్యూస్)ః గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి సంబంధించి జరుగుతున్న ఎన్నికల్లో బుధవారం నాడు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి అని ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ చైతన్య ఆనంద్ ప్రజలకు సూచించారు . ఓటు హక్కు వినియోగించుకోవడం వల్ల మనము ఒక మంచి అభ్యర్థిని ఎన్నుకున్న వాళ్ళమవుతామని వారిని ఏవైనా అవసరం ఉంటే తప్పనిసరిగా అడిగే అవకాశం ఉంటుందని సూచించారు.

పట్టణంలోని ఇరవై వార్డులలో గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుంటే తమ వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గెలిచిన అభ్యర్థులు తోడ్పడతారన్నారు. ముఖ్యంగా యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం వల్ల ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవడం జరుగుతుందని దాని ద్వారా ఓటు శాతం పెరిగి ఎన్నికలు అంటే ఏమిటి అనే విషయం వాళ్లకు




అర్థమవుతుందన్నారు. అలాగే ఎన్నికల సందర్భంగా వివిధ పార్టీల నాయకులు కానీ అభ్యర్థులు కానీ ప్రలోభాలకు లోని చేస్తే వాటికి లొంగవద్దని, తద్వారా తమకు ఏదైనా సమస్య వస్తే వారిని అడిగే అవకాశం కూలిపోతారన్నారు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థులు తమకు నచ్చకపోయినా తప్పనిసరిగా తమ ఓటు హక్కును నోటాకు వేసి అయినా ఓటు హక్కును వినియోగించుకోవాలని, డబ్బుకు, మద్యానికి బానిసలు అయితే తమ ఓటు దుర్వినియోగం అవుతుందని వాటికి బానిసలు కాకుండా మనస్ఫూర్తిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డాక్టర్ చైతన్య ఆనంద్ ప్రజలను కోరారు.

## శనగ,త మినుము పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

- **సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్**

సి బెళగల్, ఫిబ్రవరి 10 మనం న్యూస్ః సి. బెళగల్ మండలంలోని పోలకల్ గ్రామం నందు పొలం పిలుస్తుందనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి జి .మల్లేష్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం శనగ మరియు మినుము పంటలో తీసుకోవాల్సిన అటువంటి జాగ్రత్తలు, సస్రక్షణ చర్యల గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా రైతులు శనగ మరియు మినుము పంటలలో ఎక్కువగా కాయ తొలుచు పురుగు లేదా మారుకా మచ్చల పురుగు లేదా గూడూ పురుగు అని కూడా అంటారు. ఈ పురుగు మొగ్గ, పిందె దశలో ఆశించి పంటకు ఎక్కువ నష్టం కలగజేస్తుంది. ఆకులపై పిందెలపై గుడ్లను సుమారుగా 250 నుంచి 500 గుడ్లను పెడుతుంది .ఇవి తెలుపు మరియు పసుపు రంగులో గుంపులుగా ఉంటాయి. ఇవి ఎక్కువగా కాయలకు రంధ్రం చేసి లోపల గింజలు తినడం వలన పంటకు 10 నుంచి 80 శాతం వరకు నష్టం కలుగుతుంది అని




తెలియజేశారు. దీని నివారణకు పంట పూత మొగ్గ దశలో ఐదు మిల్లీలీటర్ల వేప నూనెను ఒక లీటర్ నేటికీ కలిపి పిచికారి చేసుకోవాలి .అదేవిధంగా ఆకులపై గుళ్ళనూ గమనించినట్లయితే నోవల్యూరన్ ఒక మిల్లీమీటర్ల లేదా క్లోరోఫైరీఫాస్ 2.5 ఝుజా లీటర్ నేటికీ కలిపి పిచికారి చేసుకోవాలి. పురుగు ఎక్కువగా ఉన్నప్పుడు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు, లేదా స్ప్రినోసాడు 0.3 ఝుజా లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. శనగ పంట లో కూడా కుంకువు తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవోలు మరియు ఆర్ఎస్కే సిబ్బంది శశికాంత్ రైతులు రాఘవరెడ్డి మరియు సోమిరెడ్డి ,సీమోను పాల్గొన్నారు.

# పుడమి తల్లికి పచ్చని రంగేసినట్టు!

- ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగుకే మొగ్గు చూపుతున్న రైతులు
- సింగరేణి మండలంలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న పంట సాగు
- పంట కొనుగోలు కేంద్రాలు పెంచాలని రైతుల డిమాండ్





**కారేపల్లి,ఫిబ్రవరి10(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పరిధిలో ఈ ఏడాది మొక్కజొన్న పంటను రైతులు రికార్డు స్థాయిలో సాగుకు శ్రీకారం చుట్టారు. పుడమి తల్లికి పచ్చని రంగేసినట్టుగా మండల పరిధిలోని సుమారు 4 వేల ఎకరాలకు పైగా భూముల్లో మొక్కజొన్న పంట సాగు దశలో ఉంది.గతేడాది 5 వందల ఎకరాల భూమిలో సాగు చేయబడ్డ మొక్కజొన్న పంట ఈ ఏడాది సాగు విస్తీర్ణం ఆమాంతం 4 వేల ఎకరాలకు చేరింది.రైతులు రికార్డు స్థాయిలో సాగు చేస్తున్న కారణంగా ఎటువైపు చూసినా పచ్చదనమే అనే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో మొక్కజొన్న పంట చూపరులను ఆకట్టుకుంటున్నది.గతేడాది 7 వేల ఎకరాల భూమిలో సాగు చేయబడ్డ మిర్చి పంట ఈ ఏడాది కేవలం 2.5 వేల ఎకరాల భూమికే పరిమితం అయిపోయి పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగింది.అకాల వర్షాలకు ఈ పత్తి పంట కూడా దెబ్బ తిని ఆశించిన స్థాయిలో దిగుబడి లేకుండా పోయింది.దీనితో రైతులు తమకు పత్తి పంట ద్వారా జరిగిన నష్టాన్ని అధిగమించడం కోసం అదనపు ఆదాయాన్ని అందించే పంటగా, ఇప్పటికే ప్రభుత్వం క్వింటాకు 2400 మద్దతు ధర ప్రకటించిన నేపథ్యంలో మొక్కజొన్న సాగు పట్ల అత్యధిక రైతులు మొగ్గుచూపారు.గతేడాది రైతులు పండించిన 2.8 మెట్రిక్ టన్నుల పంటను మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో సొసైటీ ద్వారా కొనుగోలు చేశారు.కాగా ఈ ఏడాది రైతులు రికార్డు స్థాయిలో పంటను పండిస్తున్న క్రమంలో మొక్కజొన్న దిగుబడి 4 రెట్ల కు పెరిగి సుమారు 10 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.కాగా ఈ పంటను కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం ఏ రకమైన నిర్ణయాలను తీసుకుంటుంది? మండల స్థాయిలో పంట కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**సాగు వివరాలు సమర్పిస్తున్నాం: భట్టు అశోక్ కుమార్.వ్యవసాయ శాఖ అధికారి.సింగరేణి**

ఈ ఏడాది మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరిగిన నేపథ్యంలో రైతులు పండించే పంట వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి సాగు వివరాలు సమర్పిస్తున్నాం. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో రైతులు పండించిన మొక్క జొన్న పంటను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వం ద్వారా కొనుగోలు విధివిధానాలపై పూర్తి స్థాయి సమాచారం అందుబాటులోకి వస్తుంది.

# మునిసిపల్ పోలింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, ఫిబ్రవరి 10(మనం న్యూస్):** జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఫిబ్రవరి 11 బుధవారం న నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలతో పాటు రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తనిఖీ చేశారు.

డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫారమ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, స్ట్రాంగ్ రూం కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా ₹జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ₹ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11 బుధవారం జిల్లా పరిధిలో ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ లలో వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. ఓటు హక్కు అందరి భాద్యత అని, ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.

ఎన్నికల సజావు నిర్వహణకు పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసి, మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు వివరించారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు సరిపడా బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దారు లక్ష్మి, ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్లు నరసింహ, రామదుర్గారెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ

ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పకడ్బంది ప్రణాళికతో పోలీసు విధులు

మున్సిపల్ ఎన్నికలకు 11 వందల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్త్

ఎన్నికల విధులు, విధివిధానాలపై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్



**ఖమ్మం, ఫిబ్రవరి 10(మనం బ్యూరో):** జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యొక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఎదులాపురం మున్సిపాలిటీ సంబందించి ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించాలన్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని,అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లవద్దని సూచించారు.ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని గ్రహించాలన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్, చెక్ పోస్టులు, రూట్ మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా పోలింగ్ అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. ఐదు మున్సిపాలిటీలలో 11 వందల మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారని అన్నారు. ఎక్కడ కూడ ఘర్షణ వాతావరణం లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని ఆదేశించారు.

అడిషనల్ డీసీపీలు -04, ఏసీపీలు -08,సిఐలు - 25,ఎస్సలు - 80, పోలీస్ సిబ్బంది -975 కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏసీపీ తిరుపతి రెడ్డి, నర్సయ్య, రూరల్ డివిజన్, సిఐలు ఎస్సలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫెడ్ క్యాలెండర్ను ఆవిష్కరించిన మంత్రి



**దమ్మపేట, ఫిబ్రవరి 10(మనం న్యూస్):** దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఆయిల్ ఫెడ్ క్యాలెండర్ ను ఆవిష్కరిం చారు ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు ఇంకా మెరుగైన సాగు విధానాన్ని చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట అప్పారావుపేట ఆయిల్ ఫెడ్ అధికారులు ఆయిల్ ఫామ్ తెలంగాణ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్,అశ్వరావుపేట దమ్మపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు,కె.వి.కాసాని నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎదుర్కోగలం...

స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన పక్షోత్సవాలు...

పాల్గొన్న డిఎమ్హెచ్ఓ తుకారాం రాథోడ్...



**లక్ష్మీదేవిపల్లి ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన పక్షోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ లక్ష్మీదేవిపల్లి మండలం, యేదురుగడ్డలోని హేమచంద్రాపురం కుష్టు కాలనీ, సెయింట్ వినస్ హై స్కూల్ను సందర్శించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫోటో ముందు పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుష్టు వ్యాధి వల్ల కలిగే వికలాంగతలను నివారించే విధానం, కుష్టు రోగుల ఆరోగ్య సంరక్షణ, వ్యాధి సోకే కారణాలు మరియు ప్రభుత్వం అందిస్తున్న కుష్టు వ్యాధి సేవల గురించి వారికి అవగాహన కల్పించారు. కుష్టు రోగులకు సెల్ఫ్ కేర్ కిట్లు, ఎంసీఆర్ చెప్పులు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిదంగా యేదురుగడ్డ ఎస్టీ వినస్ హై స్కూల్ను సందర్శించారు. అలాగే సమతుల ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఈట్ రైట్ డ్రింక్ రైట్, సరైన చేతులు కడుక్కోవడం (సుమన్-కే విధానం) గురించి వివరించారు. రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని, అవి ఆరోగ్యానికి హానికరం కావచ్చని సూచించారు. జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవం గురించి కూడా అవగాహన కల్పించి, కృమినాశక మాత్రలు తీసుకోవడం పిల్లల ఆరోగ్యానికి అవసర మని తెలిపారు. ప్రభుత్వం సంవత్సరానికి రెండుసా ర్లు అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేస్తోందని, ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ స్వప్న, డిపిఎంఓ మోహన్, భద్రు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 10 (మనంప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పాఠశాల ఆవరణలో, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండ్కి సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణా నీళ్లను తీసుకుపోతున్న ఏపీ..

- ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నరు..?
- తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్, మనం ప్రతినిధి :** తెలంగాణకు దక్కాల్సిన నదీ జలాలను ఏపీ అప్పనంగా తన్నుకుపోతున్నదని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు మండిపడ్డారు. ఇది తెలిసిన కూడా తమకే పట్టనట్లుగా సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని ఆరోపించారు. తానేం కల్పితాలు, లేనివి చెప్పడంలేదని, పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ... ఎక్కడా కూడా ఇండెంట్లు లేవు?, బోర్డు అనుమతులు లేవు?.. పొరుగు రాష్ట్రం ఏపీ తనను అడిగేవాడు లేడని, ఇష్టారాజ్యంగా తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను దోపిడి చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. వారి దోపిడిపై తెలంగాణ ఇరిగేషన్ శాఖ కూడా కేఆర్ఎంబీకి లేఖ రాసిందన్నారు. వారి చేప్తున్న లేక్కల ప్రకారం 664 టీఎంసీలు అంటే 80 శాతం నీళ్లు ఏపీ వాడుకున్నదని హరీశ్‌రావు ఈ సందర్భంగా కుండబద్దలు కోట్టేశారు. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నడని ఆయన ప్రశ్నించారు. గత నెల జనవరి 28న తాత్కాలిక ఒప్పందం 66 :34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని, మరో రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుందని కేఆర్ఎంబీకి లేఖ రాసిందని గుర్తు చేశారు. ఏపీ దుశ్చర్యపై వెంటనే బోర్డు మీటింగ్ పెట్టాలని, ఏపీ నీటి దోపిడిని అపాలని జనవరి 28న లేఖ రాశారని, అదే నెల 31న ఈఎన్‌సీ కూడా రిటైర్ అయ్యారయ్యారు. ఈఎన్‌సీ రాసిన లేఖ ముఖ్యమంత్రికి తెలియదా? అని నిలదీశారు. అయితే, ఈఎన్‌సీ రిటెరయ్యాక అ పోస్టుకు వారం రోజుల దాకా పోస్టు నింపలేదని మండిపడ్డారు. లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే? ఓ వారం తర్వాత మీడియా ప్రశ్నిస్తే? అప్పుడు పోస్టు నింపిందన్నారు. సీఎం బోర్డు మెంబర్‌గా ఉన్నప్పటికి, ఆ పోస్టును ఎందుకు ఖాళీ పెట్టారు? మీకు వాటా కుదరలేదా..? లేకా మాట కుదరలేదా..? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు?.. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్ట(వా)దా.. ? అని హరీష్ రావు రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

**చంద్రబాబుకు... రేవంత్ గురుదక్షిణ..**

తెలంగాణ అవసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగానైనా మనం 34 శాతం వినియోగించుకోవాలి? కానీ, వినియోగించుకున్నది 20 శాతం వాటా.. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు. కృష్ణా జలాల వినియోగంలో బీఆర్ఎస్ పాలనతో పోల్చితే కాంగ్రెస్ హయాంలో ఎవర్ లోయెస్ట్ వాడుకున్నం అని ఇప్పటికే అనేక సార్లు చెప్పినట్లు ఆయన గుర్తుచేశారు. వరుసగా రెండు సంవత్సరాల్లో అతి తక్కువ కృష్ణా జలాలను వినియోగించి రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గురు దక్షిణ చెల్లిస్తున్నడని ఆయన దుయ్యబట్టారు. ఇక, ఈ ఏడాది 20 శాతం కూడా దాటలేదన్నారు. ముఖ్యమంత్రి వైఫల్యానికి ఇది నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రే ఈ రాష్ట్రం పాలిట శాపంగా తయారైండు. హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రి హక్కులను కాలరాస్తున్నడని అన్నారు.

**పాలన మీద పట్టు లేదు?.. పట్టింపు లేదు?..**

రేవంత్ రెడ్డి తీరు చూస్తుంటే?.. పాలన మీద పట్టు లేదు?.. పట్టింపు కూడా లేదని హరీశ్ రావు హితవు పలికారు. కేఆర్ఎంబీకి లేఖ రాసి మేం చెప్పిన ఏపీ నీటి వినియోగం వాస్తవం అని ఒప్పుకున్నారు. ఏపీ అడ్డగోలుగా నీళ్లు వాడుతున్నది అడ్డుకోమని ఇప్పుడు లేఖ రాశారు?. మేం ప్రశ్నించినప్పుడే మీరు నిద్ర లేచి బాధ్యతగా వ్యవహరించి ఉంటే తెలంగాణకు ఇంత నష్టం అవుతుండేనా..? అని హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎదో నామమాత్రంగా లేఖ రాయడం తప్పు?.. మీరు చేస్తున్నదేం లేదన్నారు. 664 టీఎంసీలు ఏపీ తీసుకుపోయిందని ఈఎన్‌సీ కేఆర్ఎంబీకి లేఖ రాస్తే, కేఆర్ఎంబీ రాసిన లేఖలో 555 టీఎంసీలు తీసుకుపోయిందని ప్రస్తావించింది. 100 టీఎంసీలు తక్కువ చేసి కేఆర్ఎంబీ చెబుతున్నది.. ఇక, అడగాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడగడు?.. హక్కులు కాపాడాల్సిన కేఆర్ఎంబీ ఏపీని ప్రశ్నించదు? అని హరీశ్ ఏద్దేవా చేశారు.

కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆర్ఎంబీ ఉన్నదని, రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పా?.. నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై ఎందుకు మాట్లాడరు..? కేఆర్ఎంబీని ఎందుకు నిలదీయరని హరీశ్ ప్రశ్నించారు.

**బీజేపీ, కాంగ్రెస్ ఉన్నఅ బంధం ఏమిటి..?**

బీజేపీ, కాంగ్రెస్ రెండూ కలిసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని హరీష్ రావు ఆరోపించారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నరని, బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉండొచ్చు.. కానీ, రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని హరీష్ రావు నిలదీశారు. బీజేపీ, కాంగ్రెస్ ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే స్పందించి ఏపీ నీళ్ల తరలింపును అడ్డుకోవాలని, క్యారీ ఫార్వర్డ్ విధానంలో పైనున్న శ్రీశైలంలో నీటిని ఆపి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. త్వరలో కేఆర్ఎంబీ ఆఫీస్‌ను ముట్టడిస్తామన్నారు. కేంద్ర మంత్రిని కలుస్తాం.. పార్లమెంట్‌లో గట్టిగా లేవనెత్తుతామని, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు 16 మంది ఉండి తెలంగాణ హక్కులను కాపాడటంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణకు దక్కాల్సిన నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ ఇంకా పోరాటం చేస్తునే ఉందని, 19 ప్లేసుల్లో బీఆర్ఎస్ టెలిమెట్రీలు పెడితే.. మిగతా 9 ప్లేసుల్లో పెట్టడంలో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యిందని హరీష్ రావు పేర్కొన్నారు.

మనం Manam Mahabubnagar మహబూబ్ నగర్

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకరించండి

## మంత్రి అచ్చన్నకు పొత్తూరి వినతి



నరసాపురం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): నరసాపురం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీకి తగినన్ని నిధులు కేటాయించాలని, రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపరిచేందుకు తగన చర్యలు తీసు కోవాలని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కోరుతూ మంగళవారం మంత్రి అచ్చెన్నాయుడును క్యాంపు కార్యాలయంలో అయినను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసాపురం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను రామరాజు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రైతులకు ఉపయోగకరంగా ఉండే పుంత రోడ్లు, లింకు రోడ్ల నిర్మాణం చేపట్టాలని, రైతు లకు మార్కెటింగ్ సౌకర్యాల మెరుగుదల, పశుసంవర్ధక రంగ అభివృద్ధి, పాడి పరిశ్రమల బలోపేతం, అర్బన్ బ్యాంకుకు నూతన కమిటీ నియామకం, గ్రామీణ ప్రాంతాల లో మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలపై పొత్తూరి రామరాజు మంత్రి అచ్చెన్నాయుడుతో విస్తృతంగా చర్చించారు. ఐదు సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, నాగిడి రాంబాబు పాల్గొన్నారు.

# జనసేన ముసుగులో పేదల ఇల్లు, దేవాలయాలు, కూల్చేందుకు కుట్ర

- రాష్ట్రంలో పేద ప్రజల్లో అలజడి సృష్టించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే యోజన
- అధికారులను, పేద ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న వైనం



పాలకొల్లు, ఫిబ్రవరి 10,మనం ప్రతినిధి: జనసేన పార్టీ ముసుగులో కొందరు వ్యక్తులు ఏపీ రాష్ట్రంలో పేద ప్రజలు, హిందూ సామాజిక వర్గం, ఇతర సమాజక వర్గంల మధ్య అలజడి, అల్లర్లు సృష్టించడానికి కొందరు వ్యక్తులు కుట్రకు తెర తీసినట్లు తెలుస్తోంది. కొందరు వ్యక్తులు జనసేన పార్టీకి చెందినవారము అని చెప్పుకుంటూ సమాచార హక్కు చట్టం ను, సుప్రీంకోర్టు చట్టాలను అడ్డంగా పెట్టుకుని పేద ప్రజల్ని టార్గెట్ గా చేసుకుని రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏపీ రాష్ట్రంలో ధనవంతులు పట్టణాల్లోనూ, గ్రామాల్లోను సొంత స్థలాల్లో సొంత ఇల్లు కట్టుకుని జీవిస్తుంటారు. అదే సొంత స్థలం కొనుక్కునే ఆర్థిక స్తోమత లేని అతిపేద వర్గానికి చెందిన అన్ని సామాజిక వర్గాల ప్రజలు లక్షలాదిమంది ప్రజలు ప్రస్తుతం ఏపీ రాష్ట్రంలో శతాబ్దాలు, దశాబ్దాల తరబడి నుంచి ప్రభుత్వానికి చెందిన ట్యాంకు పోరంబోకు చెరువులు గట్లు మీద గృహాలు నిర్వహించుకుని జీవనం సాగిస్తున్నారు. వీరిలో పలుకుబడి కల్గిన వారు పట్టాలు తెచ్చుకోగా కొందరికి లేవు. పట్టాలు తెచ్చు కోలేని ఇలాంటి పేద ప్రజలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుని సుప్రీంకోర్టు చట్టాలు, సమాచారం చట్టం అడ్డం పెట్టుకుని జనసేన పార్టీకి చెందిన వ్యక్తులుము అని చెప్పుకొని పట్టణ, పంచాయతీలలో పేద ప్రజల ఇల్లు తొలగించాలని అధికారులు ను డిమాండ్ చేస్తున్నట్లు విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఈ చట్టాలను అమలు చేయలేని అధికారులను వారి గతం లో స్కాములు బయట పెడతామని చెప్పి బెదిరించి వారిని ముప్పు తిప్పలు పెట్టడంతో వారంతా పేద ప్రజలను ఇబ్బంది పెట్టడానికి చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకడం లేదు. దీంతో పేద ప్రజలు లో అశాంతి, అలజడి రేగుతోంది. దీన్నికి న్యాయం చేయాలని కోరుతున్న ప్రజాప్రతినిధులను కూడా అధికారులు లెక్కచేయడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. పైగా కబ్జాలకు మద్దతు ఇస్తున్నారని ఆరోపించడంతో వారు కూడా పేద ప్రజలకు ఏమి సహాయం చేయలేని దుస్థితి నెలకొందని తెలుస్తోంది. దీన్ని బట్టే తెలుస్కోవచ్చు పరిస్థితి ఎంత దారుణం గా ఉందో.అదేవిధంగా ఇదే చట్టాలను అడ్డం పెట్టుకొని పేదల ఇల్లే కాకుండా, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు కూడా రాష్ట్రవ్యాప్తంగా తొలగించాలనికి తద్వారా ప్రజల్లో అల్లర్లు, అలజడులు సృష్టించడానికి కూడా కార్యాచరణ రూపొందించుకుంటున్నట్లు సమాచారం.

### ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విశ్వ ప్రయత్నం

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ భూముల పై నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి సులభంగా క్రమబద్ధీకరణ కలెక్టర్లచే చేస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వానికి పేద ప్రజలలో మంచి పేరు వస్తోంది. ఈ తరుణంలో ప్రభుత్వానికి ఈ విధంగా చెడ్డ పేరు రావడానికి జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు జనసేన పేరు చెప్పుకొని, సుప్రీంకోర్టు, సమాచార హక్కుచట్టం ఆయుధాలుగా చేసుకొని ప్రభుత్వ భూములు, ట్యాంక్ పోరంబోకు భూములు పై నివసిస్తున్న వారిని ఖాళీ చేయించాలని ముప్పుతెప్పులు పెట్టి అధికారులను, పేద ప్రజలను వేధిస్తున్నారు. ఇలా చేయని అధికారులును వారు గతంలో చేసిన స్కాములు బయటపెట్టి సస్పెండ్ చేయించడమే కాకుండా ఉద్యోగం ఊడిపోయేలా చేస్తామని భయపెడుతున్నట్లు సమాచారం.తద్వారా ప్రభుత్వాన్ని అస్థిర పర్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది.కూటమి ప్రభుత్వం లో చీలిక తెచ్చేటందుకు ఇదో ప్రయత్నం అని ప్రచారం.

### సీఎం, డిప్యూటీ సీఎం తక్షణమే ఆదుకోవాలి

ఒకవైపు పేద ప్రజలలో అలజడి, అశాంతి, అల్లర్లు సృష్టించడానికి, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి సుప్రీంకోర్టు, సమాచార చట్టం అడ్డం పెట్టుకుని కొందరు వ్యక్తులు జనసేన పార్టీ ముసుగులో చేస్తున్న ఈ దందా ను తక్షణమే యుద్ధ ప్రాతిపదికన అడ్డుకొని చర్యలు తీసుకుని పేద ప్రజలను ఆదుకోవాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ను పేద ప్రజలు కోరుతున్నారు.

### 2026 నుంచి చట్టాలు అమలు చేయాలి

ప్రభుత్వ భూములు, ట్యాంకు పోరంబోకు భూములు గట్లపై లపై నివసిస్తున్న వారికి, ఆయా పేదల కుటుంబాలకు రక్షణ కల్పించి, శాశ్వత దృవ పత్రాలు అందజేయాలని కోరుతున్నారు. కొందరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే టందుకు వీరు నివాసాలను తొలగించాలని కొందరు స్వార్థపరుల ప్రయత్నాలను తిప్పి కొట్టాలని కోరుతున్నారు.స్థలం స్వభావం కాకుండా ప్రభుత్వానికి గాని, ప్రజలకు గాని అభ్యంతరం లేని అన్ని నివాసాలను క్రమబద్ధీకరించి ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంలో కొందరు స్వార్ధపరులు వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టాలని కోరుతున్నారు.అదేవిధంగా సుప్రీంకోర్టు చట్టం 2026 నుంచి ఆక్రమణలు చేసే వారికి మాత్రమే వర్తింపజేసేలాగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి, అమలు దిశగా చర్యలు తీసుకోవాలని పేద ప్రజలు కోరుతున్నారు.

# శివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు



కాత్రేనికోన , ఫిబ్రవరి 10,మనం ప్రతినిధి : శివరాత్రికి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఫిబ్రవరి నెల 13,14, మరియు 15 తేదీలలో శ్రీశైలం కు ఉదయం 9.30, సాయంత్రం 5.30,6.15,6.45 గం.లకు మరియు రాత్రి 7.00 గం.లకు ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేస్తామని, వీటికి అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కలదనీ, ప్రయాణీకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అమలాపురం డిపో మేనేజర్ డి ఎల్ ఎన్ శర్మ తెలియజేశారు. అంతేకాకుండా శివరాత్రి సందర్భంగా ఈ నెల 15,16 తేదీలలో ఉదయం 5.00 గం.ల నుండి రాత్రి 7.00 గం.ల వరకు ప్రతీ గంటకు కుండలేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని తెలియజేశారు.

# విపక్షాల డైవర్షన్ పాలిటిక్స్ సాగవు

- అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు
- మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు ఫిబ్రవరి 10 మనం న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధిని, ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక విపక్ష నేతలు 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ మండిపడ్డారు. మంగళవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభించిందని, ప్రభుత్వంపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు. అయితే, ఈ మంచి పేరును సహించలేని వైకాపా నేతలు సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.ప్రతిపక్ష హోదా లేకపోయినా అత్యుత్సాహం ప్రదర్శిస్తూ, ఓదార్పు యాత్రల పేరుతో అశాంతిని సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. పరామర్శలకు వెళ్లేవారు బలప్రదర్శనలు చేయాల్సిన అవసరం ఏముందని, ఆ యాత్రల వల్లే సామాన్య ప్రజలు ఇబ్బంది పడటమే కాకుండా కొందరు ప్రాణాలు కోల్పోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ప్రభుత్వానికి సహకరించాలని, నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని వైకాపాకు సూచించారు. రేపటి నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలపై మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. 'నెల రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అవసరమైన కీలక చట్టాలను కూటమి ప్రభుత్వం రూపొందిస్తుందని' తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూనే అసెంబ్లీ సమావేశాల్లో చురుగ్గా పాల్గొంటానని, నిడదవోలు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, రాబోయే గోదావరి పుష్కరాల నాటికి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు సమీకరిస్తున్నామని వెల్లడించారు.

### విద్యాసంస్థలకు మంత్రి దుర్గేష్ స్ట్రాంగ్ వార్నింగ్

విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి దుర్గేష్ పాఠశాల, కళాశాల యాజమాన్యాలను హెచ్చరించారు. స్కూల్, కళాశాల బస్సుల నిర్వహణలో అలసత్వం వహిస్తే సదరు విద్యాసంస్థలను మూసివేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే సివిల్ చర్యలతో పాటు కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

# ఆ నిబంధన ఉద్యోగ భద్రతకు ముప్పు

- ఏపిటిఎఫ్ భీమవరం కార్యవర్గం



భీమవరం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులు పదవీవిరమణ వయసు రాకుండానే 33 ఏళ్ల సర్వీసు పూర్తిచేసుకుంటే ప్రజాప్రయోజనాల దృష్ట్యా పదవీవిరమణ చేయించే అధికారం నియామక అధికారికి ఉంటుందని నూతన సివిల్ ఏపీ సర్వీసెస్ పెన్షన్ నిబంధనలు-2026 ముసాయిదాలో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొనడంపై ఉద్యోగ, ఉపాధ్యాయలోకం ఆందోళన వ్యక్తం చేస్తోందని ఏపీటీఎఫ్-1938 పశ్చిమగోదావరిజిల్లా శాఖ గౌరవ అధ్యక్షుడు వీరవల్లి రమేష్, అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు హరికృష్ణ, రమణ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. గరిష్ఠ సర్వీసు 33 ఏళ్ల తర్వాత ఉద్యోగులను పదవీ విరమణ చేయించే నిబంధనపై స్పష్టత లేకపోవడం తో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని దీనిపై ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందించేందుకు సిద్దమయ్యాయని వారు తెలిపారు. దీర్ఘ కాలిక అనారోగ్యం, ఇతర కారణాల దృష్ట్యా ఎక్స్ ట్రా ఆర్డినరీ సెలవులు వినియోగించుకున్నప్పటికీ పెన్షన్ లో నష్టం జరగకుండా చూడాలని, గరిష్ట సర్వీసుపై పరిమితులు లేకుండా ముసాయిదాలో తగు మార్పులు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జీవిత బీమా చెక్కు అందజేత




కాత్రేనికోన, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జె బి వై) పథకం ద్వారా వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలు చెల్లించడం ద్వారా సహజ మరణం పొందిన ఖాతాదారునికి రెండు లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుందని కాత్రేనికోన స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జి బి వి రమణ తెలిపారు. కాత్రేనికోన మండలం ఉప్పూడి గ్రామానికి చెందిన పెయ్యల దుర్గా రావు ఇటీవల మరణించగా ఆయన భార్య భవానీ కి రెండు లక్షల రూపాయల బీమా చెక్కును శుక్రవారం మేనేజర్ అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ జీవిత బీమా, ప్రమాద బీమా పాలసీ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ మహేష్ బాబు,స్టేట్ బ్యాంక్ సిబ్బంది, కియోస్క్ బ్యాంక్ ఆపరేటర్లు పెయ్యల సురేష్ బాబు, పాలెపు సత్యానందం , మల్లాది రాంబాబు పాల్గొన్నారు.



# ఊరి బడిని కాపాడుకుందాం

కాత్రేనికోన, ఫిబ్రవరి 10(మనం ప్రతినిధి): ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ఊరుబడిని కాపాడుకుందాం, గోడ పత్రిక, కరపత్రాలను కాత్రేనికోన మండలం అభివృద్ధి అధికారి బి. రాజేశ్వరరావు మరియు మండల విద్యాశాఖ అధికారులు ఎం . వెంకటరమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారి గార్లు, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పట్ల యుటిఎఫ్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి బలోపేతం చేయడానికి యుటిఎఫ్ కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎంకే పేరి శెట్టి, రాష్ట్ర కౌన్సిలర్ జి పెద్దరాజు, మండల అసోసియేట్ అధ్యక్షులు ఎంమ్. సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎండి అబ్దుల్ సత్తార్, మహిళా అసోసి యేట్ జి సౌజన్య,ఏ శ్యామల, పి జగన్, షేక్ మస్తాన్ బాబా, కే రేణుకా ప్రసాద్, ఎన్ గోపాలకృష్ణ, ఎం శ్రీరామచంద్రమూర్తి.తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసాగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం



- తోట సీతారామలక్ష్మి

భీమవరం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): పేదల ఆరోగ్యమే మహాభాగ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని తెదేపా పోలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతా రామలక్ష్మి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందులతో ఉన్నవారికి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పేదలకు భరోసాగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థ సారథి మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, వార్డుల నుండి వచ్చిన దరఖాస్తులను ముఖ్యమంత్రి ఆర్థిక సహాయానికి తోట సీతారామలక్ష్మి సిఫార్సు ద్వారా నేటి వరకు సుమారు కోటి రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఈరోజు 44 మందికి 27 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్, ఏ.ఎం.సి చైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, ఇందు కూరి రామలింగరాజు, గంటా త్రిమూర్తులు, ఉప్పులూరి చంద్రశేఖర్, పామర్తి వెంకటరామయ్య, ఎండి షబీనా బేగం, చెరుకుపల్లి సంతోష్ కుమార్, యరకరాజు గోపాలకృష్ణ రాజు, అల్లూరి సుబ్రహ్మణ్యరాజు, పొత్తూరి బాపిరాజు నేదునూరి గంగాధర్ తిలక్, ఎండి షాభు, ఎండి నౌషాద్, మెంటే గోపి, పడమట సోమేశ్వరరావు, మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, కొయ్యలగడ్డ గణపతి, కోళ్ల సీతారాం, కోళ్ల నాగబాబు, గొల గాని రమేష్ చెరుకు తిరుపతిరావు, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తూట్ ఫిన్ కార్ప్ లిమిటెడ్‌తో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఎంఓయూ




రాజమండ్రి ఫిబ్రవరి 10 (మనం న్యూస్): భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా కంపెనీ హెచ్డీఎఫ్సీ లైఫ్ కేరళలోని తిరువనంతపురంలో ప్రధాన కార్యాలయం కలిగిన ముత్తూట్ పప్పచన్ గ్రూప్ (ముత్తూట్ బ్లూ) యొక్క ప్రధాన సంస్థ అయిన ముత్తూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా ముత్తూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్ కస్టమర్లు హెచ్డీఎఫ్సీ లైఫ్ యొక్క సమగ్రమైన గ్రూప్ మరియు వ్యక్తిగత జీవిత బీమా పరిష్కారాలను యాక్సెస్ చేయడానికి వీలు కలుగుతుంది. ఇందులో రక్షణ మరియు దీర్ఘకాలిక పొదుపు ఉత్పత్తులు ఉన్నాయి. వీటిలో వారి వారి అవసరాలకు అనుగుణంగా దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను చేరుకోవచ్చు. వీటిని ముత్తూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్ యొక్క 3750 కి పైగా శాఖల విస్తృత నెట్వర్క్ ద్వారా మరియు దాని డిజిటల్ ప్లాట్ఫామ్ ద్వారా అందించబడుతుందని హెచ్డీఎఫ్సీ లైఫ్ డైరెక్టర్ విభా పడాల్కర్ తెలిపారు. ముత్తూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్తో మా భాగస్వామ్యం '2047 నాటికి అందరికీ బీమా' అనే లక్ష్యాన్ని సాధించే దిశలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందన్నారు. ము త్తూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్ యొక్క విలువైన కస్టమర్లకు, ఇప్పటికే ఉన్న మరియు కొత్త, ప్రభావవంతమైన జీవిత బీమా పరిష్కారాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. ఇది వారి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి వీలు కల్పిస్తుంది. ఇంకా, మా ముత్తూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్ యొక్క టచ్పాయింట్లలోని బృందాలు.. వారి కస్టమర్లకు ఆనందదాయకమైన అనుభవాన్ని అందించడానికి డిజిటల్గా సాధికారత పొందేలా చేస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, దేశంలో జీవిత బీమా పరిధిని విస్తరించడానికి మరియు ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి మేము ఎదురు చూస్తున్నాము. అని అన్నారు. ముత్తూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్ డైరెక్టర్ షాజీ వర్గీస్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం 3,750 కి పైగా శాఖల పరిధి, డిజిటల్ ప్లాట్ఫారమ్లు, మిలియన్ల మంది వినియోగదారులతో మాకున్న సంబంధాలు మరియు హెచ్డిఎఫ్సి లైఫ్ యొక్క ఉత్పత్తి మరియు రిస్క్ నైపుణ్యాన్ని కలిపి భారతీయ కుటుంబాలకు అర్థవంతమైన రక్షణను అందిస్తాయని చెప్పారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేన్సర్ స్క్రీనింగ్ శిబిరం





నరసాపురం, ఫిబ్రవరి 10 (మనం న్యూస్): నరసాపురం లయన్స్ క్లబ్, ఫెమినా లయన్స్ క్లబ్ మరియు బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక టేలర్ హై స్కూల్ గ్రౌండ్ వద్ద ఉన్న జై రాజేంద్ర లయన్స్ సర్వీస్ సెంటరులో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వి.ఎస్ పాపారావు నాయుడు, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ మేకా శ్రీరామ్ సురేష్, నరసాపురం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొండపాటి చిట్టి బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా రిజిస్ట్రేషన్ చేయించుకోగా 70 మందికి ఆల్ట్రా సౌండ్ పరీక్షలు, 70 మందికి మామోగ్రఫీ పరీక్షలు, 150 మందికి పాప్స్మెర్ పరీక్షలు నిర్వహించగా 20 మందికి ఎక్సరే నిర్వహించడం జరిగిందని బసవతారకం ఇండో- అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు. ఈ ఉచిత స్క్రీనింగ్ శిబిరంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొండపాటి చిట్టిబాబు, సెక్రటరీ రంగినీడి భరణి, ట్రెజరర్ సలాది రామారావు, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, మాజీ ప్రెసిడెంట్ అందే రంగారావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ పిఎస్ఎన్ మూర్తి, సుంకర రమేష్, పులపర్తి ప్రతాప్, ఫెమినా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చెన్నా లక్ష్మి, సెక్రటరీ పిల్లి ఝాన్సీలక్ష్మి, ట్రెజరర్ రఘువాణి పాల్గొనగా బసవతారకం ఇండో- అమెరికన్ కేన్సర్ ఆసుపత్రి గైనకాలజీ విభాగానికి చెందిన వైద్యులు డాక్టర్ రేణుక, డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ సౌమ్య, డిఎంవో డాక్టర్ అబ్దుల్, రేడియాలజిస్ట్ డాక్టర్ ప్రభాకర్, వైద్య సిబ్బంది ఓదెమ్మ, వినోద, క్రిస్టమ్మ, స్వప్న, కృపమ్మ, భార్గవ్, ఆంజనేయులు, ప్రభాకర్, రవీందర్, అరవింద్ సమ్మక్క తదితరులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు.

## 12న దేశవ్యాప్త సమ్మె

**ఢిల్లీ, ఫిబ్రవరి 10 :** ఈనెల 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహించి తీరుతామని 10 కేంద్ర కార్మిక సంఘాలు సోమవారం ఉమ్మడి ప్రకటన వెలువరించాయి. ఈ సమ్మెలో కనీసం 30 కోట్ల మంది కార్మికులు పాల్గొంటారని ఆ సంఘాలు తెలిపాయి. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, దేశ వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల పద్ధతులను నిరసిస్తూ గత సంవత్సరం జనవరి 9న కూడా ఈ కార్మిక సంఘాలు దేశ వ్యాప్త సమ్మె నిర్వహించాయి. ''ఈసారి వచ్చే గురువారం నిర్వహించనున్న సమ్మెలో కనీసం 30 కోట్ల మంది పాల్గొంటారు. గత సంవత్సరం 25 కోట్ల మంది పాల్గొన్నారు'' అని ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్ పేర్కొన్నారు.

# పుస్తకం అందుబాటులో ఉందని నరవణె పోస్ట్

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**ఢిల్లీ, ఫిబ్రవరి 10 :** భారత సైన్య మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం ఇటీవల దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాసిన పుస్తకం సామాజిక మాధ్యమాల్లో అందుబాటులో ఉందంటూ నరవణె 2023లో పోస్ట్ చేశారని వెల్లడించారు. తన పుస్తకం సోషల్ మీడియాలో ఉందంటూ నరవణె 2023 డిసెంబర్లో ఎక్స్(అప్పుడు ట్విట్టర్) వేదికగా లింక్ పోస్ట్ చేశారని రాహుల్ పేర్కొన్నారు. ఆ లింక్‌ను ఫాలో అవ్వగా.. ఓ ఆన్‌లైన్ స్టోర్‌లో పుస్తకం లభించిందన్నారు. తాను నరవణెనే నమ్ముతున్నానని రాహుల్ తెలిపారు. అయితే, ఈ బుక్ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంపై ఇప్పటికే ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

**తాజా పరిస్థితి ఇది..**

పుస్తకంపై నెలకొన్న తాజా పరిణామాలపై సైన్యం మాజీ అధిపతి జనరల్ ఎం.ఎం. నరవణె స్పందించారు. నరవణె పుస్తకం ఒక్క కాపీ కూడా ఇంకా ప్రచురితం కాలేదని, అనధికారిక కాపీలు మాత్రమే ఉన్నాయని ప్రచురణ సంస్థ పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా చెప్పిన విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పుస్తకం ప్రస్తుత స్థితి ఇది అంటూ పేర్కొన్నారు.

**నరవణె పుస్తకం.. ఒక్క కాపీ కూడా పబ్లిష్ కాలేదు: పెంగ్విన్**

భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ ఎం.ఎం.నరవణె రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకంపై వివాదం కొనసాగుతోంది. ఈ బుక్ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంపై ఇప్పటికే కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా స్పందించింది. నరవణె పుస్తకం ఒక్క కాపీ కూడా ఇంకా ప్రచురితం కాలేదని వెల్లడించింది. అనధికారిక కాపీలు మాత్రమే ప్రచారంలో ఉన్నాయని తెలిపింది.

''నరవణె రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం ప్రచురణ హక్కులు కేవలం మాకు మాత్రమే ప్రత్యేకంగా ఉన్నాయి. ఈ బుక్‌ను ఇప్పటివరకు మేం ప్రింట్ చేయలేదు. డిజిటల్ ఫార్మాట్‌లోనూ అందుబాటులో లేదు. దీన్ని ఏ రూపంలోనూ మేం పంపిణీ చేయలేదు. బహిర్గతపర్చలేదు. ప్రస్తుతం ఈ బుక్ ప్రింట్, డిజిటల్, పీడీఎఫ్ రూపంలో పంపిణీలో ఉంటే గనుక.. అది పూర్తిగా మా సంస్థ కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుంది. వాటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి. దీనిపై మేం న్యాయపరంగా చర్యలు తీసుకుంటున్నాం'' అని పెంగ్విన్ స్పష్టం చేసింది.

ఈ పుస్తకం సోషల్ మీడియా వేదికలు, ఆన్‌లైన్ వార్తాసంస్థల ద్వారా ప్రచారంలో ఉండటాన్ని తీవ్రంగా పరిగణించిన ఢిల్లీ పోలీసులు సోమవారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రచురణకు ముందు రూపొందించిన పీడీఎఫ్ ప్రతి కొన్ని వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉందని తెలిసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే పెంగ్విన్ సంస్థ దీనిపై స్పష్టతనిచ్చింది. చైనా దళాలతో భారత బలగాల ఘర్షణకు సంబంధించి వివాదాస్పద విషయాలను ప్రస్తావిస్తూ నరవణె రాసిన ఈ పుస్తకానికి రక్షణ మంత్రిత్వశాఖ నుంచి ప్రచురణ




అనుమతి లభించలేదు. అయినప్పటికీ దీన్ని ఇటీవల ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభకు తీసుకురావడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పుస్తకాన్ని ప్రధానికి అందిస్తానంటూ రాహుల్ పేర్కొనడం సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగించింది.

## 17న భారత్‌కు ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ రాక



**ఢిల్లీ, ఫిబ్రవరి 10 :** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత్ పర్యటనకు రానున్నారు. ప్రధాని మోడీ ఆహ్వానం మేరకు ఫిబ్రవరి 17 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు ఆయన దేశంలో పర్యటిస్తారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య కుదిరిన 25 ఏళ్ల వ్యూహాత్మక రోడ్ మ్యాప్ 'హారిజన్-2047'లో భాగంగా విస్తృత చర్చలు జరపనున్నట్లు తెలిపింది. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించనున్నట్లు పేర్కొంది. ముంబయిలో జరిగే ఇండియా- ఫ్రాన్స్ ఇయర్ ఆఫ్ ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నేతలిద్దరూ ప్రారంభించనున్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత, పరిశోధన వంటి అంశాల్లో పరస్పర సహకారానికి సంబంధించి ఏడాది పొడవునా ఈ కార్యక్రమం కొనసాగనుంది. దీంతో పాటు ఫిబ్రవరి 19న ఢిల్లీ వేదికగా జరిగే ఏఐ సమ్మిట్‌లో మేక్రాన్ పాల్గొనున్నారు.

# ఫిబ్రవరి 4న పార్లమెంట్లో జరిగింది ఇది

## వీడియో షేర్ చేసిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

**ఢిల్లీ, ఫిబ్రవరి 10 :** లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోడీని చుట్టుముట్టేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్లాన్ చేసినట్లు ఇటీవల స్పీకర్ ఓంబిర్లా వెల్లడించిన విషయం తెలిసిందే. విపక్షాల నిరసనల దృష్ట్యా ప్రధానిని సభకు రావొద్దని సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఫిబ్రవరి 4వ తేదీన పార్లమెంట్లో కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఈవిధంగా చేసిన ఆందోళనలను, వారి అవమానకరమైన ప్రవర్తనను చూసి ఆ పార్టీ నేతలు గర్వపడుతున్నారని ఎద్దేవా చేశారు.

ఆ సమయంలో తమ ఎంపీలను తాము ఆపకపోయి ఉంటే అక్కడి పరిస్థితి చేయిదాటిపోయి ఉండేదని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. పార్లమెంట్ గౌరవం, పవిత్రతను కాపాడటానికి బీజేపీ ఎంపీలు సహనంతో ఉండాల్సివచ్చిందన్నారు. రిజిజు షేర్ చేసిన వీడియోలో కాంగ్రెస్ ఎంపీలు బ్యానర్ పట్టుకొని నినాదాలు చేస్తూ.. ప్రధాని సీటు వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీంతో ఆందోళనను విరమించుకోవాలని కేంద్ర మంత్రులు రిజిజు, గిరిరాజ్ సింగ్‌లు కాంగ్రెస్ మహిళా ఎంపీలను కోరినప్పటికీ వారు అక్కడి నుంచి కదలడానికి నిరాకరిస్తున్నట్లు అందులో కనిపిస్తోంది.ఫిబ్రవరి 4వ తేదీన లోక్‌సభ ప్రారంభమైన కొంతసేపటికే వాయిదా పడింది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ.. సమావేశం



జరుగుతున్న సమయంలో ప్రధాని మోడీని చుట్టుముట్టేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్లాన్ చేసినట్లు తనకు ముందే సమాచారం అందిందన్నారు. దీంతో ప్రధాని భద్రత దృష్ట్యా సమావేశానికి రావద్దని ముందుగానే ఆయనకు సూచించానన్నారు. నరేంద్ర మోడీ సభలో లేనప్పటికీ కాంగ్రెస్ ఎంపీలు ఆయన కుర్చీ వద్దకు వచ్చి ఆందోళన చేయడంతో సభను వాయిదా వేసినట్లు తెలిపారు.

# చర్చలొద్దు.. మా దేశంపై దాడి చేయండి

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను అభ్యర్థించి ఇరాన్ వ్యక్తి ఆత్మహత్య

**టెహ్రాన్, ఫిబ్రవరి 10 :** తమ దేశంతో అమెరికా చర్చలు జరపవద్దని కోరుతూ ఇరాన్‌కు చెందిన ఓ వ్యక్తి అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌ను అభ్యర్థించాడు. ఇరాన్‌పై అమెరికా దాడి చేయడమే సరైన మార్గమంటూ సామాజిక మాధ్యమాల్లో వీడియో విడుదల చేశాడు. అనంతరం ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.



బాధితుడిని బుషెహర్ నగరానికి చెందిన హక్కుల కార్యకర్త పౌరియా హమీదీగా గుర్తించారు. గతవారం అతడు 10 నిమిషాల వీడియోను విడుదల చేశాడు. అందులో అమెరికా ప్రభుత్వానికి పలు విజ్ఞప్తులు చేశాడు. ''ఈ వీడియోను మీరు చూసే సమయానికి నేను బతికి ఉండకపోవచ్చు. ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలను ఎంత ఘోరంగా అణచివేశారో అంతర్జాతీయ సమాజానికి తెలియాలి. ఇక్కడ మారణహోమం జరిగింది. దాదాపు 40వేల మందిని మా నాయకులు హత్య చేశారు. విదేశీ జోక్యం లేకుండా ఇరాన్ నాయకత్వాన్ని అడ్డుకోలేం. ఇప్పుడు మా నమ్మకమంతా అమెరికా మీదే. అలా కాదని ఇరాన్‌తో అగ్రరాజ్యం చర్చలు జరిపితే.. మమ్మల్ని మోసం చేసినట్లే. ఇరాన్తో సంప్రదింపులు వద్దు. మా దేశంపై దాడి చేయండి'' అని హమీదీ ఆ వీడియోలో అభ్యర్థించాడు.

అయితే, ఈ వీడియో ఎప్పుడు విడుదల చేశాడు.. హమీదీ ఎలా చనిపోయాడన్న దానిపై స్పష్టత లేదు. ఇటీవల ఇరాన్లో జరిగిన ఆందోళనలు తీవ్ర హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. నిరసనకారులను అణచివేసే క్రమంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే, ఇరాన్ మాత్రం మరణాలపై అధికారిక సంఖ్య ఏదీ చెప్పలేదు. మరోవైపు, ఒమన్ వేదికగా ఇరాన్, అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. అదే సమయంలో గల్ఫ్ ప్రాంతంలో అగ్రరాజ్యం మోహరింపులు కూడా భారీగానే ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# స్టార్మర్ నెత్తిన 'ఎప్‌స్టీన్' పిడుగు..

## యూకే ప్రధాని రేసులో షబానా

**లండన్, ఫిబ్రవరి 10 :** ఎప్‌స్టీన్ ఫైళ్ల వివాదం బ్రిటన్‌లో మరోసారి రాజకీయ సంక్షోభానికి దారితీసింది. ప్రధాని కీర్ స్టార్మర్ రాజీనామా చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఒకవేళ స్టార్మర్ వైదొలిగితే యూకే తదుపరి ప్రధానిగా ఎవరు ఎన్నికవుతారనే దానిపై చర్చ మొదలైంది. ఈ రేసులో మహిళా ఎంపీ షబానా మహ్మద్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. అదే జరిగితే బ్రిటన్ చరిత్రలోనే పాక్ మూలాలు ఉన్న తొలి ముస్లిం ప్రధానిగా షబానా నిలవనున్నారు.




**ఎవరీ షబానా..?**

షబానా మహ్మద్ ప్రస్తుతం స్టార్మర్ ప్రభుత్వంలో హోంమంత్రిగా కొనసాగుతున్నారు. 45 ఏళ్ల షబానా 2010 నుంచి బర్మింగ్హమ్ లేడీవుడ్ స్థానానికి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వృత్తిరీత్యా బారిస్టర్ అయిన ఆమె.. ఆ తర్వాత రాజకీయాల వైపు ఆసక్తితో లేబర్ పార్టీలో చేరారు. అనతికాలంలోనే పార్టీలో ఉన్నత పదవులకు చేరుకున్నారు.

తన పార్లమెంట్ కెరీర్‌లో షాడో క్యాబినెట్లో స్థానం సాధించారు. యూకేలో ప్రభుత్వ మంత్రిమండలి నిర్ణయాలను పరిశీలించడం కోసం ప్రతిపక్షం ఏర్పాటుచేసుకునే సొంత క్యాబినెట్‌ను షాడో క్యాబినెట్‌గా పిలుస్తారు. లేబర్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో షాబానా జస్టిస్ సెక్రటరీ, షాడో ఎడ్యుకేషన్ సెక్రటరీగా వ్యవహరించారు. 2025లో లేబర్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఆమె హోం మంత్రిగా బాధ్యతలు అందుకున్నారు.

బ్రిటన్‌కు వలసవచ్చిన పాకిస్థానీ దంపతులకు 1980లో షబానా జన్మించారు. లేబర్ పార్టీలో బలమైన నేతగా ఇప్పటికే ఆమెకు పేరుంది. ప్రస్తుత పరిస్థితుల్లో స్టార్మర్ వైదొలగాల్సివస్తే.. పార్టీ పగ్గాలు అందుకునేందుకు ఆమె సమర్థవంతమైన నాయకురాలని లేబర్ పార్టీ నాయకులు భావిస్తున్నారు. లైంగిక నేరాల నిందితుడు ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్న పార్టీ సీనియర్ నేత మాండెల్సన్‌ను అమెరికాలో రాయబారిగా నియమించిన ప్రధాని కీర్ స్టార్మర్ పదవీగండాన్ని ఎదుర్కొంటున్నారు. ఎప్‌స్టీన్ ఫైళ్ల వ్యవహారం వెలుగులోకి రాగానే మాండెల్సన్‌ను పదవి నుంచి తొలగించినా స్టార్మ్పై విమర్శలు ఆగడం లేదు. ఆయన రాజీనామా చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే, ఈ విషయంలో తాను చివరివరకు పోరాడుతానని ప్రధాని విశ్వాసం వ్యక్తంచేస్తున్నారు. ప్రధానిగా స్టార్మర్ బాధ్యతలు చేపట్టి ఏడాదిన్నరే అయింది.



## కాంగ్రెస్ నేతలపై.. అస్సాం సీఎం రూ.500 కోట్ల పరువునష్టం దావా

**డిస్పూర్, ఫిబ్రవరి 10 :** అస్సాంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఆరోపణలు తారస్థాయికి చేరాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఆయన కుటుంబీకులు దాదాపు 1200 బిఘాల భూమి ఆక్రమించారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీనిపై తీవ్ర అభ్యంతరం చేసిన సీఎం హిమంత బిశ్వ శర్మ.. తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలపై పరువునష్టం దావా వేసినట్లు వెల్లడించారు. ''కాంగ్రెస్ నేతలు ఇటీవల మీడియా సమావేశం ఏర్పాటు చేసి నాపై తప్పుడు, దురుద్దేశపూర్వకంగా, పరువుకు నష్టం కలిగించే ఆరోపణలు చేశారు. జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగొయ్‌లనుంచి రూ.500 కోట్ల నష్టపరిహారం కోరుతూ దావా వేశాను'' అని అస్సాం సీఎం పేర్కొన్నారు. అంతకుముందుకు కాంగ్రెస్ నేత గొగొయ్ మాట్లాడుతూ.. ఓ వర్గంపై ముఖ్యమంత్రి విద్వేష వ్యాఖ్యలు చేశారని అన్నారు.

**బీజేపీ నేతలపై ఫిర్యాదు..**

ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వ్యాఖ్యలు చేశారని రాష్ట్ర కాంగ్రెస్ ఆరోపించింది. ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో అస్సాం బీజేపీ పోస్టు చేసి వివాదాస్పద వీడియోను సర్క్యులేట్ చేస్తున్నారని పేర్కొంటూ గువాహటిలోని ఓ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

# చిన్నారుల మిస్సింగ్ కేసులు..

## 'సుప్రీం' కీలక ఆదేశాలు



**ఢిల్లీ, ఫిబ్రవరి 10:** తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా చిన్నారుల అదృశ్యం ఘటనల వెనుక ఏదైనా నెట్‌వర్క్ హస్తం ఉందా? రాష్ట్రస్థాయిలో ఏవైనా ముఠాలు పనిచేస్తున్నాయా? అనేది గుర్తించాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ ఘటనల వెనుక ఏదైనా ప్యాట్రన్ ఉందా? లేదా యాదృచ్ఛికంగా జరిగాయా? అనేది నిర్ధరించాలని సూచించింది. కిడ్నాపర్ల నుంచి రక్షించిన పిల్లలను ఇంటర్వ్యూ చేసి, వాటి వెనుక ఎటువంటి ముఠాలు ఉన్నాయో తెలుసుకోవాలని పేర్కొంది. ఈమేరకు అన్ని రాష్ట్రాల నుంచి డేటాను సేకరించాలని చెప్పింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేసింది.

కాగా కొన్ని రాష్ట్రాలు తప్పిపోయిన పిల్లల సమాచారం ఇస్తున్నాయని.. మరికొన్ని రాష్ట్రాలు మాత్రం ఈ డేటాను పంచుకోవడానికి నిరాకరిస్తున్నాయని కేంద్రం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ.. అవసరమైతే సమాచారాన్ని అందించని రాష్ట్రాల విషయంలో కఠిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. ఈ విషయంలో కేంద్రానికి సహకరించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సమాచారాన్ని సేకరించడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన అధికారిని నియమించాలని సూచించింది. అదృశ్యమైన పిల్లల కేసులను పర్యవేక్షించడానికి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న పోర్టల్‌లో అన్ని రాష్ట్రాల మిస్సింగ్ వివరాలను అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించింది.

# ఎప్‌స్టీన్ 'వైల్ డిన్నర్'లో మస్క్, జుకర్‌బర్గ్

**డిస్పూర్, ఫిబ్రవరి 10 :** అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణంలో నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించి మరిన్ని షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. యూఎస్ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఫైళ్లలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్, లింక్డ్‌ఇన్ సహ వ్యవస్థాపకుడు హాఫ్మన్, పేపాల్ సహ వ్యవస్థాపకుడు పీటర్ థేల్స్ వంటి ప్రముఖులు ఎప్‌స్టీన్ విందులో పాల్గొన్నట్లు ఉంది. ఈ పార్టీని 'వైల్డ్' అని పేర్కొంటున్న ఈ-మెయిల్స్‌ను ఎప్‌స్టీన్ తనకు తానే పంపించుకున్నట్లు ఆ పత్రాలు వెల్లడిస్తున్నాయి. ఫైల్స్ నుంచి బయటకు వచ్చిన ఫొటోలో ఎప్‌స్టీన్ నిర్వహించిన ఓ పార్టీకి హాజరైన



మస్క్, జుకర్‌బర్గ్ సహా ఇతర ప్రముఖులు పొడవైన డైనింగ్ టేబుల్ చుట్టూ ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే అందులో ఎప్‌స్టీన్ కనిపించలేదు. 2015, ఆగస్టు 3న ఈ ఫొటో తీసినట్లు అతడి మెయిల్లో ఉంది. ఈ విందు గురించి మొదట 2019లో ఓ పత్రిక ప్రకటించింది. అయితే ఎంఐటీ న్యూరో సైంటిస్ట్ ఎడ్ బాయ్డెన్ గౌరవార్థం రీడ్ హాఫ్మన్ ఈ పార్టీని నిర్వహించినట్లు పేర్కొంది. కాగా ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై ఇటీవల లింక్డ్‌ఇన్ సహ వ్యవస్థాపకుడు హాఫ్మన్ స్పందిస్తూ.. మసాచ్యుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నిధుల సేకరణకు సంబంధించిన సమావేశాల్లో తాను ఎప్‌స్టీన్ కలిశానని అంగీకరించారు. అయితే అతడు చేసిన నేరాలతో తనకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. మరోవైపు జుకర్‌బర్గ్ ఓ విందు కార్యక్రమంలో 2015లో ఎప్‌స్టీన్‌ను కలిశారని..ఆ పార్టీ తర్వాత మళ్లీ ఆయనతో ఎటువంటి సంప్రదింపులు జరపలేదని మెటా సైతం గతంలో వెల్లడించింది.

# అద్నాన్ సమీతో భోంచేయడం దేశ వ్యతిరేక చర్యే

## ఆర్ఎస్ఎస్ చీఫ్ భాగవత్‌పై కాంగ్రెస్ ఆగ్రహం

**ముంబయి , ఫిబ్రవరి 10 :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్.. ప్రముఖ గాయకుడు అద్నాన్ సమీతో కలిసి భోజనం చేయడంపై కాంగ్రెస్ పార్టీ సోమవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ వ్యతిరేక చర్యగా దీన్ని అభివర్ణించింది. అద్నాన్ సమీ తండ్రి అర్షద్ సమీఖాన్.. పాకిస్థాన్ వైమానిక దళంలో పైలట్‌గా పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. '1965లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన యుద్ధంలో అర్షద్ సమీ పాల్గొన్నాడు. పఠాన్‌కోట్ సైనిక స్థావరంపై జరిగిన దాడిలోనూ అతని పాత్ర ఉంది. అతడి కుమారుడైన అద్నాన్ సమీతో మోహన్ భాగవత్ భోజనం చేస్తున్నారు' అంటూ కాంగ్రెస్ ఎక్స్ వేదికగా విమర్శించింది. ఇలాంటి పనులు చేసి దేశానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్ ప్రశ్నించారు. కాగా, ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబయిలో నిర్వహించిన కార్యక్రమంలో భాగవత్‌తో కలిసి భోంచేస్తున్న ఫొటోలను అద్నాన్ సమీ ఎక్స్‌లో పంచుకున్నారు.



# జపాన్‌లో అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రం పునఃప్రారంభం

**టోక్యో, ఫిబ్రవరి 10 :** ప్రపంచంలోనే అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రమైన కాషివాజాకి-కరీవా ప్లాంట్‌ను జపాన్ సోమవారం పునఃప్రారంభించింది. గతంలో సాంకేతిక లోపం కారణంగా నిలిచిపోయిన ఈ కర్మాగారం తిరిగి విద్యుదుత్పత్తికి సిద్ధమైంది. 2011లో సంభవించిన భారీ భూకంపం, సునామీ కారణంగా ఫుకుషిమా ప్లాంట్లో ప్రమాదం సంభవించింది. దీంతో దేశవ్యాప్తంగా అణు విద్యుత్ కేంద్రాలను జపాన్ ప్రభుత్వం మూసివేసింది. ఆ తర్వాతి పరిస్థితుల్లో.. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భావించింది. 2050 నాటికి 'కార్బన్ న్యూట్రాలిటీ' సాధించడానికి, కృత్రిమ మేధ అవసరాలకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడానికి మళ్లీ అణుశక్తి వైపు మొగ్గు చూపుతోంది. ఈ నేపథ్యంలో కాషివాజాకి-కరీవా ప్లాంట్‌ను పునఃప్రారంభించడానికి జనవరిలో మొదటిసారి ప్రయత్నించారు. అయితే, మానిటరింగ్ అలారం మోగడంతో ఆ ప్రయత్నాన్ని తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది. ఈ కర్మాగారంలోని ఒక రియాక్టర్ సోమవారం



మధ్యాహ్నం 2:00 గంటలకు తిరిగి ప్రారంభమైనట్లు టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టీఈపీసీఓ) ఒక ప్రకటనలో తెలిపింది. వచ్చే నెలలో సమగ్ర తనిఖీ ముగిశాక ఈ ప్లాంట్లో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈ కర్మాగారంలో మొత్తం ఏడు రియాక్టర్లు ఉన్నాయి.

# నోటుకు..ఓటు..!



## జోరుగా ప్రతి ఇంటికి మద్యం పంపిణీ
## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
## ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్న వైనం



**తిరుమలగిరి ఫిబ్రవరి 10(మనం న్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటీలో ఎన్నికల మైక్ ప్రచారం సోమవారం తో ముగిసింది.ఇక డబ్బు,మద్యంతో అన్ని పార్టీలు ప్రచారం జోరుగా కొనసాగుతోంది. బయటకు ప్రశాంతంగా కనిపిస్తున్నా లోపల మాత్రం రాజకీయ వేడి పెరుగుతోంది. మందు, మాంసం, కూల్డ్రింక్ చీరల,డబ్బుల పంపిణీతో రాజకీయ రసవత్తరంగా నడుస్తుందని చర్చ ప్రజల్లో జోరుగా సాగుతోంది.

అధికార పార్టీ వర్సెస్ ప్రతిపక్ష బిఆర్ఎస్ అన్నట్టుగా ఎన్నికల సమరం ఉత్కంఠభరితంగా మారింది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అమలు చేస్తున్న వ్యూహం ఫలిస్తుందా? లేదా అధికార పార్టీ ఎంఎల్ ఎ మందుల సామేలు వ్యూహం ఫలిస్తుందా ఓటరు నోటా వినిపిస్తోంది.మున్సిపాలిటీ

చైర్మన్ పీఠమే లక్ష్యంగా ఈ రెండు పార్టీలు రకాల రాజకీయ వ్యూహాలను అమలు చేస్తోన్నారు. వార్డు స్థాయి నుంచి కీలక నాయకత్వం వరకు సమన్వయంతో ముందుకెళ్తూ మెజార్టీ సాధించాలనే దిశగా నాయకులు అడుగులు వేస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు అధికార పార్టీ వేగం పెంచినట్టు కనిపిస్తోందని,ప్రజల నోట మాటగా వినిపిస్తుంది.

ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో మెజార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తోన్నారు. ఏ ఓటర్లను తమ వైపు చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

నిశ్శబ్ద ప్రచారా జరుగుతున్న తిరుమలగిరిలో మాత్రం జరుగుతున్న రాజకీయ ఎవరు అంచనా వేయకుండా కనిపిస్తుంది. చివరి ఓటరు తీర్పు ఎవరి వ్యూహానికి తీర్పు ఇస్తారో అధికార పార్టీ పట్టు నిలుపుకుంటుందా? లేక ప్రతిపక్ష బిఆర్ఎస్ ఆశలు ఫలిస్తాయా? అన్నది బుధవారం సాయంత్రం వరకు అంచనా వేయవచ్చు. ఎన్నికల నియమావళి ఉన్నప్పటికీ, వాటిని నీరుగార్చే చర్యలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార యంత్రాంగం స్పందనపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికలు ఓటింగ్కు ముందు రోజే ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. చైర్మన్ పీఠం ఎవరి ఖాతాలో పడనుందోనన్న ప్రశ్నతో పట్టణమంతా రాజకీయ చర్చలతో హోరెత్తుతోంది.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కుటుంబానికి భరోసా

## బాధితురాలికి చెక్కు పంపిణీ చేస్తున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డి ఎం,బి ఎంలు



**పెన్ పహాడ్ ఫిబ్రవరి10 (మనం న్యూస్):** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తోనే కుటుంబాలకు భరోసా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం సతీష్ కుమార్ డి ఎం భరత్ కుమార్ సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ భరత్ కుమార్ అన్నారు మంగళవారం మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామంలో రైతు దొంతగాని నాగయ్య గత సంవత్సరం జులై 10న ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందగా మృతుడు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీకి గాను రూ. 21803 ప్రీమియం చెల్లించి పాలసీ తీసుకోవడంతో ఆయనకు నామినిగా ఉన్న భార్య దొంతగాని వెంకటమ్మకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా పథకం నుంచి వారి చేతుల మీదుగా రూ.11 లక్షల 48 వేల 878 చెక్కును ఆమెకు పంపిణి చేసి మాట్లాడారు లైఫ్ ఇన్సూరెన్స్ తో తమ జోనోపాదులు మెరుగుపరచుకోవచ్చునని తెలిపారు కుటుంబాల భవిష్యత్తుకు ఇన్సూరెన్స్ ఎంతో ఆదరణ, ఆధారంగా ఉపయోగపడుతుందని ప్రతి కుటుంబంలో లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకోవడం వలన కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు దోహదపడతారని తెలిపారు నేటి సమాజంలో అనేక ప్రమాదాలు పొంచి ఉంటున్నాయని జీవితాలపై గ్యారెంటీ ఉండటం లేదని ఇలాంటి సందర్భాల్లో ఇన్సూరెన్స్ చేయడం ప్రతి కుటుంబానికి ప్రతి సభ్యునికి అవసరమని తెలిపారు అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకో... తెలంగాణ అనే పోస్టర్ ను ఆవిష్కరించారు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే పేద విద్యార్థులకు రాష్ట్ర,జిల్లా,మండల స్థాయిలో ప్రోత్సాహక బహుమతులు తమ సంస్థ నుండి అందజేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఏజెంట్ దొంతగాని జ్యోతి, సిబ్బంది శ్రీను,రాజు,కృష్ణారావు, చందు, కిషోర్,ప్రశాంత్, రాము,సుధాకర్,సురేందర్,మృతుని కుటుంబ సభ్యులు వెంకటమ్మ,నరేష్, శ్రావణి, మాజీ ఉపసర్పంచ్ పుల్లెంల పాపయ్య,వివిధ పార్టీల నాయకులు దొంతగాని నాగయ్య,వీరబోయిన సైదులు, మామిడి నాగయ్య, దొంతగాని సైదులు, శ్రీనివాస్, రాంబాబు,రవి, ప్రసాద్, వైకుంఠాచారి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాదం కొరకు టెండర్లు



**మేళ్లచెరువు,ఫిబ్రవరి 10 మనం న్యూస్:** ఈనెల 15 నుండి 19వ తేదీ వరకు మేళ్ల చెరువులోని శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా, ఐదు రోజులు జాతరకు వచ్చే భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయుటకై,ఆసక్తి ఉన్నవారు టెండర్లు వేయాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్. శంబి రెడ్డి తెలిపారు. ఈనెల 11వ తేదీన దేవస్థానం ప్రాంగణం నందు షెడ్యూలు పొందాలని,12వ తేదీ టెండర్ షెడ్యూలు సమర్పించాలని, అదే రోజు సాయంత్రం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టెండర్ బాక్స్ ఓపెన్ చేసి, టెండర్ దారుని ఎన్నిక చేస్తారని ఆయన అన్నారు. దీనికిగాను మూడు లక్షలు డిపాజిట్ ఉంటుందని తెలిపారు.

# ఎన్నికల బందోబస్తు వేల సిబ్బంది అప్రమత్తం




**సూర్యాపేట, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి):** ఫిబ్రవరి 11వ తేదిన జిల్లాలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్న సిబ్బందికి పట్టణంలోని త్రివేణి పంక్షన్ హల్ నందు మంగళవారం విధులు నిర్వహణపై పోలీసు సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ తెలిపినారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లో రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. ఎన్నికల సామాగ్రి తరలించడంలో రూట్ మొబైల్ పోలీసు సిబ్బంది విధులు ముఖ్యమైనవి ఎన్నికల సామాగ్రికి పూర్తి భద్రత కల్పిస్తూ పోలింగ్ సామగ్రిని పోలింగ్ బూత్ లకు చేర్చడం, స్ట్రాంగ్ రూమ్ లకు తరలించడంలో అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న, ఇబ్బందులు వచ్చినా, ఎవరైనా గొడవలు పడినా, గుంపులుగా చేరినా సంభందిత స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందికి, రూట్ మొబైల్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి పేర్కొన్నారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ గారు సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వ యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ గారు కోరారు.ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ లు వెంకటయ్య, రాజశేఖర్, రామారావు, శివకుమార్, ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు, ఏఎస్ఐ లు, సిబ్బంది ఉన్నారు.

# ప్రజా సేవకే నా జీవితం

## సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గోపాల్ రెడ్డి శివస్వామి
## పుట్టినరోజు సందర్భంగా పోద్దటూర్ గ్రామానికి ఉచిత ఆటో సేవ



**చేవెళ్ల, ఫిబ్రవరి 10 (మనం న్యూస్):** సేవాభావమే తన జీవిత లక్ష్యంగా ముందుకు సాగుతున్న పులకండ్ల గోపాల్ రెడ్డి శివస్వామి తన పుట్టినరోజు సందర్భంగా పోద్దటూర్ గ్రామ ప్రజలకు ఒక అమూల్యమైన బహుమతిని అందించారు. గ్రామం నుంచి హైదరాబాద్ మెయిన్ రోడ్డు వరకు ప్రజలకు నిత్యావసరంగా ఉపయోగపడేలా ఉచిత ఆటో సేవను గ్రామానికి అంకితం చేస్తూ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.డిసెంబర్ నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వార్డు మెంబర్గా ఓటమి ఎదురైనప్పటికీ, దానికి కుంగిపోకుండా ప్రజల పట్ల తన బాధ్యతను మరింత బలంగా చాటుతూ ఈ సేవను ప్రారంభించడం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఓటమి రాజకీయ ప్రయాణాన్ని ఆపలేదని, ప్రజాసేవే తన అసలైన లక్ష్యమని గోపాల్ రెడ్డి శివస్వామి మరోసారి నిరూపించారు.ఈ ఉచిత ఆటో సేవ ద్వారా విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, రోజువారీ ప్రయాణికులు నేరుగా లబ్ధి పొందనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొనే రవాణా ఇబ్బందులు తగ్గడమే కాకుండా, అవసరాల కోసం పట్టణాలకు వెళ్లే వారికి ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

**ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి శివస్వామి మాట్లాడుతూ**

పదవులు శాశ్వతం కావు కానీ ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలు శాశ్వతం. నేను గెలిచినా, ఓడినా పోద్దటూర్ ప్రజల మధ్యే ఉంటాను. గ్రామ అభివృద్ధే నా ధ్యేయం. ఈ ఉచిత ఆటో సేవ గ్రామ ప్రజలకు కొంతైనా ఉపయోగపడితే అదే నా పుట్టినరోజు ఆనందం అని తెలిపారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా, స్వార్థరహిత సేవాభావంతో ముందుకు సాగుతున్న స్వామివారి ఈ గొప్ప మనస్సుకు పోద్దటూర్ గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలుతెలియజేశారు. అలాగే స్వామివారికి ఆయురారోగ్యాలు, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహా ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహా రెడ్డి,ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బండ నర్సింహా,మాజీ వార్డు సభ్యులు కవేలి రాంరెడ్డి,నట్టల రమేష్, నాని మల్లేష్,ల్యాగల హన్మంత్,నక్క వెంకటేష్,ఏనుగు సంజీవరెడ్డి,బొల్లారం వెంకట్ రెడ్డి,పులకండ్ల రఘుపతి రెడ్డి, బొల్లారం మోహన్ రెడ్డి,పట్నం మోహన్ రెడ్డి, మేకల గోపాల్ రెడ్డి,వినోద్ కుమార్,,మేకల రఘుపతి రెడ్డి,కవేలి రమణారెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యులు జంగారెడ్డి,ఎనికెపల్లి మాణిక్యం, లస్కర్ మ ల్లారెడ్డి,కోలన్ మల్లారెడ్డి,పులకండ్ల లింగారెడ్డి, నాని రత్నం,బూడుద్దుల నవీన్ కుమార్, పట్నం రాజిరెడ్డి,గద్య మహేందర్, బొల్లారం జంగారెడ్డి,చాకలి వెంకటేష్, సురకంటే మల్లా రెడ్డి మల్కాపురం యాదయ్య, మల్లేష్,స్వామి, మల్లయ్య స్వామి, మహేందర్ రెడ్డి,బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్లో ఎన్నికల ఏర్పాట్ల పూర్తిస్థాయిలో పరిశీలన

- ఎన్నికల సామగ్రి పంపిణీపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి
- కొల్లాపూర్లో మున్సిపల్ ఎన్నికల సన్నాహకాలను పరిశీలించిన
- పోలింగ్కు వచ్చిన సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్






**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 10 (మనం బ్యూరో):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం నాగర్కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి అందజేస్తున్న పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు చేశారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 సందర్భంగా కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డుల పోలింగ్ ఏర్పాట్లలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. లైటింగ్, టాయిలెట్లు, త్రాగునీరు, భోజన ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు సరైన స్థితిలో ఉన్నాయో లేదో సరిచూసుకున్న తర్వాతే పోలింగ్ సిబ్బందికి అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సామగ్రి తరలింపు సమయంలో పోలీస్ ఎస్కార్ట్ వాహనం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. పోలింగ్ అధికారులకు అందజేస్తున్న మెటీరియల్ను స్వయంగా పరిశీలించి, పంపిణీ ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత అన్ని ఏర్పాట్లను మరోసారి నిర్ధారించుకోవాలని తెలిపారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సక్రమంగా అందేలా చూడాలని చెప్పారు. పోలింగ్ సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మెటీరియల్ సమయానికి అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక డెస్కులను కలెక్టర్ పర్యవేక్షించారు. పీఓ, ఓపీఓలతో కూడిన బృందాల హాజరును సమీక్షించారు. ఆలస్యం లేదా అయోమయం తలెత్తకుండా సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, పోలింగ్ కేంద్రాల్లో భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, త్రాగునీరు, విశ్రాంతి గదులు, వైద్య అత్యవసర సదుపాయాల లభ్యతపై కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు తెలియ జేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులతో పాటు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# హైకోర్టు వద్ద చేవెళ్ల న్యాయవాదుల నిరసన




- స్వప్న హత్యపై తక్షణ న్యాయం చేయాలి

**చేవెళ్ల, ఫిబ్రవరి 10(మనం న్యూస్):** అడ్వకేట్ స్వప్న హత్యపై తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చేవెళ్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు, సంగారెడ్డి బార్ మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గారి పిలుపుతో హైకోర్టు వద్ద నిరసన చేపట్టారు. కేసును వేగవంతంగా దర్యాప్తు చేసి, హైకోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకం మరియు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి పోలీస్ భద్రత కల్పించడం, వివాదాస్పద భూములను నిషేధిత జాబితాలో చేర్చడం, నిర్లక్ష్యానికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ను వెంటనే అమలు చేయాలని కూడా స్పష్టంగా కోరారు. ఈ నిరసనలో చేవెళ్ల న్యాయవాదులతో పాటు తెలంగాణ న్యాయవాదుల ఫెడరేషన్ సభ్యులు, బార్ కౌన్సిల్ కంటెస్టింగ్ మెంబర్లు హైకోర్టు న్యాయవాదులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఎన్నికల సజావుగా జరుగుటకు ప్రజలు సహకరించాలి
- ఉదయం 7.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఎన్నికలు
- ఏదేని గుర్తింపు కార్డుతో పోలింగ్ బూతుకు రావాలి
- ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట, ఫిబ్రవరి 10 (మనం ప్రతినిధి):** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉదయం 7.00 గంటల నుండి పోలింగ్ ప్రారంభం అయి సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 11వ, తేది (బుధవారం) రోజున ఎన్నికల జరుగనున్న సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకు నేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చే సమయంలో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి అనగా ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటో కూడిన పోస్టు ఆఫీసు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్ పోర్టుతో జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, దివ్యాంగుల గుర్తింపు కార్డు అలాగే అధికారిక గుర్తింపు కార్డులు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఓటు హక్కును నూరు శాతం వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పాటును అందించాలన్నారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 141 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 446 పోలింగ్ అధికారులు, 446 ఏపీఓ, 1340 ఓపిఓ లను ఏర్పాటు చేసినట్లు స్పష్ట చేశారు.ఎన్నికల సజావు నిర్వహణకు 51 మంది జోనల్ అధికారులు, 46 మంది రూట్ అధికారులు నియమించామన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్ఎస్ టీ, 15 ఎఫ్ ఎస్ టీ, 7 వీవీటి, ఏటి 7బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోటీదారుల వ్యయ నియంత్రణకు 5 గురు ఏఇఓ లు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. 55 మంది మైక్రో అబ్జర్వార్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 46 బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లు జనరల్ అబ్జర్వర్ పాండదాస్ తో కలిసి ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, కౌంటింగ్ సెంటర్ను పరిశీలించారు.వీరి వెంట ఆర్డిఓ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**ములుగు,ఫిబ్రవరి 10(మనం ప్రతినిధి):** ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఏటూరునాగారం గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కేవైసీ గురించి తగిన సమాచారం ఇస్తూ సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వాకథాన్ (నడక) నిర్వహించారు. ఇందులో జయప్రకాష్ లీడ్ బ్యాంకు జిల్లా అధికారి, రేణుక, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## హెల్మెట్ శిరస్సుకు రక్ష



- మంగపేట ఎస్సై తిరునగరి వెంకట రంగయ్య సూరి

**మంగపేట, ఫిబ్రవరి 10(మనం ప్రతినిధి):** హెల్మెట్ లేని, సీటు బెల్టు లేని ప్రయాణం నేరం, నిదానమే ప్రధానం అతి వేగం ప్రమాదకరం, ఇలాంటి పాత సూక్తులను పక్కన పెట్టి పోలీస్ శాఖ హెల్మెట్ పెట్టుకో గిఫ్ట్ పట్టుకో అనే సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంగపేట ఎస్సై తిరునగరి వెంకట రంగయ్య సూరి వాహన చోదకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ వాహన చోదకులు రోడ్డు భద్రత నియమావళిని పక్కన పెడుతున్నారు పోలీసులు వాహనాలపై చాలన్లు విధించిన కేసులు నమోదు చేసినా చెవి పెడన పెడుతున్నారు. హెల్మెట్ ధరించడం శిరస్సుకు రక్ష అదే మీ కుటుంబానికి శ్రీరామరక్ష అని మరో మారు వాహనదారులకు తెలియ చెప్పాలన్న ఉద్దేశంతో ఇలాంటి వినూత్న ఆలోచన చేయడం ఫ్రెండ్లీ పోలీసులుగా మా బాధ్యత దీనిలో అసలు విషయం ఏమిటంటే హెల్మెట్ పెట్టుకో గిఫ్ట్ పట్టుకో అనే దానిలో గిఫ్ట్ (బహుమతి) అంటే మీరు సురక్షితంగా ఇంటికి చేరడమే మీ కుటుంబానికి మీరిచ్చే పెద్ద బహుమతి గా భావించాలని అన్నారు.

## రాష్ట్ర స్థాయిలో గిరిజన విద్యార్థుల ప్రతిభ




**హనుమకొండ, ఫిబ్రవరి 10(మనంన్యూస్):** రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. హనుమకొండలోని వికాస్ నగర్లో గల కౌటిల్య స్కూల్లో చదువుతున్న ఇద్దరు గిరిజన విద్యార్థులు అబాకస్లో ప్రతిభ చూపారు. ఇందులో రెండవ తరగతి చదువుతున్న లావుడియా సంజీవ్ మరియు ఐదవ తరగతి చదువుతున్న శ్రీమంతు నాయక్ లు హైదరాబాదులో నిర్వహించిన విశ్వం ఎడ్యుకేట్ అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అవార్డులను సాధించారు. ఇందులో ఎల్. సంజీవ్ జీనియస్ అవార్డు సొంతం చేసుకోగా,శ్రీమంత్ రైజింగ్ స్టార్ అవార్డును అందుకున్నారు. చిన్న సంస్థగా ప్రారంభమై కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ఎదుగుతూ పిల్లలను ప్రయోజకులను చేస్తూ చిన్నపిల్లల్లోని ప్రతిభను వెలికితీస్తూ వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న కౌటిల్య యాజమాన్యం ప్రిన్సిపల్ శాలిని కి, డైరెక్టర్ వర్మ కి కరస్పాండెంట్ అశోక్ రెడ్డి, గిరిజన సంఘం తరఫున అభినందనలు తెలిపారు. ఇంత చిన్న వయసులో ఇంతటి ఘనత సాధించినందుకు చిన్నారులను ప్రత్యేకించి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న నాయక్, రమేష్ నాయక్ సరోజ బాయ్ జిల్లా అధ్యక్షులు పల్లంకొండ శ్రీకాంత్ డీజే లాలూ కవిత కర్ణాకర్ ఆనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.

## సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవాలు విజయవంతం చేయాలి

- ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి
- ఈ నెల 15 నుంచి 17 వరకు జాతర నిర్వహణ
- భక్తుల నుంచి ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు,ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి:** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహ శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి,ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవోలతో కలిసి ఆయా శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు. మహ శివరాత్రి జాతర సందర్భంగా పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు మహ శివరాత్రి మహోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మేడారం జాతర విజయవంతంలో పోలీసుల పాత్ర కీలకం

- బడాఖానా నిర్వహించిన ములుగు ఎస్పీ

**ములుగు, ఫిబ్రవరి 9మనం ప్రతినిధి :** మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా శాంతియుతంగా విజయవంతం చేసినందుకు గాను జిల్లా పోలీసు బలగానికి కృతజ్ఞతగా ములుగు జిల్లా పోలీసు అధికారి కేకాన్ సుధీర్ రామనాథ్ బడాఖానా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జాతరను నిర్వహించే బాధ్యత దక్కడం అదృష్టంగా భవిస్తున్నట్టు తెలియచేసారు. హోంగారడ్స్ స్థాయి నుండి ఎస్పీ స్థాయి వరకు ప్రతి అధికారి, సిబ్బంది జాతర నిర్వహణలో చూపిన అంకితభావం, కష్టపడి చేసిన సేవలను ప్రశంసించారు. మేడారం జాతర విధుల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బెటాలియన్ పోలీసు బలగం చేసిన సేవలు అమూల్యమైనవని పేర్కొంటూ, వివిధ జోన్లు, సెక్టార్లలో విధులు నిర్వహించిన ప్రతి పోలీసు సిబ్బందికి, ముఖ్యంగా జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బడాఖానా అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పలువురు పోలీసు సిబ్బంది నృత్యాలు, పాటలు ప్రదర్శించి అందరినీ అలరించారు. అనంతరం ఎస్పీతో కలిసి పోలీసులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, ఏఎస్పీ ఎటూరునాగారం మనన్ బట్, డీఎస్పీ ములుగు రవీందర్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఐలు, ఎస్ఐలు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కప్ పోటీలు




**ములుగు, ఫిబ్రవరి 10(మనంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ ఎడిషన్ సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ములుగు జిల్లా యువజన క్రీడల అధికారి రామ్మోహన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు 9వ తేదీ 10వ తేదీ రెండు రోజులపాటు జాకారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల గ్రౌండ్ వేదికగా నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు రోజులపాటు 28 అంశాల క్రీడా పోటీలలో సుమారు 1100 మంది పైచిలుకు క్రీడాకారులు పాల్గొన్నారు అని తెలిపారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. క్రీడా పోటీలలో గెలుపొందిన మరియు పాల్గొన్న క్రీడాకారులకు మెడల్స్, షీల్డ్స్ లతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు రెడ్డి, ఎస్ జి ఎఫ్ ఐ సెక్రటరీ బి వేణు, ఐ టి డి ఏ స్పోర్ట్స్ ఆఫీసర్ ఆదినా రాయణ, కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బు పిడి మల్లయ్య , పీటిలు కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

- తహసీల్దార్కు మెమోరాండం అందజేత

**ములుగు,ఫిబ్రవరి 10మనం ప్రతినిధి :** మండల పరిధిలోని చింతకుంట, నిమ్మగూడెం, తిమ్మాపురం, కేశపురం ముసలమ్మ తోగ, కన్నయ్ గూడెం , వాగొడుగూడెం, లక్ష్మీ నరసింహపూర్, సంగంపల్లి పరిధిలోని గ్రామాల సమస్య మీద స్థానిక ఎమ్మార్వో ఫారెస్ట్ ఆఫీసర్లకు మీమొరండం ఇవ్వడం జరిగింది ఇందులో 30 మంది పాల్గొన్నారు. పోడు భూములకు పట్టాలు కావాలని ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలని కందకాలు తీయడం ఆపాలని ఎమ్మార్వోతో మాట్లాడితే అది మా పరిధి కాదు మనకు సంబంధం లేదని చెప్పడం జరిగింది అలాగే అదే బృందం స్థానిక రేంజర్ మెమోరడం ఇవ్వాలని రావడంతో రేంజర్ లేకపోవడం వల్ల స్థానికంగా ఉన్నటువంటి అధికారులకు ఇచ్చి రేంజర్ తో ఫోన్లో మాట్లాడడం జరిగింది సానుకూలంగా స్పందించారు.



మెమోరాండం ఇచ్చిన తదనంతరం ఆరు గ్రామాల ప్రజలతోని సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశానికి కామ్రేడ్ మధ్యల వెంకటేశ్వర్లు అధ్యక్షతన కామ్రేడ్ మొగిలిచర్ల వీరస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని మన పోడు భూములకు పట్టాలిస్తారని నమ్మకాలు లేవు మన పోరాటం ద్వారానే సాధించుకోవాలి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలతోని ప్రజలను మోసం చేసింది వారు ఇస్తామన్న పోడు భూముల పట్టాలు ఇంతవరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ పేరుకే పట్టాలిస్తామని పోడు రైతులపై దాడులు చేస్తున్నారు కాబట్టి మనమందరం ఐక్యంగా పోరాటం చేసి సాధించుకోవాలని అన్నారు. ఫారెస్ట్ అధికారులను కలిసి మాట్లాడిన ఒక మనిషికి ఎన్ని ఎకరాలు ఉండాలి పట్టా అనే మాటలు మాట్లాడుతూ ప్రజల్ని పక్క తోవ్వబట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఐక్యంగా ఉండి పెద్ద ఎత్తున ఆందోళన చేసి మనం మన సమస్యలు పరిష్కరించుకోవాలని కొన్ని గ్రామాలలో తాగునీరు లేదు రోడ్ సౌకర్యం లేదు విద్యుత్ దీపాలు లేవని వివరించడం జరిగింది ఆదివాసి గ్రామాలైతే అధ్వానమైన పరిస్థితి ఉన్నది అని మాట్లాడడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు కామ్రేడ్ సరిత కామ్రేడ్ రాంబాబు కామ్రేడ్ సుధాకర్ కామ్రేడ్ పద్మ కామ్రేడ్ ఆదిలక్ష్మి కామ్రేడ్ దేవమ్మ కామ్రేడ్ సుగుణ కామ్రేడ్ పార్వతి పాల్గొన్నారు.

## అశోక్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ విద్యార్థి సేన క్రికెట్ టోర్నమెంట్

**హన్మకొండ, ఫిబ్రవరి 10(మనంన్యూస్):** కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ బంజారా విద్యార్థులు, సేవాలాల్ సేన క్రికెట్ టోర్నమెంట్ , అథ్లెటిక్స్ పోటీలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, ప్రొఫెసర్ మల్లారెడ్డి, ప్రొఫెసర్ రమేష్ నాయక్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ విద్యార్థులలో శక్తి నైపుణ్యాన్ని అలాగే క్రీడారంగంలో ప్రపంచాన్ని చాటే విధంగా కాకతీయ యూనివర్సిటీ ముందుండాలన్నారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను విద్యతోపాటు అన్ని పాటలు అన్ని రంగాలలో పాల్గొని ఆరోగ్యంగా జీవించి యూనివర్సిటీకి మంచి పేరు నైపుణ్యాన్ని తీసుకురావాలని ప్రొఫెసర్ మల్లారెడ్డి పేర్కొన్నారు. సేవాలాల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బంజారా విద్యార్థి పాటుపడాలని ప్రొఫెసర్ రమేష్ నాయక్ ఆకాంక్షించారు. ఇంత ఘనంగా కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని క్రీడలను ఏర్పాటు చేయడంలో బంజారా విద్యార్థుల ఉత్సాహాన్ని కొనియాడారు. గిరిజన విద్యార్థులతో పాటు యూనివర్సిటీలో చదువుతున్న వివిధ డిపార్ట్మెంట్ల విద్యార్థులు ఈ సేవాలాల్ టోర్నమెంట్లో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని, విద్యతో పాటు విజ్ఞానాన్ని, సోదర భావాన్ని పెంపొందించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ దాదాపు 32 విభాగాలను చెందిన విద్యార్థులు, గిరిజన సంఘం నాయకులు, పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మూడవ శ్రీను, వెంకన్న, సచిన్, నరేష్, సంతోష్ , చరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పుష్కర ఘాట్లపై నివేదిక ఇవ్వండి



- గోదావరి నది పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సమీక్ష సమావేశం
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు, ఫిబ్రవరి 10,మనం ప్రతినిధి:** పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. జూలై 2027లో నిర్వహించనున్న గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని గోదావరి నది పుష్కర ఘాట్లైన ముళ్ళకట్ట, రామన్నగూడెం, మంగపేట, వెంకటాపురం ప్రాంతాల్లో ఉన్న ఘాట్ల వివరాలు, అక్కడ చేపట్టవలసిన పనులపై సమగ్ర సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గోదావరి నదీ తీర ప్రాంతంలో పుష్కరాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పుష్కర ఘాట్లను ఫీల్ విజిట్ చేసి పూర్తి నివేదికతో తదుపరి సమావేశంలో చర్చించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఫైర్ అధికారి, నీటిపారుదల శాఖ, వైద్య, పర్యాటక శాఖ, ఆర్డబ్ల్యూఎస్, డీపీఆర్ఓ, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



- ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి

**కుక్కునూరు, ఫిబ్రవరి 10 ( మనం న్యూస్):** పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు చెయ్యాలని చట్టసభలో ప్రశ్నిస్తాను అని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి అన్నారు. మంగళవారం నాడు మండలంలోని విద్యాసంస్థలను పర్యటించి 2024 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో ఓటు వేసి శాసన సభకు పంపించినందుకు గాను ఉపాధ్యాయులు, అధ్యాపకులు అందరికి కృతజ్ఞతలు తెలియజేయాలని ఉద్యేశంతో కృతజ్ఞత పర్యటన పేరుతో మండలంలో తిరిగి పలు సమస్యలను కూడ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు అనుబంధం లారీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయడంలో లోటు జరుగుతుంది. కాంటూర్ తో సంబంధం లేకుండా మండలం మొత్తాన్ని యూనీట్గా తీసుకుని 2023 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని, తరిలించేనాటికి 18 సంత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మరో పక్క ముంపు పేరుతో మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులు కేటాయింపు చేయకుండా అభివృద్ధి చేయకుండా పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు. మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిద్రించడానికి కానీ,మరుగుదొడ్లు కానీ,స్నానం చేయడానికి కానీ సరిపడా వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని పాఠశాలలో త్రాగడానికి మంచినీళ్లు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారు, విటిపైన శాసన సభలో ప్రశ్నిస్తాను అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అనుకూలంగా ఉన్న 29 కార్మిక చట్టాలను,ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి, కార్మికుల శ్రమ దోపిడీకి, పెట్టుబడి దారులు, కార్పొరేట్ సంస్థలకు ఉపయోగ పడతాయి కానీ,కార్మికులకు తీవ్రమైన నష్టం చేస్తుందని మండిపడ్డారు. కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలని,ఈ సమ్మెకు పిడిఎఫ్ గా మద్దతు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బానారి బాలకృష్ణ, కె.వి.పి.ఎస్ నాయకులు కోట మోహన్ రావు, లారీ యూనియన్ కార్యదర్శి మహమ్మద్ వలిపాషా, గిరిజన సంఘం మండల కార్యదర్శి పట్ల లక్ష్మయ్య, లారీ యూనియన్,సిఐటియు నాయకులు, కారం రమేష్,ఓగిరాల నాగరాజు, మహేష్,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



- సింగరేణి విశ్రాంతి కార్మికుల పిలుపు

**హనుమకొండ, ఫిబ్రవరి 10(మనంన్యూస్):** మార్చి 2026 లో జరుగు పెన్షనర్ల ధర్నాకు హాజరై విజయవంతం చేయాలని సింగరేణి విశ్రాంతి కార్మికుల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రతినెల ఒకసారి సమావేశం జరుపుకోవడం అందరూ కలుసుకోవడం ఆరోగ్యానికి మరియు మానసికంగా బాగుంటుంది అని చెప్పారు. బొగ్గు గని కార్మికుల పెన్షన్ పెంచాలని మరియు సిపిఆర్ఎంఎస్ గ్రాంట్ ను 20 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. బొగ్గు గాని కార్మికుల శ్రమ వల్ల దేశానికి విద్యుత్తు మరియు వెలుగులు వస్తున్నాయని అటువంటి వారికి న్యాయం చేయాలని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలను కోరారు. బొగ్గు గని కార్మికుల పెన్షన్ను వేజ్ బోర్డులో కలపాలని డిమాండ్ చేశారు.మార్చిలో జరుగు ధర్నా విజయవంతం చేయాలని అందరు పాల్గొనాలని కోరారు. నలబాల దామోదర్ కోశాధికారి మాట్లాడుతూ మనము మార్చి 10వ తేదీన జరుగు సమావేశంలో వృద్ధుల రక్షణ చట్టం 2007 గురించి వివరించడానికి హెల్పేజ్ ఇండియా నుండి శ్యామ్ అంగీకరించారు. ఆరోజు అందరూ సమావేశమునకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి 60 మంది పైగా పెన్షనర్లు హాజరై విజయవంతం చేశారు. ఈ సమావేశానికి సి హెచ్. సదానందం, రాజిరెడ్డి, రామ్మూర్తి, హాసన్, గడ్డం వెంకటేశ్వర్లు, రమేష్ కుమార్,ముఖ్య కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# న్యూజిలాండ్ ఓపెనర్ల ఊచకోత..

టీ20 వరల్డ్‌కప్ 2026లో న్యూజిలాండ్ జట్టు వరుస విజయాలతో దూసుకుపోతుంది. తొలి మ్యాచ్లో ఆఫ్ఘనిస్తాన్పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన ఈ జట్టు.. తాజాగా యూఏఈపై 10 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ లో యూఏఈ నిర్దేశించిన 174 పరుగుల లక్ష్యాన్ని ఓపెనర్లే ఊదేశారు.

ఫిన్ అలెన్ (50 బంతుల్లో 84 నాటౌట్; 5 ఫోర్లు, 5 సిక్సర్లు), టిమ్ సీఫర్ట్ (42 బంతుల్లో 89 నాటౌట్; 12 ఫోర్లు, 3 సిక్సర్లు) ఊచకోత ధాటికి న్యూజిలాండ్ కేవలం 15.2 ఓవర్లలో ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఏ వికెట్కైనా ఇదే అత్యధిక భాగస్వామ్యంగా నిలిచింది.

సీఫర్ట్-అలెన్ దెబ్బకు యూఏఈ బౌలర్లు బెంబేలెత్తిపోయారు. వీరిద్దరు పడ్డ బంతిని పడ్డట్టు ఎడాపెడా బాదారు. అలెన్ కాస్త నిదానంగా ఆడినా, సీఫర్ట్ మాత్రం బౌండరీలు, సిక్సర్లతో చెలరేగిపోయాడు. విన్నింగ్ రన్స్ ను కూడా సీఫర్ట్ సిక్సర్ తోనే సాధించాడు.

అలెన్ తన హాఫ్ సెంచరీని 27 బంతుల్లో పూర్తి చేస్తే, సీఫర్ట్ కేవలం 23 బంతుల్లోనే పని కానిచ్చేశాడు. ఫలితంగా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ తో జరిగిన గత మ్యాచ్ లోనూ సీఫర్ట్ ఇదే తరహా విధ్వంసం (42 బంతుల్లో 65; 7 ఫోర్లు, 3 సిక్సర్లు) సృష్టించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. సీఫర్ట్ ధాటికి ఆ మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యాన్ని కివీస్ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. సీఫర్ట్ విధ్వంసకర ఫామ్ చూస్తుంటే, ఈ ప్రపంచకప్ లో న్యూజిలాండ్ ను ఆపడం కష్టమేమో అనిపిస్తుంది. అతనికి ఫిన్ అలెన్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, డారిల్ మిచెల్, మార్క్ చాప్ మన్ లాంటి బ్యాటర్లు తోడైతే, బ్యాటింగ్ కు స్వర్గధామమమైన ఉపఖండపు పిచ్ లపై న్యూజిలాండ్ ను ఆపడం కష్టమే.

బ్యాటింగ్ విషయాన్ని పక్కన పెడితే, ప్రస్తుత న్యూజిలాండ్ జట్టు బౌలింగ్ లో మరింత ప్రమాదకరంగా ఉంది. ఆ జట్టులో డఫీ, హెన్రీ, ఫెర్గూసన్, నీషమ్ లాంటి ప్రమాదకర ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. అలాగే స్పిన్ విభాగంలో మిచెల్ సాంట్నర్ లాంటి టాప్ స్పిన్నర్ ఉన్నాడు. ఈ గెలుపుతో గ్రూప్-డి నుంచి న్యూజిలాండ్ సూపర్-8 బెర్త్ దాదాపుగా ఖరారైనట్లే.

ఈ మ్యాచ్ లో యూఏఈ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ జట్టు బ్యాటర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. పటిష్టమైన న్యూజిలాండ్ బౌలింగ్ లైనప్ ను ఎదుర్కొని నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేశారు. టీ20 వరల్డ్‌కప్ చరిత్రలో యూఏఈకి



ఇదే అత్యధిక టీమ్ స్కోర్.

కెప్టెన్ ముహమ్మద్ వసీం (66 నాటౌట్), అలీషాన్ షరాఫు (55) కలిసి యూఏఈకి ఈ రికార్డు స్కోర్ అందించారు. ఆఖర్లో మయాంక్ కుమార్ (21) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 2 వికెట్లు తీయగా.. డఫీ, ఫెర్గూసన్, సాంట్నర్, ఫిలిప్స్ తలో వికెట్ తీశారు.

బెంబేలెత్తిపోయిన యూఏఈ బౌలర్లు

174 పరుగుల లక్ష్య ఛేదనను న్యూజిలాండ్ ఓపెనర్లు ఆచితూచి ప్రారంభించారు. అయితే వీరిద్దరు క్రమంగా గేర్ మార్చి వీలు చిక్కినప్పుడల్లా యూఏఈ బౌలర్లను ఉతికి ఆరేశారు. వీరి ధాటికి రోహిద్ ఖాన్ 3.2 ఓవర్లలో 51 పరుగులు, జునైద్ సిద్దిఖీ 4 ఓవర్లలో 47 పరుగులు, అర్ఫాన్ 3 ఓవర్లలో 36 పరుగులు సమర్పించుకున్నారు. యూఏఈ బౌలర్లలో హైదర్ అలీ (4-0-27-0) ఒక్కడు కాస్త పొదుపుగా బౌలింగ్ చేశాడు. మొత్తంగా టిమ్ సీఫర్ట్, ఫిన్ అలెన్ ధాటికి యూఏఈ బౌలర్లు బెంబేలెత్తిపోయారు.



## ‘బాస్’ ఆల్రౌండ్ షో.. పసికూనల పోరులో నెదర్లాండ్స్ గెలుపు

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఇవాళ (ఫిబ్రవరి 10) ఉదయం (11 గంటలకు) జరిగిన పోరులో పసికూనలు నెదర్లాండ్స్, నమీబియా తలపడ్డాయి. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో నెదర్లాండ్స్ పైచేయి సాధించింది. బాస్ డి లీడ్ ఆల్ రౌండ్ మెరుపుల కారణంగా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

లీడ్ తొలుత బంతితో (3-0-20-2), ఆతర్వాత బ్యాట్ తో (48 బంతుల్లో 72 నాటౌట్; 5 ఫోర్లు, 4 సిక్సర్లు) సత్తా చాటి నెదర్లాండ్స్ను ఒంటిచేత్తో గెలిపించాడు. ఈ గెలుపుతో నెదర్లాండ్స్ ప్రస్తుత ఎడిషన్లో బోణీ కొట్టింది. ఈ జట్టు తొలి మ్యాచ్ లో పాక్ చేతిలో ఖంగుతింది. మరోవైపు నబీమియాకు ఇదే తొలి మ్యాచ్. తొలి మ్యాచ్ లోనే ఆ జట్టు పరాజయంపాలైంది.

ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. జాన్ ఫ్రైలింక్ (30), జాన్ నికోల్ లాఫ్టీ ఈటన్ (42) ఓ మోస్తరు స్కోర్లు సాధించి నమీబియాకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. మిగతా బ్యాటర్లలో జేజే స్మిట్ (22), కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ (18) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. నెదర్లాండ్స్ బౌలర్లలో లోగన్ వాన్ బీక్, బాస్ డి లీడ్ తలో 2 వికెట్లు పడగొట్టగా.. ఆర్యన్ దత్, ఫ్రెడ్ క్లాస్సెన్ చెరో వికెట్ దక్కించుకున్నారు.

అనంతరం ఓ మోస్తరు లక్ష్యాన్ని నెదర్లాండ్స్ సునాయాసంగా ఛేదించింది. బాస్ డి లీడ్ అజేయమైన మెరుపు ఇన్నింగ్స్ తో ఆ జట్టును విజయతీరాలకు చేర్చాడు. లీడ్ తో పాటు కొలిన్ ఆకెర్మన్ (32), మైఖేల్ లెవిట్ (28), స్కాట్ ఎడ్వర్డ్స్ (18 నాటౌట్) కూడా రాణించడంతో నెదర్లాండ్స్ 18 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. నమీబియా బౌలర్లలో బెర్నాల్ స్కోల్జ్, రూబెన్ ట్రంపెల్మన్, నికోల్ లాఫ్టీకి తలో వికెట్ దక్కింది.

## ‘రేజర్’ రెడీ : శరవేగంగా షూటింగ్ ముగించిన రవి బాబు!

విలక్షణ డైరెక్టర్ కమ్ యాక్టర్ రవి బాబు ఇటీవల ‘రేజర్’ అనే చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రముఖ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఎ ఫ్లయింగ్ ఫ్రాగ్స్ బ్యానర్ లో తెరకెక్కుతోంది. పూర్తి యాక్షన్ థ్రిల్లర్ గా రానున్న ఈ సినిమాలో రవి బాబు లీడ్ రోల్ లో నటిస్తున్నాడు.

ఇక ఈ సినిమా నుంచి మేకర్స్ తాజాగా ఓ అప్డేట్ ఇచ్చారు. ‘రేజర్’ చిత్ర షూటింగ్ ముగిసిందని తెలియజేస్తూ ఓ వీడియోను వదిలారు చిత్ర యూనిట్. రవి బాబు సూపర్ స్పీడ్ తో ఈ చిత్ర షూటింగ్ పూర్తి చేసినట్లు అధికారికంగా ప్రకటించారు.

ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటుంది. ఆ తర్వాత ప్రమోషన్స్ నిర్వహించి ‘రేజర్’ చిత్రాన్ని సమ్మర్ కానుకగా మే నెలలో థియేటర్లలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## ప్రతి రోజూ నిన్నే ఎంచుకుంటా..



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోని మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ ఐడియల్ కపుల్స్ లో వీరు ముందు వరుసలో ఉంటారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట, వైవాహిక జీవితంలో 21 ఏళ్లు పూర్తి చేసుకుని ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ రోజు (ఫిబ్రవరి 10) వారి 21వ పెళ్లి రోజు. ఈ స్పెషల్ అకేషన్ సందర్భంగా నమ్రత తన సోషల్ మీడియాలో ఒక బ్యూటిఫుల్ ఫోటోను షేర్ చేశారు.

### నమ్రత స్వీట్ పోస్ట్..

తమ 21వ వెడ్డింగ్ యానివర్సరీని పురస్కరించుకుని నమ్రత తన ఇన్ స్టాగ్రామ్ ఖాతాలో ఒక క్యూట్ ఫోటోను పోస్ట్ చేశారు. ఇది వారు ఒక ఫ్లైట్ జర్నీలో ఉన్నప్పుడు తీసుకున్న త్రోబ్యాక్ ఫోటోలా కనిపిస్తోంది. ఈ ఫోటోలో మహేష్ బాబు ఎప్పటిలాగే హ్యాండ్ సమ్ గా కనిపిస్తుండగా, నమ్రత ఆయన పక్కన కూర్చుని చిరునవ్వు చిందిస్తున్నారు.

ఈ ఫోటోకు నమ్రత ఇచ్చిన క్యాప్షన్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఖ్టిజీజూజూ ఛిజొ్టఛీజ డొం ఛ్ఛిటడ్ఛీ్ఛడ ఏ్ఛఇఇడ 21 ఆ (ప్రతి రోజూ నిన్నే ఎంచుకుంటాను.. హ్యాపీ 21 ఆ) అంటూ తన భర్తపై ఉన్న అంతులేని ప్రేమను వ్యక్తపరిచారు. 21 ఏళ్లు గడిచినా వారి మధ్య ఉన్న ప్రేమ ఇంకా కొత్తగానే ఉందనడానికి ఈ పోస్ట్ నిదర్శనం.

### 21 ఏళ్ల ప్రయాణం..

‘వంశీ’ సినిమా షూటింగ్ సమయంలో మహేష్, నమ్రత మధ్య ప్రేమ చిగురించింది. ఆ తర్వాత పెద్దలను ఒప్పించి 2005, ఫిబ్రవరి 10న వీరు పెళ్లి చేసుకున్నారు. వీరికి గౌతమ్, సితార అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. సినిమాలకు దూరంగా ఉన్నా, నమ్రత మహేష్ బాబు కెరీర్ వ్యవహారాలను, కుటుంబ బాధ్యతలను దగ్గరుండి చూసుకుంటున్నారు.

ప్రస్తుతం ఈ ఫోటో ఇంటర్నెట్ లో వైరల్ అవుతోంది. అభిమానులు, సినీ ప్రముఖులు కామెంట్స్ చేస్తూ ఈ జంటకు విషెస్ చెబుతున్నారు.



## ఎన్నో హిట్లిచ్చిన బ్యూటీ.. కానీ, స్కిన్ షో తప్పడం లేదా?

చిత్రపరిశ్రమలో కథానాయికలు ఎక్కువగా ప్రాముఖ్యతనిచ్చేది అందాల ప్రదర్శనకే అని చెప్పవచ్చు. అవకాశాల కోసం స్కిన్ ప్రదర్శనతో కూడిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేస్తుంటారు. టాప్ హీరోయిన్ గా ఎదిగినా, ఆ స్థానాన్ని నిలుపుకోవడానికి వారికి ఒకే ఒక్క ఆయుధం అందాలారబోతే. నటి రాశీఖన్నా ఇందుకు అతీతం కాదు. చూడ చక్కని నటి ఈ బ్యూటీ. అంతే కాదు పాన్ ఇండియా నటి అన్నది అదనపు గుర్తింపు. 2013లో మెడ్రాస్ కఫే అనే చిత్రంతో నాయకిగా ఎంట్రీ ఇచ్చిన ఈ భామ ఆ తరువాత తెలుగు, తమిళం తదితర భాషల్లో నటిస్తు మంచి పేరు తెచ్చుకున్నారు.

తమిళంలోకి ఇమైకా నొడిగల్ అనే చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. ఆ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. అయితే అందులో హీరో అక్కగా నటించిన నయనతార ఆ క్రెడిట్ ను కొట్టేశారు. అయితే నటి రాశీఖన్నాకు ఆ చిత్రం మంచి ఎంట్రీనే అయ్యింది. అలా నటుడు రవిమోహన్ కు జంటగా అడంగుమరు అనే చిత్రంలో నటించారు. ధనుష్ తో కలిసి తిరుచిట్రంఫలం (తిరు) చిత్రంలో క్యామియో పాత్రలో నటించారు. సర్దార్ చిత్రంలో నటుడు కార్తీకి జంటగా నటించారు. సుందర్.సీ దర్శకత్వంలో అరణ్మణై 4 చిత్రంలో తమన్నతో పోటీ పడి అందాలను ఆరబోశారు.

విశేషం ఏమిటంటే కోలీవుడ్ లో ఈ అమ్మడు నటించిన చిత్రాలన్నీ మంచి సక్సెస్ అయ్యాయి. తెలుగులోనూ హిట్ చిత్రాల్లో నటించారు. అలా నటిగా పుష్కర కాలాన్ని అధిగమించారు. అయినా ఈమెకు స్టార్ ఇమేజ్ రాకపోవడం గమనార్హం. అంతే కాదు ప్రస్తుతం అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈక్రమంలో తాజాగా ప్రత్యేక ఫొటో సెషన్ ఏర్పాటు చేసుకుని హాట్ హాట్ ఫొటోలు సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. మరి ఇవి ఎంత వరకు అవకాశాలను తీసుకొస్తాయో చూడాలి.



## అల్లు అర్జున్ టీం నుంచి క్లారిటీ బయటకి వచ్చింది!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియా నుంచి పాన్ వరల్ మార్కెట్ దిశగా వెళుతున్న సంగతి తెలిసిందే. పుష్ప 2 సినిమాని కూడా ఇటీవల జపాన్ లో రిలీజ్ చేశారు. ఇక నెక్స్ట్ సినిమాల కోసం ఆసక్తికర వార్తలు బయటకి వస్తుండగా తనపై ఓ షాకింగ్ వార్త కూడా తాజాగా బయటకి వచ్చి వైరల్ గా మారింది. సినిమా సెట్స్ లో అల్లు అర్జున్ తో ఇలా ఉండకూడదు అలా ఉండాలి. తన వంక సూటిగా చూడకూడదు. ఇలా చాలానే షాకింగ్ అంశాలు వినిపించాయి.

అయితే ఈ వార్తలపై లేటెస్ట్ గా అల్లు అర్జున్ టీం నుంచి అధికారిక క్లారిటీ బయటకి వచ్చింది. ఒక అధికారిక ప్రెస్ నోట్ ని విడుదల చేసి అల్లు అర్జున్ విషయంలో జరుగుతున్న ఆ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని వారు ఖండించారు. అంతే కాకుండా అల్లు అర్జున అందరితో ఎంతో మర్యాదపూర్వకంగానే ఉంటారని ఇందులో తెలిపారు. ఇక దీనితో పాటుగా తనపై ఇలాంటి వార్తలు ప్రచారం చేస్తున్న వారిపై ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు.

## ఆ హీరో కథను రవితేజ చేస్తున్నాడా?

దర్శకుడు శివ నిర్వాణ ‘నిన్ను కోరి’, ‘మజిలీ’ వంటి చిత్రాలతో టాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా నాగ చైతన్యతో ఆయన చేసిన ‘మజిలీ’ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించడమే కాకుండా, వీరిద్దరి కాంబినేషన్ పై భారీ అంచనాలను పెంచింది. ఈ క్రమంలోనే చైతన్య కోసం శివ నిర్వాణ మరో ఆసక్తికరమైన కథను సిద్ధం చేశారు. అయితే, ‘టక్ జగదీష్’, ‘ఖుషి’ వంటి చిత్రాలు ఆశించిన స్థాయిలో మెప్పించకపోవడం మరియు చైతన్య తన నిర్ణయాన్ని వెల్లడించడంలో జాప్యం చేయడంతో, ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కడానికి సమయం పట్టింది.

చివరికి ఈ స్క్రిప్ట్ తో శివ నిర్వాణ మాస్ మహారాజా రవితేజను సంప్రదించగా, ఆయన వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలా నాగ చైతన్య చేయాల్సిన సినిమా రవితేజ చేతుల్లోకి వెళ్లి ‘ఇరుముడి’గా రూపాంతరం చెందింది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇప్పటికే రవితేజ, శివ నిర్వాణలకు అడ్వాన్స్ లు చెల్లించిన ఈ నిర్మాణ సంస్థ, ఈ క్రేజీ కాంబినేషన్ ను సెట్స్ పైకి తీసుకెళ్లి షూటింగ్ ను శరవేగంగా జరుపుతోంది.

ఈ ఏడాదిలోనే విడుదల కానున్న ‘ఇరుముడి’ చిత్రంలో రవితేజను దర్శకుడు సరికొత్త షేడ్ లో ప్రెజెంట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. నాగ చైతన్య రిజెక్ట్ చేసిన ఈ కథ రవితేజకు ఎలాంటి విజయాన్ని అందిస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయితే చైతన్య ఒక మంచి అవకాశాన్ని వదులుకున్నట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సినిమా ఫలితం తేలే వరకు అక్కినేని అభిమానులు మరియు మాస్ రాజా ఫ్యాన్స్ ఉత్కంఠగా వేచి చూడాల్సిందే.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No:19, IDA Balanagar, Medchal-Malkajgiri Dist, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.